ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఒంగోలు, : fb.com/vaartha

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

1-3-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 28 పేజీలు: 12 వెల: 6.50

భారత్, ఇయు మధ్య స్వేచ్ఛా వాణిజ్యం

మూడు రాష్ట్రాల్లో కురుస్తున్న మంచువర్షం 9లో



శుక్రవారం అసెంబ్లీలో బడ్జెట్ సమర్పిస్తున్న రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్. పక్కన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

# స్వర్ణాంధ్ర దిశగా వికసిత పద్దు

## తొలిసారి రూ.3లక్షల కోట్లు దాటిన రాష్ట్ర బడ్జెట్

మొత్తం పద్దు: రూ.3,22,359 కోట్లు

రెవెన్యూ వ్యయం: రూ.2,51,162 కోట్లు

మూలధనవ్యయం: రూ.40,635 కోట్లు

రెవెన్యూ లోటు: రూ.33,185 కోట్లు

ద్రవ్యలోటు: రూ.79,926 కోట్లు

## ఏ రంగానికి ఎంతెంత!

వ్యవసాయ, అనుబంధ రంగాలు: రూ.13,487 కోట్లు
పౌరసరఫరాల శాఖ: రూ.3,806 కోట్లు
ఎస్సీల సంక్షేమం రూ.20,281 కోట్లు
ఎస్టీల సంక్షేమం రూ.8,159 కోట్లు
బిసిల సంక్షేమం రూ.47,456 కోట్లు
అల్పసంఖ్యాక వర్గాలు రూ.5,434 కోట్లు
మహిళా శిశుసంక్షేమం, వృద్ధుల సంక్షేమం రూ.4,332 కోట్లు
నైపుణ్యాభివృద్ధి శిక్షణ రూ.1,228 కోట్లు
పాఠశాల విద్యాశాఖ రూ.31,805 కోట్లు
ఉన్నత విద్యాశాఖ రూ.2,506 కోట్లు
వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమం రూ.19,264 కోట్లు
పంచాయతీరాజ్ శాఖ రూ.18,847 కోట్లు
పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ రూ.13,862 కోట్లు
గృహనిర్మాణ శాఖ రూ.6,318 కోట్లు
జలవనరుల శాఖ రూ.18,019 కోట్లు
పరిశ్రమలు, వాణిజ్యశాఖ రూ.3,156 కోట్లు
ఇంధన శాఖ రూ.13,600 కోట్లు
ఆర్అండ్‌బీ రూ.8,785 కోట్లు
యువజన పర్యాటక, సాంస్కృతిక శాఖ రూ.469 కోట్లు
గృహ మంత్రిత్వశాఖ రూ.8,570 కోట్లు
తెలుగు భాష అభివృద్ధి, ప్రచారం రూ.10 కోట్లు
మద్యం, మాదకద్రవ్యాల రహిత రాష్ట్ర నవోదయ 2.0 రూ.10 కోట్లు
అన్నదాత సుఖీభవ రూ.6,300 కోట్లు
పోలవరం రూ.6,705 కోట్లు
జల్‌జీవన్ మిషన్ రూ.2800 కోట్లు

**విజయవాడ,ఫిబ్రవరి 28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రం ఆరోగ్యవంతమైన, సుసంపన్నమైన,సంతోషకరమైన సమాజ నిర్మాణ దిశగా ఒక నూతన శకానికి నాంది పలికే దిశలో రాష్ట్ర బడ్జెట్‌ను రూపొందించామని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేసారు.మా విజన్ " స్వర్ణాంధ్ర-27గా రాష్ట్రాభివృద్ధి సాగుతుందన్నారు.ఇది కష్టతరమైనప్పటికి,సాధ్యమేనని గత ఏడాడి నుంచి సీఎం చంద్రబాబు నేతృత్వంలో సాగుతున్న కార్యచరణే నిదర్శనమన్నారు.2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.3,22,359 కోట్లతో వ్యయ ప్రతిపాదనలో రూపొందించామన్నారు.ఇంఏపీ అసెంబ్లీలో 2025-26 వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టారు. నిర్ణయించిన ముహూర్తం ప్రకారం ఉదయం 10.08 గంటలకు బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభిస్తూ 2025 26 ఆర్థిక సంవత్సరానికి రూ.3,22,359 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టారు. తద్వారా తొలిసారి రాష్ట్ర బడ్జెట్ రూ. 3లక్షలు కోట్లు దాటింది. సూపర్ సిక్స్, మేనిఫెస్టో హామీలకు, అభివృద్ధి పనులకు ఎక్కువ కేటాయింపులు జరపాల్సి రావడంతో బడ్జెట్ రూ. 3లక్షల కోట్లు దాటింది. ఎన్నికల హామీల అమలుకు తాము కట్టుబడి ఉన్నామని ఏపీ ప్రభుత్వం తాజా బడ్జెట్ ద్వారా స్పష్టంగా చెప్పింది. సూపర్ సిక్స్, మేనిఫెస్టో హామీలు, అభివృద్ధి పనులకు ఎక్కువ కేటాయింపులు జరపడంతో 2025-26 ఏపీ బడ్జెట్ తొలిసారిగా రూ.3 లక్షల మార్కును దాటింది. నేడు సభలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



బడ్జెట్ పత్రాన్ని పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు

కీలక ప్రకటన చేశారు. తొలిసారిగా తెలుగు భాషాభివృద్ధికి కూడా నిధులు కేటాయించారు. ఏకంగా రూ.10 కోట్ల నిధులు కేటాయించామని వెల్లడించారు. సంక్షేమానికి, వివిధ అభివృద్ధి పథకాలకు ఈసారి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేసింది. గతేడాది రూ. 2.94. లక్షల కోట్లతో వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టగా ఈసారి బడ్జెట్ రూ.3 లక్షల 22 వేల 359 కోట్లకు చేరింది. వ్యవసాయ రంగానికి భారీగా కేటాయింపులు పెరిగాయి. అన్నదాతల కోసం కూటమి ప్రభుత్వం ఈసారి రూ.48,340 కోట్లను కేటాయించింది. గతేడాది బడ్జెట్ రూ. 43,402.33 కాగా ఈసారి కేటాయింపులు భారీ స్థాయిల పెరిగాయి. మూలధనం అంచనా వ్యయం రూ.40,635 కోట్లు గతంలో ఇది రూ.32,712 కోట్లుగా ఉంది. ఈసారి ద్రవ్యలోటు రూ.79,926 కోట్లు ఉండొచ్చుని అంచాన వేసింది 2025-26 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ను ఆర్థిక మంత్రి పయ్యావుల అసెంబ్లీ లో ప్రవేశపెట్టారు. నిర్ణ యించిన ముహూర్తం ప్రకారం 10.08 గంటలకు మంత్రి బడ్జెట్ ప్రసం గంమొదలు పెట్టారు. ప్రభుత్వం ఏర్పడ్డాక కూటమి ప్రభుత్వం తొలిసారి పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి 322359 కోట్లతో ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రవేశపెట్టారు. రాష్ట్ర బడ్జెట్ తొలిసారి 3 లక్షలు కోట్లు దాటింది. సూపర్ సిక్స్, మేనిఫెస్టో హామీలకు, అభివృద్ధి పనులకు ఎక్కువ కేటాయింపులు జరపాల్సి రావడంతో 3 లక్షల కోట్లు దాటింది. రెవెన్యూ వ్యయం 251162కోట్లు కాగా రెవెన్యూ లోటు 33185కోట్లు ఉంది. ద్రవ్యలోటు 79926 కోట్లు ఉంది. మూల ధన వ్యయం 40635 కోట్లు గా ఉంది. బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంలో ఆర్థిక మంత్రి >>2

## కొత్త పథకం.. రూ.25 లక్షల ఆరోగ్యబీమా

**విజయవాడ ,ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పేద, మధ్య తరగతి ప్రజల ఆరోగ్యమే ప్రధానంగా ఏపీ కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ప్రస్తుత బడ్జెట్ 2025లో ప్రజా సంక్షేమానికే పెద్ద పీట వేసింది. రాష్ట్ర ప్రజల ఆరోగ్యానికి కొండంత అండగా నిలుస్తోంది. ఏపీ ప్రజల కోసం సరికొత్త ఇన్సూరెన్స్ స్కీమ్ తీసుకొస్తోంది. నాణ్యమైన వైద్య సేవలను అందించేందుకు ఈ ఆరోగ్య బీమా పథకాన్ని అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు వార్షిక బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రకటించారు. ఎన్టీఆర్ వైద్య సేవను కొనసాగిస్తూనే.. ఆరోగ్య బీమా పథకం అమలు చేయనున్నట్టు మంత్రి పయ్యావుల స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకం అమల్లో ఉండగా అంతకన్నా మెరుగైనా వైద్య సేవలను అందించనుందా? అనేది తెలియాల్సి ఉంది. ఈ కొత్త ఇన్సూరెన్స్ స్కీమ్ అమలుకు సంబంధించి నియమ నిబంధనలపై ఎలాంటి ప్రకటన చేయలేదు. దాంతో >>2

## పట్టణాభివృద్ధికి రూ.13,862 కోట్లు కేటాయింపు

**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర బడ్జెట్‌లో మున్సిపల్ శాఖకు సంబంధించి కీలక ప్రతిపాదనలును ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చేసారు. వచ్చే ఏప్రిల్ 1 నుంచి మున్సిపాలిటీల బిల్లులు చెల్లింపు అధికారాలు ఆయా మున్సిపాలిటీలకు అప్పగిస్తూ నిర్ణయంగత ప్రభుత్వం తీసుకొచ్చిన కేంద్రీకృత బిల్లుల చెల్లింపు విధానం రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన మంత్రి పయ్యావుల అమరావతి నిర్మాణానికి ఒక్క రూపాయి కూడా కేటాయించకుండానే పెద్ద యెత్తున పనులు ప్రారంభిస్తున్నట్లు వెల్లడి. అమరావతి తనకు తానే ఆర్థిక వనరులు సంపాదించుకునే ప్రాజెక్ట్‌రాష్ట్ర బడ్జెట్ సహాయం లేకుండానే స్వీయ పెట్టుబడి వనరులు కలిగిన రాజధాని నగరంగా అమరావతిఅమరావతి నీ విధ్వంసం చేసేందుకు గత పాలకులు మూడు రాజధానుల ఏర్పాటు అన్నారనే అంశాన్ని ప్రస్తావించిన పయ్యావుమున్సిపాలిటీలు బలోపేతం >>2

# రైతుకు అగ్ర ప్రాధాన్యం



## రూ.48,341.14కోట్లతో వ్యవసాయ బడ్జెట్ సమర్పించిన మంత్రి అచ్చెన్నాయుడు

విత్తన రాయితీ పంపిణీకి రూ.240 కోట్లు
ఎరువుల బఫర్ స్టాక్ నిర్వహణకు రూ.40 కోట్లు
ప్రకృతి వ్యవసాయానికి రూ.61.78 కోట్లు
వ్యవసాయ యాంత్రీకరణకు రూ.219.65 కోట్లు
వడ్డీలేని రుణాల కింద రూ.250 కోట్లు
అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం అమలుకు రూ.9,400 కోట్లు
ఉచిత పంటల బీమా రూ.1,023 కోట్లు
వ్యవసాయ శాఖకు రూ.12,401.58 కోట్లు
ఉద్యాన శాఖకు రూ.930.88 కోట్లు
పట్టుపరిశ్రమకు రూ.96.22 కోట్లు
సహకార శాఖకు రూ.239.85 కోట్లు
పశుసంవర్ధక శాఖకు రూ.1,112.07 కోట్లు
మత్స్య రంగానికి రూ.540.19 కోట్లు
ఎన్జీ రంగా వర్సిటీకి రూ.507.01 కోట్లు
వైఎస్సార్ వర్సిటీకి రూ.98.21 కోట్లు
ఎస్వీ వెటర్నరీ వర్సిటీకి రూ.154.57 కోట్లు
ఫిషరీస్ వర్సిటీకి రూ.38 కోట్లు
ఉచిత వ్యవసాయ విద్యుత్ పథకానికి రూ.12,773.25 కోట్లు
ఉపాధి హామీకి రూ.6,026.87 కోట్లు
ఎన్టీఆర్ జలసిరికి రూ.50 కోట్లు
నీటివనరుల శాఖ రూ.12,903.41 కోట్లు కేటాయించారు

**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యతా రంగంగా వ్యవసాయాన్ని గుర్తించామని ఏపీ వ్యవసాయశాఖా మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు అన్నారు. రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో భాగంగా వ్యవసాయ బడ్జెట్‌ను ఆయన అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. రైతులకు అనేక రాయితీలు కల్పిస్తూ వ్యవసాయ బడ్జెట్‌ను సభ ముందుంచారు. వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రి అచ్చెన్నా యుడు కీలక ప్రసంగం చేశారు.ప్రధాన వనరైన వ్యవసాయాన్ని ప్రాథమిక రంగంగా గుర్తించామని మంత్రి అచ్చెన్న అన్నారు. రైతులను స్థితిమం తులుగా చూడాలని ఆకాంక్షిస్తూ స్వర్ణాంధ్ర2047 లక్ష్యాన్ని సాధించే దిశగా అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. వికసిత్ భారత్ 2047కు అనుసం ధానంగా ఏపీని ప్రగతిపథంలో ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. తమ ప్రభుత్వం ప్రకృతి ఆధారిత సేద్యాన్ని ప్రోత్సహిస్తుందని తెలిపారు. మొత్తం రూ.రూ.48,341.14కోట్లుకోట్లతో వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టిన ప్రభుత్వం వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.13,487 కోట్లు కేటాయించారు. దేశం, రాష్ట్రం అభివృద్ధికి వ్యవసాయమే ఆధారమని మంత్రి అచ్చెన్న పేర్కొన్నారు. వికసిత్ భారత్‌కు అను సంధానంగా ఏపీ పురోభివృద్ధి ఉంటుందన్నారు. సాంకేతికతతో సాగు ఖర్చులు తగ్గించాలనేదే లక్ష్యంగా చెప్పారు. గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.120 కోట్ల విత్తన రాయితీ చెల్లించామని >>2


# రాష్ట్ర పునర్నిర్మాణానికి పునాది

## బిసి వర్గాల సంక్షేమానికి రూ.47,456 కోట్లు

## స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు రోడ్‌మ్యాప్: సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఫిబ్రవరి 28,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన లక్ష్యంగా తమ ప్రభుత్వం నిత్యం పనిచేస్తోందని... దానిలో భాగంగా 20252026 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ పునర్ నిర్మాణానికి పునాదిలా నిలుస్తుందని దృఢంగా నమ్ముతున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర ఆర్థిక ప్రణాళికపై ఆయన మంత్రులు,ఎంపీలు, ఎంఎల్‌ఏలు, ఎంఎల్‌సీల సమావేశంలో స్పందిస్తూగత పాలకుల విధ్వంస పాలనలో నిర్వీర్యమైన వ్యవస్థలను నిల బెట్టేందుకు ప్రతి క్షణం పనిచేస్తున్నామని చెప్పిన ముఖ్యమంత్రి ఆర్థిక సవాళ్లు ఉన్నా8 నెలల కాలంలోనే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్ల ఏర్పాటు, దీపం వంటి పథకాలతో సంక్షేమ కార్య క్రమాలు చేపట్టామని వివరించారు. గత ప్రభు త్వం నిలిపివేసిన 93 కేంద్ర ప్రాయోజిక పథ కాల్లో 74 పథకాలను ఇప్పటికే ప్రారంభించాం అన్నారు.

**రాష్ట్ర గతిని మార్చే బడ్జెట్ :** బడ్జెట్ అంటే కేవలం ఆయా శాఖలకు చేసే కేటాయింపులుగానే చూ డకుండా, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి అవసరమయ్యే విధంగా కేటాయింపులు జరిపాం. రాష్ట్ర గతిని, స్థితిని మార్చే సానుకూల, ప్రగతిశీల బడ్జెట్‌ను ప్రజల ముందు ఉంచాం. కీలక రంగాలకు, సంక్షేమ పథకాలకు భారీగా నిధులు కేటా యించాం. రూ.3,22,359 కోట్లతో ప్రతిపా దించిన బడ్జెట్ స్వర్ణాంధ్ర 2047 విజన్‌లోని 10 సూత్రాల లక్ష్యయ సాధనకు వారధిగా నిలుస్తుంది. పేదరిక నిర్మూలనలో భాగంగా పెద్ద ప్రాజెక్టుల మూలధన వ్యయం కోసం వయబులిటీ గ్యాప్ ఫండ్ కింద రూ.2,000 కోట్లు కేటాయించాం. పబ్లిక్



ప్రైవేట్ భాగస్వామ్యంతో కొత్తగా అభివృద్ధి పనులు చేపడతాం. సూపర్ సిక్స్ పథకాలకు ప్రాధాన్యత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చేలా సూపర్ సిక్స్ పథకాలకు బడ్జెట్‌లో సహేతుక కేటాయింపులు జరిపాం. అన్నదాత సుఖీభవ కోసం రూ.6,300 కోట్లు, తల్లికి వందనం పథకం కోసం రూ.9,407 కోట్లు కేటాయించాం.

**బిసిలకు బాసటగా బడ్జెట్ కేటాయింపులు:**బల హీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడంలో మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తుంది. సమాజాన్ని ముందుకు నడిపిస్తున్న వెనుకబడిన తరగతులైన బీసీసోదరుల సంక్షేమానికి రూ. 47,456 కోట్లు ఈసారి బడ్జెట్‌లో కేటాయించాం. ఆదరణ3 పథకం అమలుకు రూ. 1,000 కోట్లు ఇవ్వడం ద్వారా మళ్లీ బీసీలకు అండగా నిలిచాం. ఎవరూ ఎప్పుడూ ఇవ్వని విధంగా బీసీ వర్గాల గృహ నిర్మాణానికి అదనంగా రూ.50 వేలు అందించి తోడుగా నిలిచేందుకు కూడా నిర్ణయం తీసుకున్నాం. వేట నిషేధ సమయంలో >>2

# మన విద్యా వ్యవస్థకు అగ్రస్థానం

## ఈ రంగానికి అత్యధికంగా రూ.34,311కోట్లు

## నవీన ఆవిష్కరణల ప్రోత్సాహానికి చర్యలు: మంత్రి లోకేష్



**విజయవాడ.ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ విద్యా వ్యవస్థను దేశంలోనే అగ్రస్థానంలో నిలిపేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా బడ్జెట్‌లో విద్యా రంగానికి కేటాయింపులు జరిపింది. పాఠశాలల్లో మౌలిక వసతులను మరింత మెరుగుపరిచే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలలకు ఉచితంగా విద్యుత్ అందించనుంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శుక్రవారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి కూడా భారీగా కేటాయింపులు జరిపారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ పాఠశాలలకు ఉచితంగా విద్యుత్ అందించనున్నట్లు ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ గురించి ఏపీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఎక్స్ వేదికగా తన అభిప్రాయాన్ని వెల్లడించారు. "ఏపీలో పాంశాల విద్యను దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రణాళికా బద్ధం గా ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందించాలని నిర్ణయించడం విప్లవాత్మకమైన నిర్ణయం. ఇది స్థానిక సంస్థలపై ఆర్థిక భారాన్ని తగ్గించడమేగాక ఉపాధ్యాయులు, విద్యార్థులపై ఒత్తిడి తగ్గిస్తుంది. సూపర్-6హామీల్లో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం పథకాన్ని >>2



పోసాని మురళి కృష్ణను రాజంపేట సబ్ జైలులోకి తీసుకు వెళుతున్న పోలీసులు

## రాజంపేట జైలుకు పోసాని తరలింపు

### 14 రోజుల రిమాండ్

**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 28ప్రభాతవార్త:** ఉమ్మడి కడపజిల్లా ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుకు సంబంధించి సినీ నటుడు పోసాని మురళీకృష్ణకు 14రోజుల రిమాండ్ విధిస్తూ రైల్వేకోడూరు జూనియర్ సివిల్ జడ్జి ఉత్తర్వులు జారీ చేశారు. బుధవా >>2

1-3pg2exHMNWJQE0NG.qxd:1-3pg2exHMNWJQE.qxd 01/01/01 10:58 AM Page 1





శుక్రవారం బడ్జెట్ దస్త్రాన్ని సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్‌కు అందజేస్తున్న ఆర్థిక మంత్రి పయ్యావుల





శుక్రవారం బడ్జెట్ నప్రతులను పరిశీలిస్తున్న మంత్రులు నాదెండ్ల మనోహర్, ఎన్ఎండి ఫరూక్, అనిత, సంధ్యారాణి

## నూతన ఆర్థిక ప్రణాళికకు మంత్రి మండలి ఆమోదం

### బడ్జెట్ దస్త్రాలను వెంకటాయపాలెంలోని వెంకటేశ్వరస్వామి పాదాల చెంత ఉంచిన పయ్యావుల

**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో కూటమి ప్రభుత్వం తొలి పూర్తిస్థాయి బడ్జెట్‌ను శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. దాదాపు 3లక్షల 24 వేల కోట్ల అంచనా వ్యయంతో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ రూపకల్పనకు సీఎం చంద్రబాబు పర్యవేక్షణలో ఆర్థికమంత్రి సుదీర్ఘ కసరత్తు చేసారు. మంత్రులు ఉన్నతాధికారులతో పలు పర్యాయాలు చర్చించి ఆర్థిక ప్రణాళికను పయ్యావుల రూపొంది. ఈ 2025-26వార్షిక బడ్జెట్ ఆమోదం కోసం ఉదయం 9 గంటలకే అసెంబ్లీలోని సీఎం ఛాంబర్ లో చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ జరిగింది. ఈ బేటీలో మంత్రులంతా ఏకగ్రీవంగా బడ్జెట్‌ను ఆమోదించారు. ఉదయం 10 గంటల తర్వాత ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టారు. మంత్రి కొల్లు రవీంద్ర శాసనమండలిలో బడ్జెట్ ప్రవేశపెట్టారు. వ్యవసాయ బడ్జెట్‌ను అసెంబ్లీలో అచ్చెన్నాయుడు, మండలిలో నారాయణ సమర్పించారు. అంతకు ముందు చంద్రబాబు, పవన్‌కు బడ్జెట్ ప్రతులు పయ్యావుల అందించారు. అసెంబ్లీలోని సీఎం కార్యాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. చంద్రబాబు, పవన్‌కు బడ్జెట్ ప్రతులు అందించిన పయ్యావుల వారి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. 2025-26 వార్షిక బడ్జెట్‌కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన అనంతరం శాసనసభ స్పీకరు చింతకాయల అయ్యన్న పాత్రుడు, శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజులకు బడ్జెట్ పత్రాలను పయ్యావుల అందజేసారు.

తన కార్యాలయం నుంచి బడ్జెట్ దస్త్రాలను తీసుకుని బయలు దేరే ముందు పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రతులతో అమరావతిలోని వెంకటాయపాలేనికి వెళ్ళారు, వెంకటాయపాలెంలోని వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్న పయ్యావుల.

202526 బడ్జెట్ ప్రతులను శ్రీవారి పాదాల వద్ద ఉంచిన ఆర్థికమంత్రి పయ్యావుల .ఆయన ఆశీస్సులు కోసం ప్రత్యేకపూజలు చేసారు. ఇక ఈ రోజు అసెంబ్లీలో వ్యవసాయ బడ్జెట్‌ను రూ. 48వేల కోట్లుపై అంచనాతో ప్రవేశ పెట్టిన మంత్రి అచ్చెన్ననాయుడు అంతకు ముందు ఈ దస్త్రాలను సీఎం చంద్రబాబు, డీసీఎం అచ్చెన్నలకు అంద జేసారు.



శుక్రవారం వ్యవసాయ బడ్జెట్ ప్రతులను స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజుకు అందజేస్తున్న వ్యవసాయమంత్రి అచ్చెన్నాయుడు

# స్వర్ణాంధ్ర దిశగా వికసిత పద్దు

>> పయ్యావుల కీలక కామెంట్లు చేసారు. గత ప్రభుత్వ తప్పిదాలను, నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఎండగట్టారు. వైసీపీ ప్రభుత్వ ఆర్థిక అరాచకత్వాన్ని హిరోషిమాపై అణుదాడితో పోల్చారు. తమ పిల్లల భవిష్యత్ కోసం 2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారని వెల్లడించారు. చంద్రబాబు తొలిసారి సీఎం అయినప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో పరిస్థితులు ఎంత దారుణంగా ఉండేవో ఇప్పుడూ అంతకు మించిన స్థాయిలో దారుణమైన పరిస్థితులు ఉన్నాయన్నారు. అప్పులు చేయడమే తప్ప అప్పులు తీర్చడాన్ని మరిచిన గత ప్రభుత్వ తప్పుడు విధానాలను సరి చేస్తున్నామని వ్యాఖ్యానించారు. వైసీపీ పాలనలో కాంట్రాక్టర్లే రాష్ట్ర ప్రభుత్వాన్ని బ్లాక్ లిస్టులో పెట్టారని తెలిపారు. కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపులు జరపకపోవడంతో అభివృద్ధి పనులు చేయడానికి కాంట్రాక్టర్లు గత ప్రభుత్వంలో ముందుకు రాలేదన్నారు. తల్లికి వందనం కోసం రూ.9,407 కోట్లు కేటాయించారు. బడ్జెట్‌లో ఒక్క రూపాయి కేటాయించకున్నా రాజధాని అమరావతి పనులు ప్రారంభం కాబోతున్నాయని ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. అసంబద్ధ రాష్ట్ర విభజన కారణంగా రాజధానిని కోల్పోయిన రాష్ట్రానికి అమరావతిని ప్రజా రాజధానిగా ఏర్పాటు చేసుకున్నామని ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. దీనికి గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం అమరావతి విధ్వంసానికి పాల్పడిందన్నారు. నాటి ప్రభుత్వ అరాచక విధానాలపై అమరావతి రైతులు పోరుబాటను ఎంచుకోవడంతో పాటు తమను తాము కాపాడుకుంటూ ఈ రాష్ట్ర రాజధానిని కూడా కాపాడుకునేలా అమరావతి రైతుల చేసిన పోరాటాన్ని ఈ సందర్భంగా పయ్యావుల గుర్తు చేసుకున్నారు.

రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాజధాని పనులను పెద్ద ఎత్తున చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. రాజధాని అనేది ఓ ప్రాంతం కోసం కాదని, రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేసే గ్రోత్ ఇంజిన్ గా అమరావతిని తీర్చిదిద్దాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మహారాష్ట్రకు ముంబయి, తెలంగాణకు హైదరాబాద్ ఎంత ముఖ్యమో మనకూ అమరావతి అంతే ముఖ్యమని పయ్యావుల తెలిపారు. పీఎం మోదీ సహకారంతో, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలను కల్పించడం ద్వారా అమరావతిని ముంబయి, హైదరాబాద్‌లతో సరితూగే ఆర్థిక శక్తిగా అభివృద్ధి చేయడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాజధాని పనుల నిర్మాణం కోసం బడ్జెట్ నుంచి ఒక్క రూపాయి కూడా కేటాయించడం లేదని ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. కానీ రాజధాని పనులు ప్రారంభం కాబోతున్నాయని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన విధంగా అమరావతి సెల్ఫ్ సస్టైనబుల్ ప్రాజెక్టు అని నిరూపితమైందని, తనకు తానే ఆర్థిక వనరులు సంపాదించుకునే ప్రాజెక్టు అమరావతి అని తెలిపారు. అది నిజమని కళ్లముందు కనపడుతోందని పయ్యావుల అన్నారు. ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంక్, హడ్కో వంటి ఆర్థిక సంస్థల సహకారంతో అమరావతికి నిధులు సమకూర్చే ఏర్పాటును తమ ప్రభుత్వం చేసిందని స్పష్టం చేశారు. దీంతో రాష్ట్ర బడ్జెట్ సహాయం లేకుండానే స్వీయ పెట్టుబడి వనరులు కలిగిన రాజధాని నగర ప్రాజెక్టుగా ఖిఅమరావతిఖి మారిందని పయ్యావుల కేశవ్ వెల్లడించారు. తమ ప్రభుత్వం మున్సిపాలిటీల పరిధిలో చెత్త సేకరణకు వేసిన చెత్త పన్నును రద్దు చేసిందని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. గత పాలకులు రాష్ట్రానికి అప్పులనే కాదని, చెత్తను కూడా వారసత్వంగా వదిలేసి వెళ్లారని పయ్యావుల అన్నారు. రాష్ట్రంలో 83 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను ఎత్తకుండా గత ప్రభుత్వం వదిలి పెట్టి వెళ్లిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం చెత్త పన్నును రద్దు చేయడమే కాకుండా మళ్లీ స్వచ్ఛాంధ్ర దిశగా పని చేస్తోందని స్పష్టం చేశారు. పట్టణ పేదలకు రాయితీపై ఆహారాన్ని అందించే 204 అన్న క్యాంటీన్లను ఇప్పటికే ప్రారంభించడం జరిగిందని గుర్తుచేశారు. ఈ మేరకు 202526 ఆర్థిక సంవత్సరానికి పురపాలక, పట్టణాభివృద్ధి శాఖకు 13,862 కోట్ల రూపాయలను కేటాయించారు. 202526 ఆర్థిక సంవత్సర బడ్జెట్ లో సంక్షేమ రంగానికి ప్రాధాన్యత ఇచ్చారు. సూపర్ సిక్స్ సహా మేనిఫెస్టోలో హామీల అమలుకు 2025-26 బడ్జెట్ లో పెద్ద పీట వేశారు. అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకు 20 వేలు ఇచ్చేలా కేటాయింపులు చేశారు. తల్లికి వందనం పథకం కింద కుటుంబంలో చదువుకునే ప్రతి విద్యార్థికి 15 వేలు కేటాయించారు. ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లల్లో చదివే విద్యార్థులకు తల్లికి వందనం వర్తించనుంది. 12వ తరగతుల విద్యార్థులకు తల్లికి వందనం స్కీం వర్తింపు చేశారు. విద్యార్థుల తల్లుల ఖాతాలో తల్లికి వందనం డబ్బులను జమ చేయనున్నారు. స్కూళ్లు తెరిచే నాటికి తల్లికి వందనం పథకం అమలు చేసేలా ప్రణాళికలు చేపట్టారు. ఎటువంటి జాప్యం లేకుండా కార్పొరేట్ వైద్యం అందేలా హెల్త్ ఇన్సూరెన్స్ పథకం అమలుపై బడ్జెట్ లో ప్రస్తావించారు. ఈ ఏడాదిలోనే 25 లక్షలతో ప్రతి కుటుంబానికి ఆరోగ్య బీమా పథకం అమలు చేయనున్నారు. ఎన్టీఆర్ వైద్య సేవను కొనసాగిస్తూనే ఆరోగ్య బీమా పథకం అమలు చేయనున్నట్టు బడ్జెట్ లో వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించనున్నారు. చేనేతలకూ ఉచిత విద్యుత్ అమలు చేయనున్నారు. చేనేత మగ్గాలపై ఆధారపడే వారికి 200 యూనిట్ల మేర ఉచిత విద్యుత్ ఇవ్వనున్నారు. మరమగ్గాలపై ఆధారపడే వారికి 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందనుంది. నాయీ బ్రాహ్మణుల సెలూన్లకు 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితంగా లభించనుంది. వృద్ధుల సంరక్షణ కోసం 12 వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేయనున్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద 7 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణానికి బడ్జెట్ లో ప్రతిపాదనలు చేశారు. టిడ్కో ద్వారా 2 లక్షల ఇళ్ల నిర్మాణానికి బడ్జెట్ లో గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇళ్ల నిర్మాణం నిమిత్తం ఎస్సీలకు అదనంగా 50 వేలు, ఎస్టీలకు అదనంగా 75 వేలు ఇవ్వనున్నట్టు బడ్జెట్ లో వెల్లడించారు. చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు అందించే సాయాన్ని 10 వేల నుంచి 20 వేలకు ప్రభుత్వం పెంచింది. దీపం 2.0 కింద నిధుల కేటాయించారు. ఆదరణ పథకం పునఃప్రారంభించిన కూటమి ప్రభుత్వం, నిధులు కేటాయింపునకు కట్టుబడి ఉందని తెలిపింది. మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమం కోసం రూ.4,332 కోట్లు, జల్‌జీవన్ మిషన్ కోసం రూ.2800 కోట్లు కేటా యించారు." నాకు రక్తాన్ని ఇవ్వండి,నేను స్వాతంత్ర్యాన్ని ఇస్తానన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఇచ్చిన పిలుపు స్పూర్తితో ప్రజలను ఉత్తేజ పరిచి రాష్ట్రాన్ని ముందుకు తీసుకుని డెళ్తామన్నారు. ఈ సందర్భంలోనే మహాకవి శ్రీశ్రీ" నేను సైతం ప్రపంచాగ్నికి సమిధనొక్కటి ఆహుతిచ్చాను.,నేను సైతం విశ్వసృష్టి అశ్రువొక్కటి ధారపోసాను" అన్న శ్రీశ్రీ మాటలను గుర్తు చేసుకుందామంటూ పయ్యావుల తన ప్రసంగాన్ని ముగించారు.

## వారం - వర్జ్యం

తేది : 01-03-2025, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
శుక్ల విదియ రా.12.10
పూర్వాభాద్ర ఉ.11.22
వర్జ్యం ఉ.8.00-9.27
దు.ఉ.6.35-8.10
శుభసమయం : ఉ.8.15-8.40, సా.4.00-5.00
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది.

**వృషభం:** అనుకోని ఖర్చులు ఎదురై చికాకులు పెడతాయి. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

**మిథునం:** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. ఇంటా బయట అనుకూలం.

**కర్కాటకం :** పనులలో అవరోధాలు ఏర్పడి చికాకులు పెడతాయి. వాహన సౌఖ్యం, శుభవార్తలు వింటారు.

**సింహం:** ఒక సంఘటన ఆకట్టుకుంటుంది. దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుతుంది.

**కన్య :** ఆదాయం కంటే ఖర్చులు అధికంగా ఉంటాయి. పుణ్యక్షేత్రాల సందర్శం చేసుకొంటారు.

**తుల :** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి, దూర ప్రాంతాల నుండి శుభవార్తలు.

**వృశ్చికం:** సోదరుల నుండి ధనలాభం పొందుతారు. ప్రయాణాలు లాభసాటిగా సాసతాయి.

**ధనుస్సు:** సంఘంలో గౌరవం పొందుతారు. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**మకరం:** ధన, వస్తులాభాలు పొందులూరు. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**కుంభం:** సోదరులతో ఏర్పడిన వివాదాలు నిదానంగా పరిష్కరించు కొంటారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**మీనం:**వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. నూతన పరిచయాలు పెరుగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## వేసవిలో మంచినీటి ఎద్దడి నివారణకు పటిష్ట చర్యలు

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

**విజయవాడ, ఫిబ్రవరి 28,ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిలో మంచినీటి సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన ముందస్తు చర్యలను చేపట్టాలని, అందుకు తగ్గట్టుగా వేసవి కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అదేశించినట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. అందు తగ్గట్టుగా జిల్లాల వారీగా పటిష్టమైన చర్యలను చేపట్టాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ఆయన ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం సి.ఎస్. సమావేశ మందిరం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా, నీటి ద్వారా సంభవించే వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా చేపట్టాల్సిన చర్యలు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో అనుసరించాల్సిన విధి విధానాలు, సానుకూల ప్రజా అనగాహన మరియు ఎం.ఎస్.ఎమ్.ఇ. పార్కుల సర్వే తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి నుండి జూన్ వరకూ వేసవి తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉందని, ఆ సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎటువంటి త్రాగునీటిన సమస్య తలెత్తకుండా అన్ని జిల్లా కలెక్టర్లు ప్రత్యేక ముందుస్తు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని త్రాగునీటి సమస్యలు తీవ్రంగా తలెత్తేందుకు అవకాశం ఉండే గ్రామీణ, పట్టణ ప్రాంతాలపై ముందుగానే ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ ఏడాది అన్ని జలాశయాలు నీటితో కళకళలాడు తున్నాయని, భూగర్బ జలాలు కూడా అందుబాటులో ఉన్నాయని, ఎటు వంటి ఆందోళన చెందాల్సిన పనిచేలేదని, అయితే ఆయా నీటి మట్టాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకుంటూ ఉండాలన్నారు. ఇప్పటికే కొనసాగుచున్న క్రాష్ ఇన్స్పెక్షన్ ప్రోగ్రామ్ ను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి వేసవి ప్రణాళికలను తగిన అంచనాలతో రూపొందించి ప్రభుత్వానికి పంపాలని జిల్లా కలెక్టర్లను ఆయన ఆదేశించారు. మార్చి 1 తేదీ శనివారం ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకూ ఫించన్లను పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. మిగిలిన ఫించన్లను 3వ తేదీన పంపిణీ చేయాలన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శశిభూషణ్ కుమార్, రాష్ట్ర సమాచార మరియు సంబంధాలు డైరెక్టర్ హిమాన్షు శుక్లా, జన్కో ఎం.డి. చక్రధరబాబు తదితరులు ఈ సమావేశంలో ప్రత్యక్షంగా పాల్గొనగా, వైద్య, ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, ఐటి ఆర్.టి.జి.ఎస్. సెక్రటరీ కాటంనేని భాస్కర్, పరిశ్రమలశాఖ సెక్రటరీ ఎన్.యువరాజ్, ఎక్స్ అఫిషియో సెక్రటరీ సెర్ప్ సి.ఇ.ఓ. కరుణ మరియు అన్ని జిల్లాల కలెక్టర్లు వర్చ్యువల్ గా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## రైతుకు అగ్రప్రాధాన్యం

>>అసెంబ్లీ వేదికగా మంత్రి ప్రకటించారు. 35.8 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువు సరఫరా చేశామన్నారు. వ్యవసాయ రంగంలో తొలిసారి డ్రోన్‌ల వినియోగం చేపట్టామని మంత్రి అచ్చెన్న తెలిపారు. ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి అచ్చెన్న తెలిపారు. వ్యవసాయ రంగంలో వృద్ధి రేటు 22.86 శాతంగా నమోదైందని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం భూసార పరీక్షలను పూర్తిగా విస్మరించిందని కానీ ప్రభుత్వం 202425లో రూ.13.09 కోట్లతో 4.30 లక్షల భూసార పరీక్ష పత్రాలను రైతులకు అందించామని వెల్లడించారు. అలానే 202526లో 6 లక్షల భూసార పరీక్ష పత్రాలు రైతులకు అందించేందుకు లక్ష్యం పెట్టుకున్నట్లు తెలిపారు.

2025- 26లో 41.38 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల సరఫరాకు చర్యల తీసుకుంటున్నట్లు మంత్రి అచ్చెన్న తెలిపారు.

## కొత్త పథకం.. రూ.25 లక్షల ఆరోగ్యబీమా

>> ఎవరెవరు ఇందుకు అర్హులు అనేది స్పష్టత లేదు. రాష్ట్రంలో ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల బీమా సౌకర్యాన్ని తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. అంతేకాదు.. ఈ ఆరోగ్య బీమా పథకం ఈ ఏడాది నుంచి అమలులోకి రానుందని వెల్లడించారు. ఇందుకోసం ఆరోగ్యశాఖకు రూ.19,264 కోట్లను బడ్జెట్లో కేటాయించారు. మధ్యతరగతి, పేద ప్రజలకు ఎలాంటి ఖర్చు లేకుండా కార్పోరేట్ వైద్యం అందేలా హెల్త్ ఇన్సూరెన్స్ పథకం అమలు చేయనున్నట్టు బడ్జెట్ ప్రసంగంలో ఆయన పేర్కొన్నారు. రూ. 25 లక్షలతో ప్రతి కుటుంబానికి ఆరోగ్య బీమాను అందించనున్నట్టు తెలిపారు. ప్రస్తుత రోజుల్లో ఆస్పత్రుల ఖర్చులు భారంగా మారిన నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం ఈ కొత్త ఇన్సూరెన్స్ సామాన్య, మధ్యతరగతి వారిలో వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించనుంది. మెరుగైన ఇన్సూరెన్స్ కవరేజ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అత్యంత ప్రయోజనకరంగా ఉంటుందని నిలుస్తుందని వైద్య నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. త్వరలోనే దీనికి సంబంధించి కొత్త నిబంధనలు విడుదల చేసే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## పట్టణాభివృద్ధికి రూ.13,862 కోట్లు కేటాయింపు

>> అయ్యేలా కీలక ప్రతిపాదనలతో పాటు బడ్జెట్ లో 13,862 కోట్లు కేటాయించారు. అమరావతికి బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులు కేటాయించకున్నా ఆ మహానగర నిర్మాణానికి కీలకం నిధులు సమకూర్చుతామని, ఇందుకు కేంద్ర సహకారం తీసుకుంటామన్నారు, ఇందుకుగాను మంత్రి పయ్యావులకు ధన్యవాదాలు తెలిపిన మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ ధన్యవాదాలు తెలిపారు.

## రాజంపేట జైలుకు పోసాని తరలింపు

>> రం రాత్రి హైదరాబాద్ నుంచి ఓబులవారిపల్లెకు గురువారం తెల్లవారుజామున తీసుకువచ్చారు. ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్లో స్వయంగా అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు విచారించారు. ఎస్పి విచారణలో మొదట పోసాని మురళీకృష్ణ మౌనవ్రతం పాటించినా ఆ తర్వాత కొద్దిగా మెత్తబడ్డారు. సోషల్ మీడియాలో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లపై పెట్టిన పోస్టులు తప్పేనని అంగీకరించినట్లు తెలుస్తోంది. రాత్రి సుమారు తొమ్మిదిన్నర గంటలకు ఓబులవారిపల్లి నుంచి రైల్వే కోడూరు జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టుకు తరలించారు. పోసాని మురళీకృష్ణ తరపున వాదించేందుకు మాజీ అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి వచ్చారు. ప్రభుత్వ న్యాయవాది మోబినా ప్రాసిక్యూషన్ తరపున వాదించారు. సుమారు 5 గంటల పాటు ఇరువర్గాలు తమ వాదనలు వినిపించారు. శుక్రవారం తెల్లవారుజామున రెండున్నర గంటల వరకు వాదనలు జరిగినట్లు తెలుస్తోంది. ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత రైల్వే కోడూరు జూనియర్ సివిల్ జడ్జి పిజే తేజ సాయి తెల్లవారుజామున సుమారు 5.30 గంటలకు సాయి పోసాని మురళీకృష్ణ కు 14 రోజుల రిమాండ్ విధిస్తూ నిర్ణయం ప్రకటించారు. అనంతరం ఉదయం రైల్వే కోడూరు పోలీసులు పోసాని మురళీకృష్ణను రాజంపేట సబ్ జైల్ కు తరలించారు. పోసాని మురళీకృష్ణకు రాజంపేట సబ్ జైలులో 2261 ఖైదీ నెంబర్ ఇచ్చారు. సభ్యుల్లోకి వెళ్లిన తర్వాత కడుపునొప్పి ఉన్నట్లు పోసాని జైలర్కు చెప్పినట్లు దీంతో రాయింపుట ప్రభుత్వ ఆసుపత్రి నుంచి డాక్టర్ వికాస్ వెళ్లి పోసాని మురళీకృష్ణకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గతంలో వాడే మందులను తీసుకోవాలని పోసానికి సూచించినట్లు, వైద్య పరీక్షలలో ఎలాంటి ఇబ్బంది లేదని డాక్టర్స్ స్పష్టం చేసినట్లు సమాచారం. సుమారు 24 గంటల పాటు సంబేపల్లి, ఓబులవారిపల్లె, రైల్వే కోడూరు ,రాజంపేట పోలీసులు పోసాని మురళీకృష్ణ జైలుకు తరలించిన తర్వాత ఊపిరి పీల్చుకున్నారు.

## మన విద్యా వ్యవస్థకు అగ్రస్థానం

>> 2025-26ఆర్థిక సంవత్సరం నుంచి ప్రారంభించడానికి బడ్జెట్లో నిధులు కేటాయించాం. రాష్ట్రంలో 1 నుంచి 12వ తరగతివరకు చదువుకునే ప్రతి విద్యార్థికి ఈ పథకాన్ని వర్తింపజేస్తాం" అంటూ నారా లోకేష్ ట్వీట్ చేశారు. 202526 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో పాఠశాల విద్యకు రూ.31,805 కోట్లు, ఉన్నత విద్యకు రూ.2,506 కోట్లు మొత్తంగా.. 34,311 కోట్లు కేటాయించినట్లు నారా లోకేష్ తెలిపారు. గతేడాది కేటాయింపుల కంటే ఇది రూ.2076 కోట్లు అధికమని నారా లోకేష్ పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లలో ఏపీ మోడల్ విద్యావ్యవస్థను తీసుకురావాలన్న తన సంకల్పానికి బడ్జెట్లో కేటాయించిన నిధులు దన్నుగా నిలుస్తాయని నారా లోకేష్ అభిప్రా యపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయాలని నిర్ణ యించినట్లు తెలిపారు. దీంతో ఏపీ యువత అంతర్జాతీయ స్థాయి అవకాశాలను అంది పుచ్చుకునేందుకు అవకాశం కలుగుతుందంటూ నారా లోకేష్ ట్వీట్ చేశారు. ప్రభుత్వ స్కూళ్లకు ఉచిత విద్యుత్ అందించడం ద్వారా స్థానిక సంస్థలపై విద్యుత్ ఛార్జీల భారం తగ్గించాలని ఏపీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు.

# రాష్ట్ర పునర్నిర్మాణానికి పునాది

>> మత్స్యకారులకు అందించే సాయాన్ని ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టు రూ.20 వేలు ఈ ఏడాది నుంచి ఇవ్వబోతున్నాం. మత్స్యకారులకు ఆర్థిక సాయం కింద రూ. 230 కోట్లు కేటాయించాం. **రైతన్నకు అండగా నిలిచేలా బడ్జెట్:** దేశానికి అన్నపూర్ణగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ రంగాన్ని నిలబెట్టేందుకు రూ. 48,341 కోట్లు కేటాయించాం. అత్యంత కీలకమ్కైన జలవనరుల శాఖకు రూ.18,019 కోట్లు కేటాయించాం. విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దే కీలకమ్కైన విద్యాశాఖకు రూ. 34,311 కోట్లు, ఎస్సీల సంక్షేమానికి రూ. 20,218 కోట్లు, ఎస్టీల సంక్షేమానికి 8,159 కోట్లు, మ్కైనారిటీ సోదరుల కోసం రూ. 5,434 కోట్లు కేటాయించాం. **అభివృద్ధి ఆగదు:** అభివృద్ధి ఉంటేనే ఆదాయం వస్తుంది. ఆదాయం ఉంటేనే సంపూర్ణ సంక్షేమం అందించగలుగుతాం. అందుకే అభివృద్ధి పనులకు కూడా ఎక్కడా తగ్గకుండా కేటాయింపులు జరిపాం. రహదారులకు రూ.8,785 కోట్లు, పరిశ్రమల శాఖకు రూ. 3156 కోట్లు కేటాయించాం. పోలవరం, జల్ జీవన్ మిషన్, స్వచ్ఛాంధ్ర వంటి కార్యక్రమాలకు సమృద్ధిగా నిధులు కేటాయించాం.

**ప్రతిక్షణం, ప్రతిగంటా ప్రజల కోసం :**ప్రతిక్షణం, ప్రతి గంటా, ప్రతిరోజూ ప్రజల కోసం ఆలోచించే మీ ప్రభుత్వం మీ అవ సరాలు, ఆకాంక్షలు తీర్చేందుకు ఈ బడ్జెట్‌ను తీసుకువచ్చింది. మీ అందరి సహకారంతో స్వర్ణాంధ్ర 2047 విజన్ కలను నిజం చేసుకునే క్రమంలో 2025-2026 బడ్జెట్ ఆ లక్ష్యాల దిశగా మార్గాన్ని చూపిస్తుందని నమ్ము తున్నాను. మొత్తంగా అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్ సంతృప్తిని ఇచ్చింది.

**FORM - IV**
**(See Rule 8)**

| | | |
|---|---|---|
| 1. Place of Publication | : | Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 56, 58, 9th Lane, Ramnagar, Ongole-523001. RNI No. 64847, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news underthe PRB Act. |
| 2. Periodicity of its publication | : | Daily |
| 3. Printer's Name | : | Dr.Gireesh Sanghi |
| Nationality | : | Indian |
| Address | : | 396, Lower Tank Bund Hyderabad - 500 080. |
| 4. Publisher's Name | : | Dr.Gireesh Sanghi |
| Nationality | : | Indian |
| Address | : | 396,Lower Tank Bund Hyderabad - 500 080. |
| 5. Editor's Name | : | Sai Baba Damerla |
| Nationality | : | Indian |
| Address | : | 396,Lower Tank Bund Hyderabad - 500 080. |
| 6. Names & Addresses of individuals, who own the Newspaper & Partners or Shareholders holding more than 1% of the total capital. | : | AGA PUBLICATIONS LIMITED 396,Lower Tank Bund Hyderabad - 500 080. i) Dr. Giresh Kumar Sanghi 1-144, Omar Khan Diara, Sanghinagar, Hayathnagar(M) R.R.Dist - 501 511, Telangana. ii) Smt. Alka Sanghi, 1-143, Sanghinagar, R.R.Dist-501 511, Telangana iii) Gaurav Sanghi, Omar Khan Diara, Sanghinagar, Koheda, R.R.Dist, Hyd-501 511, Telangana iv) Aashish Sanghi, Omer Khan Diara, Sanghinagar, Koheda, R.R.Dist, Hyd-501 511, Telangana |

I, Dr. Gireesh Sanghi, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-
Dr. GIREESH SANGHI
(Signature of Publisher)

Date: 01.03.2025

01-03Pg3exHMNWJQECP.qxd:01-03Pg3exHMNWJQECP.qxd 01/01/01 9:46 AM Page 1





# రాష్ట్రాన్ని ప్రగతి దిశలో నడిపే బడ్జెట్ : మంత్రి నిమ్మల

**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ నూతన బడ్జెట్ రాష్ట్రాన్ని ప్రగతి దిశలో నడిపేదిగా ఉందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యానించారు. అణుబాంబు విస్ఫోటనం నుండి హిరోషిమా, నాగసాకి తట్టుకుని మళ్లీ ఎలా అభివృద్ధి చెందిందో, అదేవిధంగా జగన్ విధ్వంసం నుండి నిర్మాణం వైపు నడిపించేలా రాష్ట్ర బడ్జెట్ స్ఫూర్తి దాయకంగా ఉంది.దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడానికి బడ్జెట్ లో ఇరిగేషన్ కు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు.2027 డిసెంబర్ కు పోలవరం పూర్తి చేసి , ఉత్తరాంధ్ర , రాయలసీమ ప్రాంతాలకు గోదావరి జలాలు ప్రవహించేలా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయి.రాయలసీమ సస్యశ్యామలంకు హంద్రీనీవాకు పెద్ద పీట వేస్తూ నిధులు కేటాయింపు.అత్యంత వెనుకబడిన , ఫ్లోరైడ్ బాధితులున్న ప్రకాశం జిల్లా కు వెలిగొండ పూర్తి చేయడం ద్వారా, ఈప్రాంత వాసుల చిరకాల కోరిక నెరవేరుతుంది. చింతలపూడి ఎత్తిపోతల పథకం లో గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్ది, బడ్జెట్ లో ప్రాధాన్యత ఇస్తున్నాం.ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి ప్రాధాన్యత ఇచ్చి పనులు ప్రారంభించేవిధంగా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయి.నీరు చెట్టు నుండి ఇరిగేషన్ పనులవరకు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించి ప్రభుత్వంపై విశ్వసనీయత పెంచాం.



టీడీఎల్పీ సమావేశంలో చంద్రబాబు,టీడీపీ పార్టీలో ఇతర బాధ్యులు పంచుమర్తి అనురాధ,పల్లాశ్రీనివాసరావు,నారా లోకేష్

# ఎమ్మెల్యేలు, ఎంపిలకు ప్రవర్తనా నియమావళి

> నోరు అదుపులో ఉంచుకోండి..
> జగన్ కుట్రల్లో పడకండి..
> టిడిఎల్పీ సమావేశంలో పార్టీ ప్రజాప్రతినిధులను హెచ్చరించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** పార్టీ అధిష్టానాన్ని గౌరవించే దిశలోనే ఎంఎల్ఏలు,ఎంఎల్సీలు,ఎంపీల ప్రవర్తనావళి ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.పార్టీ ఏదైనా ఒక నిర్ణయం తీసుకుందంటే,అది లోతైన అధ్యయనం తరువాత జరుగుతుందన్నారు.ఈ సందర్భాల్లో ఇగోలు ఇతరత్రాలకు పోవడం,క్యాడర్ మనోభావాలు దెబ్బతీయడం సరికాదన్నారు.గతంలో మాదిరిగా తప్పులు చేయకండి.వాటి వలనే గత అయిదేళ్ళు మనం పాలనకు దూరంగా ఉన్నామనే విషయం మరవకండి,మనం సరిగ్గా ఉండకపోతే ప్రత్యర్థులు తీవ్ర విష ప్రచారం చేస్తారు.ప్రజల్లో మనలను చులకన చేయాలని ఎత్తుగడలు వేస్తారన్నారు.ఆర్థిక కష్టాలు ఉన్నా జాగ్రత్తగా ముందుకు వెళ్తున్నామని పార్టీని ఎవరూ నిర్లక్ష్యం చేయొద్దని అన్నారు. మార్చి నెలాఖరులోగానే నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. టీడీఎల్పీ సమావేశంలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. సాధికార కమిటీ సభ్యులకే నామినేటెడ్ పదవులు ఉంటాయని చెప్పారు. శుక్రవారం ఏపీ అసెంబ్లీ కమిటీ సమావేశ ప్రాంగణంలో టీడీఎల్పీ సమావేశం జరిగింది. దాదాపు రెండు గంటలసేపు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఈ సమావేశం కొనసాగింది. ఈ సమావేశంలో పార్టీ కేడర్‌కు చంద్రబాబు కీలక సూచనలు చేశారు. ఈ భేటీకి టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు, ఎంపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్ర బాబు మాట్లా డుతూ... రాబోయే ఎన్నికల్లో మళ్లీ గెలిచి రావాలనే పట్టుదలతో ఈ రోజు నుంచే కష్టపడి పని చేయాలని కేడర్‌కు సీఎం చంద్రబాబు సూచించారు. గాడి తప్పితే దెబ్బతింటారు, జాగ్రత్తగా ఉండండని ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు సమా వేశంలో తీవ్రంగా హెచ్చరించారు. నేతల పనితీరు మీద ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నానన్న చంద్రబాబు.. పార్టీ నిర్మాణంపై నేతలు దృష్టి పెట్టాలని సూచించారు. పార్టీని వదిలేస్తే అందరం మునుగుతామంటూ గట్టిగానే చెప్పినట్లు తెలిసింది. పార్టీని నిర్లక్ష్యం చేయవద్దని చంద్రబాబు సూచించినట్లు సమాచారం. అందరూ మళ్లీ గెలిచేలా పనిచేయాలని సూచించారు. త్వరలోనే కార్య కర్తలు, నేతలతో ప్రత్యేకంగా మాట్లాడు తానన్నారు. పార్టీ నిర్మాణంపై దృష్టిపెట్టాలని సూచించారు. కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నేతలపై దృష్టి పెట్టాలని నేతలకు చంద్రబాబు సూచించారు. అంటి ముట్టనట్లుగా,మీ పనుల్లో మీరు పడి పార్టీని అలా వదిలేస్తే అందరం మునుగుతామని తీవ్ర అసహనంతో చంద్రబాబు హెచ్చరించినట్లు సమాచారం. ఈ సందర్భంగానే కొందరు ఎమ్మెల్యేలకు చంద్రబాబు గట్టిగానే మందలించినట్లు చెబుతున్నారు. ఎమ్మెల్యేలు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని చంద్రబాబు సూచించినట్లు తెలిసింది. అనవసరమైన విషయాలను మాట్లాడి.. ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వొద్దని సూచించినట్లు తెలిసింది. ఎమ్మెల్యేలు పొరపాటు మాట్లాడితే ప్రతిపక్షం అవకాశంగా మలుచుకునే అవకాశం ఉంటుందని చంద్రబాబు హెచ్చరించినట్లు తెలిసింది. అలాగే ఎమ్మెల్యేలకు, కేడర్‌కు, ప్రజలకు మధ్య సమన్వయం కొరవడిందన్న చంద్రబాబు.. సమన్వయ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసుకుని ఈ సమస్యను అధిగమించాలని సూచించారు. అలాగే నియోజకవర్గాలలో దెబ్బతిన్న రోడ్లకు రెండు నెలల్లో మరమ్మత్తులు పూర్తి చేయాలని ఆదేశించారు. జగన్ కుట్ర రాజకీయాలతో జాగ్రత్తగా ఉండాలని, అప్రమత్తంగా లేకపోవడం వల్లే 2019 ఎన్నికల్లో నష్టపోయామని చంద్రబాబువ్యాఖ్యానించారు. జగన్ కుట్ర సిద్దాంతాలను చంద్రబాబు సవివరంగా చెప్పారు. ఎమ్మెల్యేలు పాల్గొన్న ఈ సమావేశంలో సీఎం పలు విషయాల గురించి సూచనలు చేశారు. రాజకీయ క్రిమినల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, నేరం చేసి పక్కవాడిపై నెపం వేయడంలో వైసీపీ వారు సిద్ధహస్తులని వివేకా హత్య ఘటనను వివరించారు వివేకా హత్య కేసులో జగన్ అండ్ కో ఆడిన నాటకాలు, చేసిన కుట్రలను సీఎం పాయింట్ టు పాయింట్ వివరించారు. ఆ కుట్రల పట్ల అప్రమత్తంగా లేకపోవడంతోనే 2019 ఎన్నికల్లో నష్టపోయామని చంద్రబాబు అన్నారు. నాటి తప్పులు మళ్లీ జరగకూడదని చంద్రబాబు స్పష్టం చేశారు. గత ఎన్నికలకు ముందు గులకరాయి డ్రామాను తిప్పి కొట్టిన విధానాన్ని గుర్తు చేశారు. ఎమ్మెల్యేలు యాక్టివ్ గా ఉండాలని, సోషల్ మీడియాలో భాగం కావాలని పిలుపునిచ్చారు. మంచిని, నిజాన్ని ముందే గట్టిగా చెప్పక పోతే, వైసీపీ వాళ్ల చెడునే విశ్వవ్యాప్తం చేస్తారని హెచ్చరించారు. మార్కెట్ యార్డులు, దేవస్థానం వంటి వారి కోసం మీరు పేర్లు ఇవ్వాలి. పార్టీ పదవులు మహానాడు లోపు పూర్తి చేయాలి. ఎమ్మెల్యేలు బహిరంగంగా నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడండి. అనవసరమైన విషయాలు మాట్లాడొద్దు. మనం పొరపాటు మాట్లాడితే విపక్షం అవకాశంగా తీసుకొంటుంది. ఎమ్మెల్యేలకు, ప్రజలకు, కేడర్ కు మధ్య సమన్వయం పెరగాలి" అని చంద్రబాబు అన్నారు. వేసవి కాలంలో ప్రజలు అనారోగ్యం బారిన పడే కేసులపై మంత్రులు అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు చెప్పారు. సీనియర్లకు తన మైండ్ సెట్ ఎలా ఉంటుందో తెలుసన్నారు.

## ఎపిలో జాతీయ క్రీడల నిర్వహణకు సహకరించాలి

### ఎంపి పిటి ఉషను కోరిన సిఎం చంద్రబాబు

**విజయవాడ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో 2029 లో జాతీయ క్రీడల నిర్వహణకు సహకరించాలని భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు, రాజ్యసభ ఎంపీ పీటీ ఉషను ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. ఉండవల్లి నివాసంలో సీఎంను పీటీ ఉష గురువారం కలిశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ నూతన క్రీడావిధానం గురించి చర్చించారు. ప్రతిభావంతులైన యువ అథ్లెట్లకు ఉత్తమ అవకాశాలు కల్పించడానికి కట్టుబడి ఉన్నాం. రాష్ట్రానికి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కేంద్రాన్ని తీసుకురావడానికి సహకరించాలని పీటీ ఉషను కోరాను. అమరావతిలో నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుతో పాటు స్పోర్ట్స్ సిటీ అభివృద్ధిపైనా ఆమెతో మాట్లాడాను అని చంద్రబాబు ఎక్స్‌లో పేర్కొన్నారు.



## సిఎం చంద్రబాబును కలిసిన అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి

**విజయవాడ. ఫిబ్రవరి 28.ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రాజధానికి బ్రాండ్ అంబాసిడర్‌గా నియమితులైన వైద్య విద్యార్థిని అంబుల వైష్ణవి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిశారు. వైష్ణవిని బ్రాండ్ అంబాసిడర్‌గా నియమిస్తూ సీఆర్డీయే ఉత్తర్వులు ఇచ్చింది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబును వైష్ణవి సచివాలయంలో శుక్రవారం కలిశారు. అతిచిన్న వయసులోనే అంబాసిడర్‌గా నియమితులైన వైష్ణవిని సీఎం అభినందించారు. రాష్ట్రాభివృద్ధిలో యువత పాలుపంచుకోవాలని, అలాంటి వారికి వైష్ణవి ఆదర్శంగా నిలుస్తుందని సీఎం అభిప్రాయపడ్డారు. అమరావతి కోసం విరాళాలు సేకరించాలన్నది తన లక్ష్యమని వైష్ణవి సీఎంకు వివరించగా...యువతకు వైష్ణవి ఆదర్శంగా నిలుస్తుందని సీఎం అన్నారు.

# నీటిపారుదలకు భారీ కేటాయింపులు

### జిల్లాకు 812 కోట్లు కేటాయింపు - జిఎన్ఎస్ఎస్ ,పిబిసి పనులకే 618 కోట్ల నిధులు - అన్నమయ్య ప్రాజెక్టుకు 10 లక్షలు - వెలిగల్లు, లోయర్ సగలేరుకు 20 లక్షలు

**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 28ప్రభాతవార్త** రాష్ట్ర బడ్జెట్లో జిల్లాలో రెండు ప్రాజెక్టులకు ప్రాణం పోశారు. 2021 వరదల్లో కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం దాదాపు పక్కన పెట్టినట్లేనని తెలుస్తోంది. ఎందుకంటే ఈ ప్రాజెక్టుకు కేవలం 10 లక్షలు మాత్రమే కేటాయించారు. జిల్లాలో నాలుగు 4. 50 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే గాలేరు నగరి సుజల స్రవంతి పథకానికి బడ్జెట్లో 445 కోట్లు కేటాయించడం విశేషం. ఈ కేటాయింపులతో గాలేరు నగరి తొలిదశ పనులతో పాటు రెండో దశలో వివిధ ప్యాకేజీల పనులు ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవైపు పులివెందుల బ్రాంచ్ కెనాల్ కు కూడా ప్రాధాన్యత ఇచ్చారు. పి బి సి కి 171 కోట్లు కేటాయించారు. ఈ కేటాయింపుతో మిగిలిన పనులు పూర్తయ్యే అవకాశం కనిపిస్తోంది. ప్రధాన ప్రాజెక్టుల తర్వాత మైలవరం ప్రాజెక్టుకు 2.47 కోట్లు కేటాయించారు. లోయర్ సగలేరు, వెలుగల్లు ప్రాజెక్టులకు 20 లక్షల చొప్పున బడ్జెట్లో నిధులు కేటాయించారు. బుగ్గ ప్రాజెక్టుకు ఒక రూపాయి కూడా మేజర్ హెడ్ లో కేటాయించకపోవడం గమనార్హం. ఈ ప్రాజెక్టుకు ఒక రూపాయి కూడా నిధులు కేటాయించకపోవడం బడ్జెట్ కాపీని చూసిన ఆ ప్రాజెక్టు అధికారులంతా షాక్కు గురయ్యారు. ఇకపోతే అన్నమయ్య ప్రాజెక్టుకు కేవలం బడ్జెట్లో పది లక్షల రూపాయలు నిధులు కేటాయించారు. ఈ నిధులు కనీస నిర్వహణ కూడా సరిపోవు. అసలు విశేషమేమిటంటే ఈ ప్రాజెక్టు ఇన్వెస్టిగేషన్ పనులకు రూపాయి కూడా కేటాయించకపోవడం విశేషం. అన్నమయ్య ప్రాజెక్టు అధికారులు బడ్జెట్లో నిధుల కేటాయింపు కోసం ప్రతిపాదనలు భారీగానే పంపారు. మార్చి వరకు మాత్రమే ఐదు కోట్లు నిధులు కావాలని ప్రాజెక్ట్ ఈఈ రవి కిరణ్ రెడ్డి ప్రతిపాదనలు పంపారు. అంతేకాకుండా 2025



26 ఆర్థిక సంవత్సరానికి మరో 170 కోట్ల నిధులు అవసరమని పేర్కొన్నారు. అయితే ప్రభుత్వం నుంచి కేవలం 10 లక్షలు రావడానికి స్పష్టమైంది.

దీన్నిబట్టి చూస్తే ప్రభుత్వం అన్నమయ్య ప్రాజెక్టును ప్రాధాన్యత జాబితాలో తీసేసినట్లు స్పష్టంగా తెలుస్తోంది. అంతేకాకుండా అన్నమయ్య ప్రాజెక్టును చేజిక్కించుకున్న గుత్తేదారు సంస్థ పళ్ళు చేపట్టేందుకు మరల సమయం ఇవ్వాలని (ఈ వో టీ) కోరినట్టు తెలిసింది.

# బిసిలకు వెన్నుదన్నుగా నిలిచే బడ్జెట్: మంత్రి సవిత



**విజయవాడ.ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో అసెంబ్లీలో మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ బీసీలకు వెన్నుదన్నుగా నిలిచే ఆర్థిక ప్రణాళికఅని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత హర్షం వ్యక్తంచేశారు. రూ.వెయ్యి కోట్లతో ఆదరణ పథకాన్ని పునరుద్ధరిస్తున్నట్లు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే బీసీలకు అత్యధిక కేటాయింపులు చేసిన బడ్జెట్ ఇదేనంటూ సీఎం చంద్రబాబుకు, మంత్రి పయ్యావుల కేశవ్ కు మంత్రి సవిత ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర చరిత్రలోనే మొట్టమొదటిసారిగా రూ. 3,22,359 కోట్లు భారీ బడ్జెట్ ను మంత్రి పయ్యావుల ప్రవేశపెట్టారన్నారు. అభివృద్ధికి, సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ పథకాల కోసం భారీ ఎత్తున నిధులు కేటాయించారన్నారు. పాఠశాల విద్యకు రూ.31,805 కోట్లు, తల్లికి వందనం పథకం అమలుకు 9,407 కోట్లు కేటాయించారన్నారు. వ్యవసాయానికి 48,340 కోట్లు కేటాయిస్తూ, రైతులతో పాటు బీసీలకూ బడ్జెట్ లో పెద్దపీట వేశారు. ముఖ్యంగా బీసీలకు చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా కేటాయింపులు చేశారన్నారు. ఉమ్మడి ఏపీలోనూ ఇంత పెద్ద మొత్తంలో బీసీలకు బడ్జెట్ కేటాయింపులు చేయలేదన్నారు.

గతేడాది రూ.39,007 కోట్లు కేటాయిస్తే, ఈ ఏడాది రూ.47,456 కోట్లు కేటాయించారని, గతేడాది కంటే 8,450 కోట్లు అదనమని తెలిపారు. రెండేళ్లలో రూ.86,464 కోట్లుప్రస్తుత బడ్జెట్ లో రూ.47,456 కోట్లు, గతేడాది రూ.39,007 కోట్లు...ఇలా రెండేళ్లలో రూ. 86,464.17 కోట్లు కేటాయించారని మంత్రి సవిత తెలిపారు. జగన్ 5 ఏళ్లలో బీసీలకు రూ.1,36,379 కోట్లు కేటాయిస్తే, తమ ప్రభుత్వం రెండేళ్లలోనే 86,464.17 కోట్లు బీసీల అభ్యున్నతికి వెచ్చిస్తోందన్నారు.

## సంక్షేమం, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్ : డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్



**విజయవాడ.ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన రాష్ట్ర వార్షిక పద్దు అత్యంత సమర్థవంతంగా రూపొందించారని, సంక్షేమం, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా ఉందని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ స్పష్టంచేశారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అస్తవ్యస్తం చేసిందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణతో రెవెన్యూ లోటు, ద్రవ్య లోటు తగ్గించే చర్యలు చేపట్టిందని వెల్లడించారు. బడ్జెట్ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తుకు భరోసానిచ్చేలా, అభివృద్ధికి బాటలు వేసేదిగా ఉందన్నారు. ఈ బడ్జెట్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పట్టాలెక్కించే విధంగా ఉందన్నారు. సూపర్‌సిక్స్ హామీల అమలుకు తగిన కేటాయింపులు జరిపారని పవన్ కల్యాణ్ తెలిపారు. సంక్షేమం, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా కేటాయింపులు చేయడం కూటమి ప్రభుత్వ విధానాన్ని తెలియజేస్తుందన్నారు. తల్లికి వందనం పథకం, అన్నదాత సుఖీభవ పథకాల అమలుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయని వివరించారు. గ్రామీణాభివృద్ధికి భారీ కేటాయింపులు ద్వారా పల్లెల్లో అభివృద్ధి కార్యక్రమాలు జోరందుకుంటాయని తెలిపారు. జల్‌జీవన్ మిషన్ పథకం పొడిగింపు ద్వారా రాష్ట్రానికి ఎంతో మేలు చేకూరుతుందని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వివరించారు.

## బడ్జెట్ అద్భుతంగా ఉంది

### మంత్రి అనగాని సత్యప్రసాద్

**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొట్టమొదటి పూర్తిస్థాయి బడ్జెట్ అద్భుతంగా ఉందని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, సీఎం చంద్రబాబు ప్రజల అకాంక్షలను బడ్జెట్‌లో పొందుపరిచారన్నారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు హామీల అమలుకు బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. రైతే ముందు అనే నినాదాన్ని బడ్జెట్‌లో కేటాయింపుల ద్వారా ఆచరణలో చూపించారని చెప్పారు.

## రాష్టంలోని వృద్ధులకు చక్కటి ఊరడింపు మాట

### - మంత్రి పయ్యావుల కేశవ్

**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్టంలోని వృద్ధులకు చక్కటి ఊరడింపు మాట చెప్పింది. కూటమి ప్రభుత్వం. రాష్ట్రంలోని అనాథ వృద్ధుల సంరక్షణ కోసం 12 వృద్ధాశ్రమాలను ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు బడ్జెట్ సమావేశంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యవుల కేశవ్ ప్రకటించారు. ఎవరి తోడు లేని అనాథ వృద్ధులకు అండగా నిలిచేందుకు కొత్తగా 12 వృద్ధాశ్రమాలను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. దీనికి సంబంధించి ఇటీవలే కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది ఏపీ ప్రభుత్వం ప్రతిపాదనల మేరకు కేంద్రం రాష్ట్రంలోని పలుచోట్ల వృద్ధాశ్రమాల ఏర్పాటు చేసేందుకు అనుమతినిచ్చింది.ఏపీలో దేశ వ్యాప్తంగా మొత్తం 32 వృద్ధాశ్రమాలను కేంద్రం కేటాయించగా.. అందులో ఆంధ్రప్రదేశ్‌కు 12 వృద్ధాశ్రమాలను మంజూరు చేసింది. రాష్ట్రంలో తిరుపతి జిల్లాలో 4 వృద్ధాశ్రమాలు, వైఎస్సార్ జిల్లాలో 2 వృద్ధాశ్రమాలు, శ్రీసత్యసాయి, ఎన్టీఆర్ జిల్లా, పల్నాడు, మన్యం, పార్వతీపురం, అనకాపల్లి, కాకినాడలో ఒక్కో వృద్ధాశ్రమాన్ని కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే, ఒక్కో వృద్ధాశ్రమం ఏర్పాటుకు అయ్యే ఖర్చు కోసం రూ. 25 లక్షలను కేంద్రం మంజూరు చేసింది.

# అభివృద్ధికి ఊతమిచ్చే బడ్జెట్

### తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, పింఛన్లకు భారీ కేటాయింపులు: మంత్రి కొల్లు రవీంద్ర



**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ 2025-26 బడ్జెట్ పట్ల రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర పునర్నిర్మాణం, అభివృద్ధి, సంక్షేమానికి ఊతమిచ్చేలా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయన్నారు. ఎన్నికల మేనిఫెస్టో హామీల అమలు లక్ష్యంగా బడ్జెట్ కేటాయింపులు ప్రభుత్వ చిత్తశుద్ధికి అద్దం పడుతున్నాయని తెలిపారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, పింఛన్లకు బడ్జెట్ కేటాయింపులు అభినందనీయమని కొనియాడారు. గతంలో సంక్షేమానికి నిధులు కేటాయించి ఇతర అవసరాలకు మళ్లించి బడుగు బలహీనర్గాలను దగా చేశారని మండిపడ్డారు. కానీ నేటి బడ్జెట్‌లో ప్రధానంగా బడుగు బలహీనర్గాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. బడ్జెట్‌లో బీసీల కోసం చేసిన కేటాయింపులు కూటమి ప్రభుత్వం బీసీలకు ఏ స్థాయి ప్రాధాన్యం ఇస్తుందో మరోసారి నిరూపించారని తెలిపారు. బీసీ సంక్షేమానికి రూ.47,456 కోట్లు, ఆదరణ పథకం కోసం రూ.1000 కోట్లు కేటాయించడం శుభపరిణామమన్నారు. గత ఐదేళ్ల బీసీ సంక్షేమాన్ని గాలికి వదిలేశారని వ్యాఖ్యలు చేశారు. చేతివృత్తుల వారికి అండగా నిలిచే ఆదరణ పథకాన్ని నిలిపివేసి బీసీలను అన్యాయం చేశారన్నారు. నేడు మళ్ళీ ఆదరణ పథకానికి బడ్జెట్ కేటాయించి, పథకాన్ని పునః ప్రారంభించడం సంతోషంగా ఉందని తెలిపారు. బీసీల అభివృద్ధికి దోహదం చేసేలా బడ్జెట్ కేటా యిం పుల్లో ప్రాధా న్యం ఇచ్చిన ముఖ్య మంత్రికి రాష్ట్రం లోని బీసీలందరి తరపున ధన్యవాదాలు తెలియజేశారు. పోలవరం, అమరావతి వంటి అభివృద్ధి, గృహ నిర్మాణం, రోడ్ల నిర్మాణాలకు బడ్జెట్ కేటాయింపులు అభినందనీయమన్నారు.

సారా రహిత రాష్ట్రమే లక్ష్యంగా చేపట్టిన నవోదయం 2.0 కార్యక్రమం కోసం కూడా ప్రత్యేకంగా నిధుల కేటాయింపు సంతోషంగా ఉందని అన్నారు. ప్రజల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా చేపట్టిన

ఈ బడ్జెట్ రాష్ట్రాన్ని విజన్ 2047లక్ష్యం వైపు నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తుందనే నమ్మకం పెరిగిందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు

# వేదోక్తంగా అవభృథోత్సవం

### - దుర్గమ్మ ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు



రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్‌గోయల్‌కు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 28, ప్రభాత'వార్త' :** అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ ఆలయంలో శివరాత్రి ఉత్సవాల సంబరాలు శుక్రవారం వేదోక్తంగా అవృథోత్సవం జరిగింది. శ్రీ స్వామి అమ్మవార్ల ఉత్సవర్లను పవిత్ర కృష్ణానది వద్దకు మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ తీసుకెళ్లి అక్కడ అవభృథోత్సవ్వా నిర్వహించారు.

అంతకు ముందుగా ఆలయంలో శివరాత్రి పూజాదికాలు జరిపారు. శివరాత్రి ఉత్సవాలకు పూర్ణాహుతి జరిపారు. అనంతరం ధాన్యకోటోత్సవం, వసంతోత్సవం జరిపారు. కార్యక్రమంలో ఆలయ ఇఓ కె రామచంద్రమోహన్, స్థానాచార్యులు శివప్రసాద్ శర్మ, డిప్యూటి ఇఓ రత్నరాజు, ఎఇఓ ఎం దుర్గారావు, వైదిక సిబ్బంది పాల్గొన్నారు.

- దుర్గమ్మ సేవలో

ఏపి ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్‌గోయల్ శుక్రవారం దుర్గమ్మవారిని దర్శించుకున్నారు.

ఆయనకు దుర్గమ్మవారి చిత్రపటంను ప్రసాదాలను, శేషవస్త్రాన్ని అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. అందజేస్తున్న దృశ్యం

## ఆరోగ్యం, వైద్య సేవలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

### - వైద్య, ఆరోగ్య మంత్రి సత్యకుమార్

**సచివాలయం,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త :** మొత్తం బడ్జెట్‌లో దాదాపు 6శాతం మేరకు 19,264కోట్లు ఆరోగ్యం మరియు వైద ్యసేవలకు కేటాయించడం హర్షణీయమని మంత్రి సత్యకుమార్ తెలిపారు.శుక్రవారం అసెంబ్లీ ప్రాంగణంలోని మీడియా సెంటర్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2023-24బడ్జెట ్తో పోలిస్తే గణనీయమైన 29శాతం పెరుగుదల,గత సంవత్సరంతో పోలిస్తే అదనంగా రూ.430కోట్ల కేటాయింపు, ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేయడం మరియు వైద్య మౌలిక సదుపాయాలను మెరుగు పరచడంపై దృష్టి. నీటి పారుదల ప్రాజెక్టులకు రూ.18,019కోట్లు కేటాయింపు, 2023-24బడె ్జట్ తో పోలిస్తే అదనంగా రూ.9,500కోట్లు.గత ప్రభుత్వం విస్మరించిన రైతులకు నీటి లభ్యత సమస్యను నిర్ధారించడానికి పెండింగ్‌లో ఉన్న నీటి పారుదల ప్రాజక్టులను పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టడం ప్రభుత్వ లక్ష్యాలను నిర్దేశిస్తుంది.మూలధన వ్యయం కూడా గత సంవత్సరంతో పోలిస్తే రెట్టింపు కేటాయింపులు ఏన్డీయే ప్రభుత్వం చేసింది.

# సూపర్ సిక్స్ హామీలను ప్రభుత్వం విస్మరించింది

### బడ్జెట్‌పై శాసనమండలి విపక్షనేత బొత్ససత్యనారాయణ



**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ నూతన ఆర్థిక ప్రణాళిక అబద్దాల కూర్పు అని శాసనమండలిలో విపక్షనేత బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు.కూటమి ప్రభుత్వం బడ్జెట్ పై శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ స్పందించారు. బడ్జెట్ ఆత్మస్తుతి పర నిందలా ఉందని ఎద్దేవా చేశారు. పయ్యావుల కేశవ్ తన బడ్జెట్ ప్రసంగంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ ను పొగడటమే సరిపోయిందని విమర్శించారు. సూపర్ సిక్స్ హామీలను ప్రభుత్వం విస్మరించిందని, మహిళలు, విద్యార్థులు, రైతుల కోసం చేసిన కేటాయింపులు అరకొరగా ఉన్నాయని బొత్స అన్నారు.

ఏపీ బడ్జెట్ పై శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ స్పందించారు. పయ్యావుల కేశవ్ తన బడ్జెట్ ప్రసంగంలో చంద్రబాబు, లోకేశ్‌లను పొగడానికి ప్రాధాన్యతనిచ్చారన్నారు.. బడ్జెట్ ఆత్మస్తుతి పర నిందలా ఉందని ఎద్దేవా చేశారు. పయ్యావుల కేశవ్ తన బడ్జెట్ ప్రసంగంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ ను పొగడటమే సరిపోయిందని విమర్శించారు. సూపర్ సిక్స్ హామీలను ప్రభుత్వం విస్మరించిందని, మహిళలు, విద్యార్థులు, రైతుల కోసం చేసిన కేటాయింపులు అరకొరగా ఉన్నాయని బొత్స అన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని కూటమి ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుంది.

వార్త

డబ్బు సంపాదన నీ వృత్తి అయితే మొదట నీ అవసరాలకు సంపాదించు, తర్వాత సమాజంలో సత్కార్యాల కోసం సంపాదించు.

-బైరన్

# కాలుష్యకాసారంలో నగరాలు

కాలకూట విషంగా మారుతున్న కాలుష్య విష వాయువుల నుంచి ప్రజలను కాపాడేందుకు పాలకులు చట్టాల మీద చట్టాలు చేస్తున్నారు. మరెన్నో చర్యలు తీసుకుంటున్నారు. కాలుష్యకాటుకు బలైపోతున్నవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఈ సమస్యను పరిష్కరించడంలో పాలకులు ఇలానే జాప్యం చేస్తే కాలుష్య కాటుకు దేశవ్యాప్తంగా కోట్లాది మంది బలికాక తప్పదని పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. జీవించే హక్కు కల్పించాల్సిందిగా కోరుతూ ఎందరో కాలుష్యకాసారంలోకి చిక్కుకున్న నిర్భాగ్యుల ఆవేదన అరణ్యరోదనగా మిగిలిపోతున్నది. ముఖ్యంగా నగరాల్లో కాలుష్యం అదుపు తప్పిపోయిందనే చెప్పొచ్చు. ఇప్పుడు ఆయా నగరాల పరిసర ప్రాంతాలతోపాటు గ్రామాలకు కూడా విస్తరిస్తున్నది. అన్నింటికంటే ప్రధానంగా నగరాల్లో ఉన్న మురికివాడల పరిస్థితి ఆందోళనకరంగా తయారవుతున్నది. ప్రపంచ జనాభాలో ప్రస్తుతం సగం నగరాల్లోనే నివసిస్తున్నది. మరో మూడు దశాబ్దాల నాటికి నగరాల జనాభా మూడు వందల కోట్లకుపైగా చేరుకుంటుందని అధికారులే అంచనాలు వేస్తున్నారు. ప్రపంచ భూభాగంలో నగరాల వైశాల్యం రెండుశాతానికి మించకపోయినా కాలుష్యం మాత్రం ప్రపంచ జనాభా ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే స్థాయిలో విస్తరిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా స్థూల దేశీయోత్పత్తిలో అరవైశాతం ఆరువందల పట్టణాల్లో కేంద్రీకృతమై ఉన్నదంటే నగరాల ప్రాధాన్యత ఎంతగా ఉందో వేరే చెప్పనవసరం లేదు. వ్యవసాయరంగంలో ఏర్పడిన సంక్షోభం, గ్రామీణ ప్రాంతాలను అతలాకుతలం చేయడంతో వలసలు పెరిగిపోయాయి. అందుకే గ్రామీణ జనాభా తగ్గుతుండగా పట్టణాలు,నగరాల జనాభా యేడాదియేడాదికి పెరిగిపోతున్నది. భారతదేశంలో పట్టణీ కరణ అందుకోలేనంతగా విస్తరిస్తున్నది. 2001లో పట్టణ ప్రాంతాల్లో జనాభా ఇరవైఎనిమిది కోట్లు ఉంటే ప్రస్తుతం నలభైమూడు కోట్లకుపైగా చేరుకున్నట్లు అంచనాలు వెలువడుతున్నాయి. 2005లో ప్రారంభించిన జవహార్‌లాల్ నెహ్రూ జాతీయపట్టణ నవీకరణ కార్యక్రమం కింద మరికొన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ పెరుగుతున్న జనాభా అవసరాలను అవి అందుకోలేకపోతున్నాయి. మురికివాడల నిర్మూలనకు ఒకపక్క భారీ ఎత్తున నిధులు వెచ్చించి కార్యక్రమాలు చేస్తున్నా మరొకపక్క అంతకు రెట్టింపు స్థాయిలో నిర్దిష్టమైన ప్రణాళిక లేకుండా కొత్త కొత్త కాలనీలు, మురికివాడలు విస్తరించిపోతున్నాయి. భారత్‌లోని ఆరు మెట్రోనగరాల్లో పర్యావరణం, గాలి, నీటి నాణ్యత, అటవీ విస్తీర్ణం, పచ్చదనం, వాతావరణంలో మార్పులు, ప్రధానంగా చెత్త నిర్వహణ తదితర అంశాలపై సర్వే నిర్వహిస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. విస్తరణ, తదితర అంశాల్లో ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లేకుండా చేపట్టడంవల్ల తీవ్రమైన దుష్ప్రభావం చూపుతున్నది. ఢిల్లీ, కోల్‌కతా, ముంబాయి, చెన్నైలో వాహన కాలుష్యం తీవ్రంగా ఉందని, ఆ తర్వాత స్థానం పారిశ్రామిక కాలుష్యం ఆక్రమించింది. బెంగళూరులో పరిస్థితి మరొకరకంగా ఉంది. పరిశ్రమల కారణంగా అక్కడ వాయుకాలుష్యం తారాస్థాయికిచేరింది. నిర్మాణరంగం వల్ల వచ్చేగాలిని పీల్చడం వల్ల అధికశాతం దుమ్ముతో ప్రజారోగ్యం రానురాను ప్రశ్నార్థకంగా మారుతున్నది. హైదరాబాద్ మహానగరంలో వాయుకాలుష్యానికి నీటి కాలుష్యం తోడుకావడంతో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. నగరశివారులోని పరిశ్రమల నుండి గాలిలో వదులుతున్న కాలుష్యాలకు అదుపు లేకుండాపోయింది. మరొకపక్క విషపూరితమైన రసాయనిక కలుషిత జలాలను శుద్ధి చేయకుండా మూసీలో కలుపుతున్న పరిశ్రమలపై చర్యలు అంతంత మాత్రంగానే ఉండడంతో మూసీ పరివాహక ప్రాంతం కాలుష్యకాసారంలో కొట్టుమిట్టాడుతున్నది. మూసీ కాలుష్యకాసారాన్ని తొలగించి సుందరంగా తీర్చిదిద్దేందుకు నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం భారీ వ్యయంతో సరికొత్త ప్రణాళిక రూపకల్పనకు కసరత్తు ప్రారంభించింది. అయితే అది ఎప్పటికి అమలు అవుతుందోననేది ప్రశ్నార్థకంగానేఉంది. వాస్తవానికి మూసీ మురికికూపంగా మారడం ఇప్పటికిప్పుడు కొత్తగా పుట్టుకొచ్చింది కాదు.ప్రభుత్వ విధానాలు, కొందరు అధికారుల అవినీతి, అసమర్థత, అంతులేని నిర్లక్ష్యం కారణంగా ఈ సమస్య యేడాదియేడాదికి పెరిగిపోతున్నది. ప్రధానంగా వర్షాకాలంలో దుర్గంధపూరితమైన వాసన వెదజల్లుతూ నగర మధ్యలో నుంచి నీరు ప్రవేశిస్తున్నా కాలుష్య నియంత్రణ మండలి పట్టించుకోకపోవడం దురదృష్టకరం. కేంద్ర పర్యావరణశాఖ ఉత్తర్వులు కూడా పలువురు పారిశ్రామికవేత్తలు ఖాతరు చేయడం లేదు. నీటిని విషపూరితమైన పదార్థాలతో కలుషితం చేయడం నీటి భౌతిక, రసాయనిక, జీవపరమైన గుణాల్లో మార్పులు తీసుకురావడం, కాలువలు, చెరువులు, బావుల్లోకి మురికినీటిని వదిలిపెట్టడం, జలవాయువు ఘనస్థితిలో ఉన్న కలుషిత పదార్థాలను వదిలివేయడం వంటి చర్యలకు ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ పాల్పడితే అది నేరంగా పరిగణించబడుతుందని జలకాలుష్య మండలి స్పష్టం చేస్తున్నది. అయినా ఏదో నామమాత్రపు కేసులతో కాలం వెల్లబుచ్చుతున్నారే తప్ప చట్టం ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకొని పునరావృతం కాకుండా నియంత్రించలేకపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు కాలుష్యనివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టడంతోపాటు ప్రజల్లో కూడా అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది.

మానవ నాగరికతను చాలావరకు ప్రభావితం చేసేది ఉత్తమ మహిళలే!



ఎమర్సన్

ఒక సమాజం దాని నైతిక విలువలను కోల్పోతే అది సర్వస్వం కోల్పోయినట్లే.



డ్రాయిడెన్

# ఇంకెంతకాలం ఈ వాచావాత్సల్యం?

**రైతుల సమస్యలు పరిష్కారం కాలేదు కదా యేడాదియేడాదికి పెరిగిపోతున్నాయి. ఐదేళ్లల్లో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని కేంద్రపెద్దలు ఇచ్చిన హామీలు కూడా కాగితాలకే పరిమితమయ్యాయి. ఆదాయం రెట్టింపు సంగతి దేవుడెరుగు. పెట్టుబడి నాల్గింతలుగా పెరిగిపోయింది. ఏదిఏమైనా తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి పెట్టుబడి పెట్టి తగిన ఫలితం పొందలేక రుణభారంతో కృంగిపోతూ ఇల్లు గడవక, ఎన్ని కోట్ల కుటుంబాలు హృదయవేదనతో జీవచ్ఛవంలా బతుకులు వెళ్లదీస్తున్నాయో చెప్పలేం. ఇప్పుడు వారికి కావాల్సింది వాచావాత్సల్యం కాదు. వారికి ఉన్న ఏకైక ఉపాధి వారిపాలిట మృత్యువుగా పరిణమించకుండా చేతల్లో చూపించాల్సిన తరుణమిది.**

దామెర్ల సాయిబాబ

విశ్వాసం వ్యక్తికి అద్భుతమైన ఉత్తేజాన్ని ఇస్తుంది. కార్యోన్ముఖున్ని చేస్తుంది. ఎన్ని అపజయాలు ఎదురైనా,మరెన్ని ఎదురుదెబ్బలు తగిలినా విశ్వాసం ఉన్న వ్యక్తి తొణకడు, బెణకడు, బెదరడు. ముందుకు సాగిపోతూనే ఉంటాడు. అదే వ్యక్తికి విశ్వాసం సన్నగిల్లితే ఏ చిన్న ఎదురుదెబ్బ తగిలినా తట్టుకోలేడు. తనకుతానుగా సమిధైపోతాడు. అందుకే విశ్వాసం అనేది మానవ జీవన పోరాటంలో ఎంతో ప్రధానమైంది. ఆ విశ్వాసం దెబ్బతినే అన్నంపెట్టే అన్నదాతలే ఆత్మగౌరవం చంపుకోలేక తమను ఆదుకునేవారు ఎవరూ లేరనే నిరాశానిస్పృహలతో తమలో తాము కృంగికృశించి మరో గత్యంతరం లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఒకరు కాదు, ఇద్దరుకాదు, యేటావేల సంఖ్యలో దేశవ్యాప్తంగా ఆత్మాహుతైపోతున్నారు. విత్తినప్పటినుండి విక్రయించేవరకు అన్నదాతలకు అన్ని సమస్యలే, కష్టాలే. రైతు సంక్షేమమే తమ ధ్యేయమని పదేపదే చెప్పుకునే పార్టీలు, నాయకులు అధికారంలోకి రాగానే వాటిని విస్మరిస్తున్నారేమోననిపిస్తున్నది. ఎన్నికల్లో చెప్తున్న మాటలు, చేస్తున్న వాగ్దానాలకు పదవిలోకి వచ్చిన తర్వాత వ్యవహరిస్తున్న తీరు పొంతన లేకుండాపోతున్నది. ఈ విషయం రైతులకు కూడా తెలియందికాదు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఈ తంతు జరుగుతూనే ఉంది. తమను ఇలా ఎంతకాలం మోసం చేసినా రైతులు తమలో తాము కృంగిపోవడంతప్ప నోరువిప్పరు. బాధ కలిగినప్పుడు ఏడిస్తే కొంత ఉపశమనం లభిస్తుందంటారు. అందుకే ఎవరైనా మృతి చెందినప్పుడు వారి ఆత్మీయులు ఏడుస్తుంటే ఆపకుండా ఏడ్వనిస్తారు. దీంతో వారికి కొంత బాధ, భారం తగ్గినట్టు భావం కలిగి ఊరట చెందుతారు. అలాగే మరికొన్ని సందర్భాల్లో బాధ, నష్టం కలిగించిన వారిపై ఆగ్రహం కట్టలు తెంచుకుంటుంది. వారిని తిట్టడమో, లేక కొట్టడమో లేక వారికి రెట్టింపునష్టం చేయడంతో కొందరు సంతృప్తి చెందుతారు. అలాంటి ప్రతీకార చర్యలు తీసుకోలేనివారికి నిస్సహాయక స్థితిలో మళ్లీ రోదనే శరణ్యం. ఏడుపుల ద్వారా తాత్కాలిక ఉపశమనం పొందినా సమస్య పరిష్కారం మాత్రం కనుచూపుమేరలో కన్పించని పరిస్థితి నెలకొంటే ఆత్మహత్యలవైపు మొగ్గుచూపుతుంటారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా రైతుల పరిస్థితి అలాగే ఉంది. ప్రకృతి పెట్టే ఇక్కట్లు కొన్నిఅయితే, తోటి మానవుడు పెడుతున్న బాధలు మరికొన్ని. ప్రకృతి సిద్ధంగా వస్తున్న ఇబ్బందులను ఎదుర్కొనేందుకు కొంతవరకు మానసికంగా సిద్ధపడుతున్నారు. అందులో భాగంగా తుఫాన్‌లు, వరదల బీభత్సాలు, కరవు కాటకాలతో వచ్చే బాధలను కొంతమేరకు మోయగలుగుతున్నారు. కానీ తమకు సేవ చేస్తామంటూ, తమ సేవకులమంటూ తోటి మనుషులు చేస్తున్న దగాను భరించలేకపోతున్నారు. అలాగని వారిని ఎదిరించి నిలదీయలేకపోతున్నారు. నకిలీ, నాసిరకం విత్తనాలతో మోసపోయి పెట్టిన పెట్టుబడి సర్వం కోల్పోయినప్పుడు ఆగ్రహావేశాలు ఆపుకోలేక బాధ్యులైనవారిని నిలదీస్తే దాడి చేయడానికి వచ్చారని కేసులు పెట్టి పోలీసులకు పట్టిస్తారనే భయంతో ఏమీ చేయలేని నిస్సహాయక స్థితిలో మౌనరోదనకు గురవుతున్నారు. రైతులు ఇలా నకిలీ, నాసిరకం విత్తనాలతో పూర్తిగా ముంచిన దళారులను పాలకులు చేతలతో కట్టడి చేయలేకపోతున్నారు.ఇవన్నీ ఒక ఎత్తైతే గిట్టుబాటు ధర అనేది రైతుల ప్రాణాలను తీస్తున్నది. మార్కెట్‌కు తీసుకుపోతే దళారులు ఒక రింగ్‌గా ఏర్పడి ధరలను నిర్ణయిస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో మిర్చి రైతులు ఇలాంటి సమస్యనే ఎదుర్కొంటున్నారు. గత యేడాది ఈ సమయంలో ఇరవై వేల

## ఒక్క మాట

నుండి నలభైవేల రూపాయల వరకు అమ్మిన మిర్చి ధర ఇప్పుడు పదిహేను వేలకు దాటకపోవడంతో ఎర్రబంగారం పండించిన అన్నదాతల పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. గత రెండు రోజులు మార్కెట్‌కు సెలవు ఉండడంతో ఒక్కసారిగా వేలాది క్వింటాళ్ల మిర్చి పంట రాష్ట్రంలోని వివిధ మార్కెట్లకు చేరుకున్నది. గిట్టుబాటు ధర ఇప్పించడంలో పాలకులు ఘోరంగా విఫలమవుతున్నారు. అధికారగణం పట్టించుకున్నప్పుడు ఏదో కొద్ది క్వింటాళ్లకే మంచి ధర ఇచ్చి మిగిలిన వేలాది క్వింటాళ్లకు దళారులు ఇష్టానుసారంగా నిర్ణ యిస్తున్నారు.రైతులు మోసపోకుండా కాపాడాల్సిన అధికార గణం మౌనప్రేక్షకులుగా ఉండిపోతున్నారు. వ్యవసాయశాఖా మంత్రి అప్పుడప్పుడు పట్టించుకొని రైతులను దగా చేస్తే తాట తీస్తామని హెచ్చరించి వెళుతున్నారు. అయినా పరిస్థి తుల్లో ఏమాత్రం మార్పు రావడంలేదు. మార్కెట్ మాయా జాలంలో తరుగు అని, కమిషన్ అని అన్నిరకాలుగా రైతులు దోపిడీకి గురవుతున్నా నిర్దిష్ట చర్యలు లేవని చెప్పొచ్చు. కొన్ని సందర్భాల్లో కోసిన కూళ్లు, రవాణా ఖర్చులు కూడా రాని పరిస్థితి ఎదురై కళ్లముందు జరుగుతున్న దోపిడీ, అన్యాయాన్ని నిలదీసే క్రమంలో ఆగ్రహావేశాలు అదుపుతప్పి అన్నదాతలు రోడ్డెక్కితే బేడీలు వేసి జైళ్లకు పంపిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇక కూలీల కొరత గతంలో ఎన్నడూలేనంతగా మొత్తం వ్యవసాయరంగాన్నే అతలాకుతలం చేస్తున్నది. గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏమేరకు ఎవరికి ఉపయోగపడిందో కానీ వ్యవసాయాన్ని తీవ్రసంక్షోభంలోకి నెట్టింది. ఇటీవల కాలంలో కోతులు, కొండముచ్చులు, పందులతోపాటు ఏనుగుల బెడద కూడా పెరిగిపోయింది. వీటి నుంచి తమ పంటలను ఎలా కాపాడుకోవాలనో రైతులకు దిక్కుతోచడం లేదు. అవి తినేది కొద్దిగానే అయినా ధ్వంసం చేసేది మాత్రం భారీగా ఉంటున్నది. ఈ వన్యప్రాణుల నుండి తమ పంటలను కాపాడే క్రమంలో ప్రాణాలు కోల్పోయిన రైతులు కూడా ఉన్నారు. ఇలా ఒక్కటేమిటి అన్ని కోణాల్లో అన్ని రకాలుగా బాధలు ఎక్కువ కావడంతో రైతులు తమలో తాము కుమిలిపోతున్నారు. చివరకు ఆనాటి పెద్దలు చెప్పిన ఏడుపులు కూడా వారికి ఉపశమనం కలిగించలేకపోతున్నాయి. ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. యేటా వేలాది మంది బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ప్రభుత్వ పరంగా ఏమీచేయడం లేదని చెప్పడంలేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారు. అవి ఆశించిన మేరకు రైతులకు మేలు చేకూర్చలేకపోతున్నాయి. కొన్ని సందర్భాల్లో చెప్పే మాటలకు చేతలకు పొంతన లేకుండాపోతున్నది. కేంద్రప్రభుత్వం ఆ మధ్య మూడు వ్యవసాయ చట్టాలను తీసుకు వచ్చింది. అవి రైతుల ప్రయోజనాల కోసమేనని కేంద్రపెద్దలు ప్రకటించారు. కానీ రైతుల్లో అనుమానాలు పొడచూపాయి. మొత్తానికి ఆ మూడు చట్టాలను రద్దు చేయమని కోరుతూ లక్ష మందికిపైగా రైతులు ఒక యేడాదిపాటు ఢిల్లీని మూడు వైపులా ముట్టడించి నిరసన సాగించారు. ఈ నిరసనల్లో వందలాది మంది రైతులు మరణించారు. ఒక దశలో నిరాశ చెందిన రైతు తన చావుతోనైనా పరిస్థితి మారుతుందనే ఆశతో ప్రాణాలు విడుస్తున్నట్లు ఒక లేఖ రాసిపెట్టి ఆత్మహత్య చేసుకున్నాడు. చివరకు కేంద్రప్రభుత్వం తలొగ్గి ఆ చట్టాలను రద్దు చేసింది. ఇటీవల కాలంలో రైతులు అన్ని రోజులు అంత పట్టుదలగా ఉద్యమం చేయలేదనే చెప్పొచ్చు. గతంలో బ్రిటిష్ పాలకుల కాలంలో 18వ శతాబ్దంలో మొట్టమొదటి సారిగా రైతులు ఉద్యమించారు. ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టాలకు వ్యతిరేకంగా 1907లో 'ఫంగ్డి నంబల్ జెట్టా' పేరుతో పెద్ద ఉద్యమం జరిగింది. తలపాగా సిక్కుల ఆత్మగౌరవానికి గుర్తు. దాన్ని భద్రంగా కాపాడుకోవాలని సాగిన ఉద్యమం ఆనాటి బ్రిటిష్ పాలకుల చట్టాలను రద్దు చేసేవరకు చల్లారలేదు. ఆ తర్వాత కూడా అప్పుడప్పుడు అక్కడక్కడ ఉద్యమాలు జరిగినా రైతుల సమస్యలు పరిష్కారం కాలేదు కదా యేడాదియేడాదికి పెరిగిపోతున్నాయి. ఐదేళ్లల్లో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని కేంద్ర పెద్దలు ఇచ్చిన హామీలు కూడా కాగితాలకే పరిమితమయ్యాయి. ఆదాయం రెట్టింపు సంగతి దేవుడెరుగు. పెట్టుబడి నాల్గిం తలుగా పెరిగిపోయింది. ఏదిఏమైనా తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి పెట్టుబడి పెట్టి తగిన ఫలితం పొందలేక రుణభారంతో కృంగిపోతూ ఇల్లు గడవక, ఎన్ని కోట్ల కుటుంబాలు హృదయ వేదనతో జీవచ్ఛవంలా బతుకులు వెళ్లదీస్తున్నాయో చెప్పలేం. ఇప్పుడు వారికి కావాల్సింది వాచావాత్సల్యం కాదు. వారికి ఉన్న ఏకైక ఉపాధి వారి పాలిట మృత్యువుగా పరిణమించకుండా చేతల్లో చూపించాల్సిన తరుణమిది. •

# విపత్తు నిర్వహణకు 'పౌర సంఘాలు' అవసరం

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ఎస్ఎల్‌బిసి సొరంగంలో చిక్కుకొని పోయిన ఎనిమిది మందిని కాపాడడానికి దేశంలోని ప్రముఖ విపత్తు నిర్వహణ నిష్ణాత సంస్థలు సమన్వయంతో పనిచేస్తున్నప్పటికీ గత కొన్ని రోజులుగా ఎలాంటి ఫలితం దొరకడం లేదు. టనెల్ కూలి లోపల చిక్కుకుపోయిన ఎనిమిదిమంది బతికి ఉన్నారనే గ్యారంటీ కూడా లేకుండా ఉన్న సమయంలో విపత్తుల నిర్వహణకు పలు అడ్డంకులు వచ్చిపడుతున్నాయి. బురద, మట్టి, తుక్కు లాంటి గుట్టలు సహాయ చర్యలకు అడ్డుగా నిలుస్తున్న వేళ విపత్తు నిర్వహణ సేనలు తమ చర్యలను కొనసాగిస్తున్నారు. ఇలాంటి సందర్భాల్లోనే పౌర రక్షణ లేదా సివిల్ డిఫెన్స్ విభాగాలు అమూల్య సేవలను అందిస్తాయి. అంతర్జాతీయ పౌర రక్షణ సంస్థ చొరవతో నిర్వహిస్తున్న ప్రపంచ పౌర రక్షణ దినం లేదా వరల్డ్ సివిల్ డిఫెన్స్ డే 1990 నుంచి ప్రతి ఏటా 01 మార్చిన పాటించడం ఆనవాయితీగా మారింది. పౌర రక్షణ సంస్థలు లేదా సివిల్ డిఫెన్స్ ఆర్గనైజేషన్లు ఆపద కాలాలు, విపత్తులు, అత్యవసర సేవలను అందించడం, పలు సంస్థల సమన్వయ సహకారాలు, ప్రజల చొరవ, మెరుగైన




విపత్తు స్పందన అనాదిగా కొనసాగుతూ వస్తున్నది వరదలు, భూకంపాలు, అగ్ని ప్రమాదాలు, యుద్ధాలు, ఆకస్మిక ప్రమాదాలు లాంటివి జరిగినపుడు పౌర రక్షణ సేవలు అందించడం జరుగుతుంది. పౌర రక్షణ సేవకుల శిక్షణ, అవగాహన, ప్రచారం, అత్యవసర అభ్యాసాలు లాంటివి నిర్వహించడం జరుగుతుంది. 2025 ప్రపంచ పౌర రక్షణ దినం ఇతివృత్తంగా పౌర రక్షణ ప్రజల సురక్షిత భద్రత (సివిల్ డిఫెన్స్, గ్యారంటీ ఆఫ్ సెక్యూరిటీ ఫర్ ది పాప్యులేషన్) అనబడే అంశాన్ని నిర్ణయించి అవగాహన కల్పిస్తున్నారు. విపత్తుల సమయంలో పౌర రక్షణ విభాగాలు ముందస్తు హెచ్చరికలు చేయడం, ప్రాణ ఆస్తి నష్టాలను తగ్గించడం, వైద్య సేవలు ప్రథమ చికిత్స సేవలతో ఆపదల్లో కూరుకుపోయిన వారిని కాపాడడం, సమాజాన్ని జాగృత పరచడం, విపత్తు నిర్వహణ సంస్థల సమన్వయ సహకార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. మానవాళికి ఆకస్మికంగా వచ్చిపడే విపత్తుల నుంచి తక్కువ నష్టాలతో బయట పడడానికి మనకి మనమే రక్షణ కల్పించుకోవాలి. ప్రతి పౌర సమూహంలో ఒక విపత్తు నిర్వహణ సంఘం ఏర్పడి తగు శిక్షణను పొంది ఉండడం మంచిది. •

# ప్రజావాక్కు



## ఆందోళన అర్థవంతమే!

దక్షిణాది రాష్ట్రాలు రానున్న నియోజక వర్గాల పునర్విభజన ప్రక్రియలో నష్టపోవచ్చుననే భయం అర్థరహితం కాదు.సహేతుకమే. అలాఎవరూ భయపడనక్కర లేదంటూ, పార్లమెంటులో ఈరాష్ట్రాలు ఏమాత్రం సీట్లు కోల్పోవడం జరగదంటూ నిన్న తమిళనాడులో కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్‌షా ప్రకటించారు.ఆయన, ప్రభుత్వం ఈ పద్ధతిలో, ఇలాచేయొచ్చు అని చూచాయగానైనా చెప్తే తప్ప ఈ ఆందోళన సమసిపోదు. నూతనంగా, సృజనాత్మకంగాఆలోచించాలి.వాస్తవానికి పదేళ్లకోసారి జరిగేప్రతీ జనాభాలెక్కల తర్వాత పార్లమెంటుస్థానాల డీ లిమిటేషన్ ప్రక్రియ జరగాలి.2026 తర్వాతవచ్చే జనాభా లెక్కల ప్రాతి పదికన కొత్తగా డీలిమిటేషన్ జరగాల్సి ఉంది.అది 2031 సెన్సస్‌కి వర్తించాల్సింది.కానీ 2021లో కరోనా కారణంగా వాయిదాపడిన లెక్కలు 2026కి అందుబాటులోకి వస్తాయి. కనుక అవే తాజా ప్రాతిపదిక అవుతాయి.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

## హిందీతో ఉపాధి అవకాశాలు

తమిళం ప్రపంచంలోనే అత్యంత ప్రాచీన భాష నరేంద్ర మోడీచెప్పారు.బిజెపినాయకులు తమిళంనేర్చుకోరు. తమిళ భాషను భారతదేశ అధికారభాషగా ప్రకటించరు.ఇదే బిజెపి నాయకులు దక్షిణ భారతదేశం వారు హిందీ నేర్చుకోవాలని నీతులుచెబుతారు. ఉత్తరభారతదేశంలో తెలుగు, తమిళాన్ని తప్పనిసరిగా బోధించాలి. హిందీ నేర్చుకుంటే ఉత్తర భారత దేశంలోఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి.కావున దక్షిణ భారతదేశం వారు హిందీ నేర్చుకోవడంలో తప్పు లేదు.

-పుట్లూరి రాంనర్సింహా రెడ్డి, నల్లగొండ జిల్లా

## కువిమర్శలు

సమర్థురాలు, గొప్పనేత అంటు ఆనాటి ప్రతిపక్ష నాయకులు ఇందిరా గాంధీని ప్రశంసించే వాళ్లు.కాని ఇప్పుడు బిజెపి నాయకులు మాత్రం ఎమర్జెన్సీ విధించి ప్రత్యర్థులను జైళ్లలో పెట్టించిందని ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడిందని, రాజ్యాంగాన్ని కాలరాసిందని ఇందిరాగాంధీపై విరుచుకుపడుతున్నారు. ఇందిరాగాంధీ మరణించి 40 యేళ్లు దాటిపోయినా ఆవిడపైకారాలు,మిరియాలు నూరుతున్నారు.జాతీయ నాయకులతోపాటు రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులుఇందిరాగాంధీనిపదేపదే విమర్శిస్తున్నారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## ఫైబర్ నెట్ సంస్థని ప్రక్షాళన చేయాలి!

రెండు నెలల క్రితం ఎపి ఫైబర్ నెట్ ఛైర్మన్‌గా ఉన్న జీవీ రెడ్డి సంస్థలో ఎటువంటిపని,అర్హతలు లేని410మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించారు.అంతేకాకుండా మరో200 మంది ఎటువంటి పనిలేకుండా వేతనాలు పొందుతున్న వారిని తొలగించే ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. రెండు మాసాలు గడిచినా ఆఉద్యోగులను తొలగించకపోవడం ఆశ్చర్యంగా ఉంది! ముఖ్యమంత్రిసంస్థలో జరుగుతున్న అన్ని విషయాలపై ఇంటెలిజెన్స్ ద్వారా పూర్తి సమాచారం ఉందని చెప్పారు. అయితే ఫిబ్రవరి 19వ తేదీన సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పై ఛైర్మన్‌గా ఉన్న జీవీ రెడ్డి పలు ఆరోపణలు చేసిన దరిమిలా సదరు మేనేజింగ్ డైరెక్టర్‌ని బదిలీ చేశారు. ఆరోపణలకు బదిలీ పరిష్కారం కాదు? ఛైర్మన్ చేసిన ఆరోపణలపై, ఉద్యోగుల తొలగింపు పై ప్రభుత్వం తక్షణమేచర్యలు తీసుకోవాలి!ప్రజాధనం దుర్వినియోగం అవుతుంటేప్రభుత్వం ఉదాసీనంగా ఉండటంసబబు కాదు!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## మహాకుంభమేళాతో లక్షల కోట్ల రాబడి

నలభైఅయిదు రోజుల మహాకుంభమేళా పండుగఫిబ్రవరి ఇరవై ఆరు మహాశివరాత్రి పుణ్యదినానికి మహావైభవంగా ముగిసింది. త్రివేణి సంగమంలో దాదాపు అరవైఆరు కోట్ల మంది భక్తి ప్రపత్తులతో పుణ్యస్నానాలు ఆచరించారు. ఆఖరిరోజున హెలికాప్టర్ ద్వారా టన్నుల కొద్ది పూల వాన కురిపించి మరింత శోభను కల్పించారు. మరల నూట నలభై ఏళ్ళ తరువాతే ఇన్ని రోజులకుంభమేళా రానున్నదని పండితులు సెలవిచ్చారు. అప్పటికి ఎన్ని జన్మలు ఎత్తవలసి వస్తుందో! ఈ మధుర స్మృతిలో కొంత విషాదం చేటు చేసుకోవడం బాధాకరమైన విషయం. ప్రభుత్వం ఎన్నిచర్యలు తీసుకున్నాతోక్కిసలాటలు,రోడ్డు ప్రమాదాలు తప్పలేదు. ఈ సంరంభానికి ప్రభుత్వానికి వందల కోట్లు ఖర్చయితే లక్షల కోట్లు రాబడి వచ్చిందని వార్త.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## బాధ్యతను విస్మరిస్తున్నారు

ప్రతిపక్ష నాయకుడు తప్పనిసరిగా చట్టసభల సమావేశాలకు హాజరై చర్చలోపాల్గొనాలి.ప్రభుత్వ వైఫల్యాలను నిలదీయాలి. ప్రజాసమస్యలను సభదృష్టికితీసుకురావాలి.సభలో ఎలా నడుచుకోవాలో తమపార్టీ సభ్యులకే దిశానిర్దేశంచేయాలి. సభ వెలుపల కూడా ప్రజలతో మమేకం అవుతూ వారి సాధకబాధలు తెలుసుకోవాలి. వారికే కష్టం వచ్చినా ఆదుకునేలా ఉండాలి.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

మన విధి — ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ప్రపంచానికే ప్రశ్నార్థకంగా మారిన ట్రంప్!

బి. లలితానంద ప్రసాద్

గత సంవత్సరం ప్రపంచంలో అనేక దేశాల్లో ఎన్నికలు జరిగాయి. వీటిలో ప్రజాస్వామ్య దేశాలు,కానివి కూడా ఉన్నాయి. ఆ ఎన్నికల ద్వారా అప్పటి ప్రభుత్వాలు మారినవి, మారనవి కూడా ఉన్నాయి. వీటిలో అగ్రరాజ్యాలున్నాయి. ఈ మార్పులు, కొనసాగింపుల ప్రభావం ఏదో రీతిలో, స్థాయిలో అన్ని దేశాల పైన పడటం గమనార్హం. అందుకు సాక్షాత్తు అగ్రరాజ్యం కీలక కేంద్రం కావడం విశేషం. ఆ దేశంలో 47వ అధ్యక్షునిగా తిరిగి అధికారంలోకి వచ్చిన ట్రంప్ మూలవిరాట్ కావటం ప్రపంచమంతా ప్రకంపనలతో పరితపిస్తూ ఉంది. తనకే ప్రత్యేకమైన,విశిష్టమైన, వైపరీత్య మాటలతో, చేతలతో, విధానాలతో ఏకపక్ష దుందుడుకు వైఖరితో ప్రపంచాన్ని కకావికలం చేస్తున్నారు. ఆయన నోట ఎప్పుడు ఏ మాట ఏ రూపంలో వస్తుందో ప్రపంచం మాట అలా ఉంచి కనీసం ఆయనకు అయిన తెలుసునో లేదో ఎవరికి అంతుపట్టదు. వాటి పర్యవసానాలు, ఫలితాలు ప్రభావాల పరిణామాలు ఎలా ఉంటాయో అనేది ఆయనకు అనవసరం. ఎవరు ఏమైపోయినా,ఎంతగా హడలిపోతున్నా ఆయనకు పట్టదు. తన దారి తనదే ఉలిపి కట్టె లాగా. ఆ దారి యావత్తు ప్రపంచానికే ప్రశ్నగా నిలుస్తుంది నిరంతరం అనంతంగా, మానవాళి అంతటిని కలవరానికి గురిచేస్తుంది. ప్రజాస్వామ్యం ద్వారా అధికారంలోకి వచ్చిన వారు నియంతలను మించి ప్రవర్తిస్తే ప్రజాస్వామ్య విలువలను కాల రాయడమే. ఆధునిక పాలన విధానాన్ని అపహాస్యం పాలుగావించటమే అవుతుంది.గతంలో ఆయన పనితీరు, వాచలత గుర్తున్న వారికి ఇవి కొత్తకాదు.అందులో ట్రంప్ చుట్టూ ఎక్కు పెట్టిన అనేక ప్రశ్నలకు ఆయన ఏకైక సమాధానం 'అయితే ఏమిటి?'. ప్రభుత్వ అధికారులను నా ఎన్నికకు సానుకూలంగా ప్రవర్తించ మంటే?, నేను ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తే?". వీటిలో ప్రతిదానికి ఆయన ఏకైకసమాధానం "అయితేఏమిటి?' తన అధికార ప్రమాణ అనంతరం విశ్వవ్యాప్త మీడియాలో వచ్చే ప్రతిదీ ఆ కార్టూన్కి వాస్తవ రూపాలే. సృజనకారుల క్రాంత దర్శనానికి, నిష్పాక్షికతకు, నిర్భయానికి నిదర్శనంగా నిలిచిన ఇదో జరగబోయే వాస్తవాన్ని చిత్రంగా ముందుగానే తెలిపిన వ్యంగ్యాత్మక ప్రతీక. ఇలాంటివి ఆయన వ్యక్తిత్వ పరిణిత స్థాయి, పాలనా సామర్థ్య ప్రమాణాలకు కొలబద్దగా పరిగణించినప్పటికీ, విధాన నిర్ణయాలు అమలులో కాఠిన్యం దాదాపు గత మూడు దశాబ్దాలుగా ఏర్పడిన స్థిరీకరణలను అనేకానేకాలను పునాదులతో పెకిలించి వేస్తున్నాయి. అన్ని అంచనాలను, అందరి ఆకాంక్షలను తలకిందులు చేస్తున్నాయి. దీనికి బీజాలు గతంలోనే పడ్డాయి. గతరెండు అమెరికా ప్రభుత్వాలు అమెరికాయే ప్రథమం అనడంతోనే ఆరంభం. దీనికి తందాన తాన లాగా బ్రెక్సిట్, వీటి కారణంగా ప్రపంచం ఓ కుగ్రామం అనే భావన చిట్లిపో యింది. ఛిద్రమైంది.. ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీక రణలు ప్రక్కకు జరిగాయి. చివరిది ఒకటే మిగిలింది. అదే సర్వంతానై ప్రపంచాన్ని శాసిస్తుంది. ప్రజాస్వామ్యం పేరు తోనే దానిని పరిమార్చే ప్రయత్నాలు ప్రతిచోట యధాశక్తిని జరుగుతున్నాయి. ఇందులోను అగ్ర రాజ్యానిదే అగ్రస్థానం. ఇందుకు వారు ఏ విధంగా ప్రపంచ స్థాయి వ్యవస్థల్ని, ఒప్పందాలను, ఒడంబడికలను, కూటములను కుప్పకూల్చడం, ఆ దిశగా వడివడిగా అడుగులు వేస్తూ పయనించడం మన కళ్లెదుట కనిపించే నిలువెత్తు



నిదర్శనం. ప్రతి విషయంలో మా ఇంటికొస్తే ఏం తెస్తావ్? మీ ఇంటికొస్తే ఏమి స్తావ్? అనే అవాంఛనీయ, పెత్తందారీ ధోరణి అంతకంతకు వెర్రితలలు వేసింది,వేస్తుంది. ప్రతిదీ తొండి బేరం అన్నింటా అదరగండం. స్వీయ ప్రయోజనాల పరిరక్షణలో ఆయనకి ప్రత్యర్థులు, పొత్తుదారులనే వివక్షత ఏమాత్రం ఉండదు. ఎవర్నైనా నిర్దాక్షిణ్యంగా అణగద్రొక్కడమే. వారి అడుగుజాడ ల్లో మిగతా ప్రపంచం నడవక తప్పని దుస్థితి. అయితే అందరికీ వారి లాగా సాధించుకునే స్తోమత ఉండదనేది పచ్చినిజం. మానవ విలువలనుమారక విలువలుగా ఎప్పటి నుండో రూపొందిన తరుణంలో, వ్యక్తి సమూహానికి దూరమైన నేపథ్యంలో ట్రంప్ లాంటి వ్యాపార దిగ్గజానికి అగ్రదేశ అధినేతగా చేతికి పాలనా పగ్గాలు అప్పగిస్తే ఇక తిరుగు ఏమి ఉంటుంది?. అందుకే ఆయన విశ్వరూపం ప్రదర్శిస్తున్నారు. ఆయన మదిలో, శరీరమంతా సదా సుంకాలు, లావాదేవీలు, వాణిజ్యం, ఆయా ప్రాంతాలు ప్రవహిస్తుంటాయి. ప్రదర్శితం అవుతుంటాయి. పైగా పలు ప్రజాస్వామ్య దేశాల్లోని అనేకపాలకుల్లో లాగా ఆయనలో కపటం, వంచన, దగా, మోసం, కుట్ర లాంటివి అసలు ఉండవు. ఉన్నట్లు కనిపించవు. వారిలా ఉత్తుత్తి వాగ్దానాలు చేయడం. మాయమాటలు చెప్పడం. ద్వంద్వ/బహుళ నీతులు,రీతులు, ప్రమాణాలు ఉండవు. చేసేది చెప్తాడు.చెప్పింది చేస్తాడు. అంతా పారదర్శకత. బహుశా ఈ లక్షణాలే అక్కడ ప్రజలకు బాగా నచ్చి ఉంటాయి. ఇందుకు గత నెల రోజుల పాలన కాదు. రాబోయే రోజులలో పాలనలోను, పనితీరు, వ్యవహార శైలితిరుగులేని సాక్ష్యం కాగలదు. ఇప్ప టికే పుట్టుకతో పౌరసత్వం రద్దు, అక్రమ వలసదారుల అవ మానకర రీతిలో స్వదేశాలకు తరలించటం, పరస్పర సుంకాలు( వీటినే కొందరు ప్రతీకార లేక ప్రతిచర్యాత్మక అంటారు. పేరు ఏదైనా సారంఒకటే), పుతిన్‌తో సంభాషణలు, ఉక్రెయిన్‌కు హెచ్చరికలు, మన ప్రధానితో చర్చల సారాంశం లాంటివి అనేకం ఆయన ఏమిటో చెప్పకనే చెప్తున్నాయి. మన ప్రధానితో ఆయన జరిపిన చర్చలలో ఏకపక్ష యుద్ధ విమానాల, ఆయిల్,గ్యాస్ కొనుగోలు, సుంకాలపై హెచ్చరికలు, గతంలో బ్రిక్స్ దేశాలకు ప్రత్యామ్నాయ కరెన్సీ గురించి హెచ్చరికలు ఆయన ఎంతగా ఈ విషయాల పట్లకర్కశంగా ఉండగలరో తేటతెల్లం చేస్తుంది. మన దేశంతో వారికి ఉన్న 35 బిలియన్ల డాలర్ల వాణిజ్య లోటును తగ్గించడానికి, తొలగించడానికి వీలైతే మిగులుకిఎంతగా తహతహలాడుతున్నది తెలుస్తుంది. ఈ ప్రయత్నంలో మన లాంటి లొంగిపోయే వారిని మరింత లొంగతీస్తున్నారు. అవతలి వారు ఎదురు తిరిగితే తాను తగ్గుతున్నారు. ఇందుకు మెక్సికో, కెనడా, చైనాలపై టారిఫు అన్న ప్రకారం విధించక పోవటం/వాయిదా వేయడం ప్రత్యక్ష తార్కాణాలు. ఇకచైనాతో మన విదేశీ వాణిజ్య లోటు 100 బిలియన్ల డాలర్లు. అమెరికాతో మన చర్చలు పుణ్యమా అని వారితో మిగులు తరిగిపోయి చైనాతో లోటు పెరిగిపోతూఉంటే దాన్ని తట్టుకోవడం మన విదేశీ వాణిజ్యానికి పెద్ద సవాల్. ఇలాంటి అనేక ఏకపక్ష విధానాలతో, దుందుడుకు వైఖరితో నయా నియంత ట్రంప్ తన దేశ ప్రజలకి, అగ్రరాజ్యంగా ప్రపంచప్రజలకు బాధ్యత వహించాల్సింది పోయి కేవలం వ్యాపారవర్గాల ప్రయోజనాల కొరకు పాకులాడటం, తన పదవిని అన్ని విధాలా అందులకు దుర్వినియోగపరచడం ఆ దేశంతోపాటు ప్రపంచ మానవాళి అంతటికీ ఆయన తలపెట్టిన ద్రోహంతప్ప మరి ఏమికాదు. ఇవన్నీ ప్రతినిత్యం ప్రపంచానికి బదులేని ప్రశ్నార్థకాలయ్యాయి. వీటివలన ఆయన ఆశించిన ప్రయోజనాలుసిద్ధించడం మాట ఎలాఉన్నా యావత్ మానవాళి పలు రూపాల పలు ప్రాంతాల్లో,వివిధస్థాయిల్లో కడగండ్ల పాలవడం తథ్యం. •

# మార్చి 1నుండి కొత్త వాహన చట్టం అమల్లోకి

- ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాండురంగారావు

**ఒంగోలు, ప్రభాతవార్త**




మార్చి ఒకటో తేదీ నుండి కొత్త వాహన చట్టం అమల్లోకి వస్తుందని తప్పనిసరిగా వాహనదారులు కొత్త చట్టాన్ని గౌరవిస్తూ వారిచ్చిన సూచనలను తప్పనిసరిగా పాటించాలని లేనియెడల చర్యలు తప్పవని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాండురంగారావు తెలిపారు. ఒంగోలు నగరంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వాహనదారులు తప్పనిసరిగా వారి వెంట ఆ వాహనాల సంబంధించినటువంటి కాగితాలు తప్పనిసరిగా ఉంచుకోవాలని హెల్మెట్ ధరించాలని వెనుక కూర్చున్నవ్యక్తి కూడా హెల్మెట్ వాడాలన్నారు. గతంలో పాత వాహన చట్టం ప్రకారం లైసెన్స్ లేకపోతే వంద రూపాయలు పెనాలటి వేసేవాళ్ళని ఇప్పుడు 1200 రూపాయలకు మార్చబడిందని అన్నారు. హెల్మెట్ లేకపోతే ఐదు వేల రూపాయలు జరిమానా ఇన్సూరెన్స్ లేకపోతే 2000 రూపాయలు జరిమానా మరలా రెండోసారి పట్టుబడితే 4000 రూపాయలు పొల్యూషన్ సర్టిఫికెట్ లేకపోతే 500 రూపా యలు జరిమాన విధిస్తారని తెలిపారు. అట్లాగే వాహనదారులు సీట్ బెల్ట్ ధరించాలని బుల్లెట్టు వాహన దారులు పెద్దవాహనదారులు సైలెన్సర్లను మార్చరాదని అన్నారు. ఇప్పటికే దాదాపు 1500 సైలెన్సర్లు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ సూచనలు మేరకు ధ్వంసం చేస్తామని తెలిపారు. రాత్రి సమయంలో కొందరు ఆకతాయి లు బైక్ రేస్ నిర్వహిస్తున్నారని వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. వాహనదారులు తప్పనిసరిగా ప్రభుత్వం ఇచ్చిన కొత్త రూల్స్ పాటించాలని లైసెన్స్ లేని వారు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని వారు తెలిపారు. పోలీసులు అడిగిన సమయంలో తప్పనిసరిగా కాగితాలన్నీ చూపించాలని ముగ్గురు వ్యక్తులు వాహనం నడిపితే వారిపై చట్టపైన చర్యలుతీసుకుంటామని తెలిపారు. కొత్తనివాహాల రూల్స్ కు ప్రజలు కూడా సహకరించాలని కోరారు.

# అన్ని వర్గాలకు అనుకూలమైన బడ్జెట్: బిజెపి

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్డిఏ కూటమి ప్రభుత్వంలో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా బిజెపి అధ్యక్షులు శెగ్గం శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక శాఖమంత్రి పయ్యావుల కేశవ్‌లు చాలా మంచి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని హర్షం వ్యక్తంచేశారు. ఈ బడ్జెట్ బడుగు బలహీన వర్గాలకు అనుకూలంగా ఉందన్నారు. మాజీ జిల్లా బిజెపి అధ్యక్షులు పివి కృష్ణారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయానికి పెద్దపీట వేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్యయాదవ్ మాట్లాడుతూ బడుగుబలహీనవర్గాలకు పెద్దపీట వేశారన్నారు. జిల్లా బిజెపి అధికారప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు మాట్లాడుతూ తాగునీటి ప్రాజెక్టులకు అధికమొత్తంలో కేటాయించడం పోలవరం ప్రాజెక్టుకు 6 వేల కోట్లకు పైగా కేటాయించడం మంచిపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి డి శివాజీయాదవ్, ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు దండు శ్రీనివాసరావు, ఎస్సీ మోర్చా రాష్ట్రనాయకులు మోజి, బిసి నాయకులు వీరభద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పుగుండూరులో ఘనంగా టైలర్స్‌డే వేడుకలు

**నాగులుప్పలపాడు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



మండలంలోని ఉప్పుగుండూరు గ్రామంలో టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం టైలర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత కుట్టుమిషన్ సృష్టికర్త విలియమ్స్ హోవే, టైలర్స్‌డే సృష్టికర్త కేఎం స్వామి చిత్రపటాలకు పూలమాలలు వేసినివాళులర్పించారు. అనంతరం టైలర్స్‌డే జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు అమరా నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ నాడు దర్జాగా బ్రతికిన దర్జీలు నేడు దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. అప్పట్లో విలియమ్స్ హోవే కుట్టు మిషన్ కనిపెట్టి ఎంతో మందికి జీవనోపాధి కల్పించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. అప్పటి నుండి టైలర్స్ సామాన్య మానవుడు దగ్గర నుండి ఉన్నత స్థాయి అధికారులకు, ప్రజా ప్రతినిధులకు చక్కగా బట్టలు తమ చేతి వృత్తితో అందంగా తీర్చిదిద్దుతున్నారన్నారు. తద్వారా వారు సమాజంలో హుందాగా గడిపారన్నారు. ప్రస్తుతం రెడీమెడ్ షాపులు కార్పొరేట్‌ల మాయాజాలంతో టైలర్స్‌కు పనులు తగ్గి జీవనోపాధి లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో చేదోడు పథకం ద్వారా వారి కుటుంబ ఆర్థికాభివృద్ధికి రూ.10వేలు అందజేశారని, ప్రస్తుతం ఆ పథకం ఆగిపోయిందని, ఇప్పటికైనా నూతనంగా వచ్చిన కూటమి ప్రభుత్వం పునరాలోచన చేసి ఆ పథకాన్ని మరలా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా నాయకులు వల్లూరి వెంకటరావు, రాచపూడి నరసింహారావు, శాలి వాహన సంఘం రాష్ట్ర మాజీ డైరక్టర్ పేరాల చెన్నకేశవులు, సామాజిక సేవా కార్యకర్త టి.శామ్యూల్, ఉప్పుగుండూరు వెంకటేశ్వర్లు, దావులూరి సుబ్బారావు, యిమ్మిశెట్టి రామస్వామి, శ్రీనివాసరావు, పెనిగండ్ల వెంకటేశ్వర్లు, అమరవాణి, భాస్కరరావు, అక్బర్, టైలర్లు పాల్గొన్నారు.

# ఘనంగా టైలర్స్‌డే వేడుక

**టంగుటూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన టంగుటూరులో టైలర్స్‌డే వేడుకలను శుక్రవారం యూనియన్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్లో జెండాను ఆవిష్కరించారు. కొండపి రోడ్డు ఫైర్ స్టేషన్ దగ్గర వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టైలర్లు పాల్గొని భవిష్యత్తు కార్యచరణ గురించి చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో టైలర్లు పాల్గొన్నారు.

# జమ్ములపాలెం జడ్పీహెచ్‌ఎస్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం

**టంగుటూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



జడ్పీహెచ్ఎస్ జమ్ములపాలెం హైస్కూల్ నందు ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు టి.అన్నపూర్ణ, వాసంతిలు ఏర్పాటు చేసినటువంటి సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రధానోపాధ్యాయులు కే.శ్రీనివాసరావు ప్రారంభించి నేటి భవిష్యత్తుకు సైన్స్ ఎంత అవసరమో తెలియజేశారు. నేటి నవీన అభివృద్ధికి భవిష్యత్తు యొక్క అభివృద్ధికి సైన్స్‌తోనే బంగారు బాటలు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీడీ తుల్లిబిల్లి అశోక్‌బాబు, రాబర్ట్స్, రమేష్, సరస్వతి, సుకన్య, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డి స్వామి క్యాలండర్ ఆవిష్కరణ

**ఒంగోలు టౌన్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



శివభక్త కుంటి మల్లారెడ్డి స్వామి క్యాలెండర్ ఆవిష్కరణ శివరాత్రి పర్వదినం నాడు శ్రీశైలంలోని రెడ్ల సత్రంలో జరిగింది. ఈ సందర్భంగా కుంటి మల్లారెడ్డి సేవా సంఘం జాతీయ అధ్యక్షులు కత్తి వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ శివాంశ సంభూతుడుగా, భక్త శిఖామణిగా వెలుగొందిన మల్లారెడ్డి స్వామి జనులకు ఆదర్శప్రాయులని, పరమేశ్వరుని కృపతో ప్రతి ఒక్కరు సంతోషంగా జీవిస్తూ సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా నుండి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిచెర్ల సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

# సంక్షేమ బడ్జెట్ కాదు..ఇది సంక్షోభ బడ్జెట్- డిసిసి అధ్యక్షుడు ఎద్దేవా

**ఒంగోలు టౌన్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వం తొలి బడ్జెట్ దగా కోరు, దివాలా కోరు బడ్జెట్ అని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సైదా ఎద్దేవా చేశారు. సంక్షేమ బడ్జెట్ కాదని అంకెలు చెబుతున్నాయని, సంక్షోభ బడ్జెట్‌తో జనాన్ని అవస్థల్లోకి నెడుతున్నారన్నారు. సూపర్‌సిక్స్ పథకానికి పంగనామం పెట్టి అప్పులతో రాజధాని నిర్మించాలని ఆశపడుతున్నారన్నారు. బడ్జెట్‌లో పేదలు, రైతులు, మహిళలు, నిరుద్యోగులకు ఊరట నిచ్చే అంశం లేదని, ఎన్నికల హామీలు గాలికి వదిలేసి స్వార్ధ రాజకీయాలు ప్రదర్శిస్తున్న అధికార పక్షానికి జనం బుద్ధిచెప్పడం ఖాయం అన్నారు.

# పశువులకు నేటి 1 నుండి 30వరకు గాలికుంటు టీకాలు

**పొన్నలూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పశువులు అన్నిటికి మార్చి 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఉచితంగా గాలికుంటు వ్యాధి టీకాలు వేయనున్నట్లు చౌటపాలెం పశువైద్యాధికారి డాక్టర్ జే.శివరామకృష్ణ తెలిపారు. గాలికుంటు వ్యాధి సోకిన పశువులలో పాల ఉత్పత్తి, పని సామర్థ్యం తగ్గుతుందని, చూడి పశువులు ఈసుకుపోవడం, పాలు తాగే దూడలలో మరణాలు సంభవిస్తాయని ఆయన అన్నారు. పశువులకు వ్యాధి సోకకుండా ముందు జాగ్రత్తగా గాలికుంటు టీకాలు వేయించుకోవాలని డాక్టర్ శివరామకృష్ణ తెలిపారు.

ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించకండి - డిఆర్‌ఓకు సిఐటియు వినతి

**ఒంగోలు టౌన్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



మున్సిపల్ కార్మికులను ప్రైవేట్ ఏజన్సీలకు అప్పగించవద్దని కోరుతూ ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పలువురు జిల్లా రెవిన్యూ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఆపా క్స్‌లో అధిక భాగం మున్సిపల్ కార్మికులు ఉన్నారని, ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగిసే ఉద్యోగ భద్రత కరువవుతుందని వాపోయారు. ప్రతి రోజు వేకువ జామున రోడ్లు శుభ్రం చేసి ప్రజారోగ్యం కాపాడుతున్న కార్మికుల పట్ల దయ చూపాలన్నారు. కోవిడ్ కాలంలో 200 మందిని వారియర్స్‌గా తీసుకున్నారని, ప్రాణాలకు తెగించి విధులు నిర్వర్తిస్తే కనీస వేతనం అమలు చేయలేదన్నారు. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సంఘ పక్షాన కోరుతున్నామన్నారు.

# ఏపీ బడ్జెట్‌పై అధికార విపక్ష నేతలు ఏమన్నారంటే..

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఏపీ అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై అధికార పక్ష నేతలు హర్షం వ్యక్తం చేస్తుండగా విపక్ష నేతలు మాత్రం విమర్శలు గుప్పిస్తున్నారు. శుక్రవారం అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ 2025-2026కు సంబంధించి పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టారు. రాష్ట్ర పునర్నిర్మాణం, అభివృద్ధి సంక్షేమానికి ఊతమిచ్చేలా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని మంత్రులు, ప్రజా ప్రతినిధులు తెలిపారు. తల్లికి వందనం, అన్న దాత సుఖీభవ పథకాలకు నిధులు కేటాయించడం హర్షనీయ మన్నారు. బీసీలకు బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యత ఇచ్చారని, చెప్పు కొచ్చారు. అయితే బడ్జెట్ అంతా అంకెల గారడీ, అంతా అరకొర నిధులుగా కేటాయించారంటూ విపక్ష నేతలు వ్యాఖ్యలు చేస్తున్నారు. పలు హామీలపై బడ్జెట్లో ప్రస్తావన లేదని ప్రతిపక్షాలు మండిపడు తున్నారు. బడ్జెట్‌పై ఎవ్వరెవ్వరూ ఎలా స్పందించారో ఇప్పుడు చూద్దాం.



## - బడ్జెట్ సంతృప్తికరంగా ఉంది: రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి



కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టి బడ్జెట్ సంతృప్తికరంగా ఉంది. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ రూపొందించాం. బడ్జెట్లో ఎస్సీ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసింది. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి, సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చింది. పేదల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందనడానికి ఈ బడ్జెటే నిదర్శనం.

## - ఇది ప్రజల ఆకాంక్ష బడ్జెట్ : ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి



కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పూర్తి స్థాయి బడ్జెట్ అద్భుం తంగా ఉంది. అభివృద్ధి, సంక్షేమంతో పాటు హామీ అమలుకు బడ్జెట్‌లో ప్రాధాన్యత లభించిందని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రవేశపెట్టిన 2025-26 పూర్తి స్థాయి బడ్జెట్ అన్ని వర్గాల ఆకాంక్షలను ప్రతిబింబిస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా 3.22 లక్షల కోట్లతో అభివృద్ధి, సంక్షేమం ఎజెండాగా బడ్జెట్ కేటాయింపులు కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలకు భారీ కేటాయింపులు చేయడం సంతోషించదగ్గ విషయం అన్నారు. వ్యవసాయ శాఖ బడ్జెట్ 48.340 కోట్లు కేటాయించడం ద్వారా ఇది రైతు పక్షపాత ప్రభుత్వం అని నిరూపించిందన్నారు. వ్యవసాయంపై ప్రధానంగా ఆధారపడిన ఒంగోలు జిల్లాలో లక్షలాది మంది రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా మార్చేలా జలవనరుల శాఖకు రూ.18.020 కోట్లు అధిక కేటాయిం పులు చేయడం హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు. బీసీల సంక్షేమానికి సబ్ ప్లాన్ ద్వారా బడ్జెట్‌లో రూ.23.260 కోట్లు కేటాయించడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు బాటలు వేశారని ఆయన తెలిపారు. ఆరోగ్య శాఖకు రూ.19.265 కోట్లు, పాఠశాల విద్యకు రూ.31.806 కోట్లు, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధికి 18.848 కోట్లు, పురపాలక శాఖ బడ్జెట్‌లో రూ.13.862 కోట్లుతో ప్రారంభించారని ఆయన అన్నారు. అభివృద్ధి ఫలాలు అందరికి అందేలా కేటాయింపులు చేయడం కూటమి ప్రభుత్వానికి సాధ్యమైందని మాగుంట కొనియాడారు.

## - ఆంధ్రప్రదేశ్ గతిని మార్చే అద్భుతమైన బడ్జెట్ : ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్



తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్‌లో అభివృద్ధి, సంక్షేమంతో పాటు మామీల అమలుకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు తెలిపారు. వ్యవసాయ రంగాన్ని ఆదుకుంటాం అన్న ఎన్నికల నినాదాన్ని బడ్జెట్ కేటాయింపుల ద్వారా ఆచరణలో అమలు చేసి చూపించారని ఆయన అన్నారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా మార్చేలా జలవనరుల శాఖకు అధిక కేటాయింపులు చేశారన్నారు. బీసీల సంక్షేమానికి సబ్ ప్లాన్‌తో పాటు ఎస్సీ,ఎస్టీ మైనార్టీ వర్గాల అభివృద్ధికి బాటలు వేశారని ఆయన ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌లో తొలిసారిగా తెలుగు భాషకు రాష్ట్ర ప్రభుత్వం రూ.10కోట్లు కేటాయించడంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును అభినందించారు. విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాలకు పెద్ద పీట వేస్తూనే మరో వైపు పేదలు, మధ్య తరగతి వర్గాల ప్రజల సంక్షేమానికి బాటలు వేసి అన్ని వర్గాలకు సమన్యాయం చేసిన బడ్జెట్ అని ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక, వ్యవసాయ శాఖ మంత్రులు పయ్యావుల కేశవ్‌లు, అచ్చెంనాయుడులను దామచర్ల అభినందించారు.

## - దిశ, పస లేని బడ్జెట్: వైసీపీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి



కూటమి ప్రభుత్వం తొలి బడ్జెట్ సంఖ్యామనం కేటాయింపులు శూన్యమంటూ వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. అంతా అంకెల గారడి అని, అబూత కల్పనగా చెప్పుకొచ్చారు. దశదిశ లేని పస లేని బడ్జెట్ ఇది అంటూ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రం గుల్ల, బడ్జెట్ అంతా డొల్లా అని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా ఎన్నికల వాగ్ధానాలను పూర్తిగా విస్మరించిందన్నారు. సూపర్ సిక్స్ పథకాలకు పంగనామాలు పెట్టారంటూ మండిపడ్డారు. ఇతర హామీలకు ఎగనామం పెట్టారని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టుకు ఎక్కువ నిధులు కేటాయించలేదని ఆయన పేర్కొన్నారు. సూపర్‌సిక్స్ పథకానికి ఎలాంటి కేటాయింపులు లేవు. అన్నదాత సుఖీభవ పథకానికి రూ.6300 కోట్లు కేటాయించడం అరకొర అని అన్నారు. తల్లికి వందనం పథకానికి నిధుల్లో కోత పెట్టారని అన్నారు. రూ.10లక్షలు ఉచిత రుణాలు చెప్పి ఒక రూపాయి కేటాయించకుండా డ్వాక్రా మహిళలను మోసం చేశారన్నారు. నిరుద్యోగ పథకం ఊసే లేదని, జాబ్ క్యాలెండర్ ప్రస్తావన లేదన్నారు. నిరుద్యోగ బృతి కింద నెలకు రూ.3వేలు ఇస్తామని చెప్పి బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా 50లక్షల నిరుద్యోగులను మోసం చేశారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులను వచించారని ఆయన పేర్కొన్నారు.

# ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురికాకుండా గట్టి నిఘాపెట్టాలి

- జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

**ఒంగోలు, ప్రభాతవార్త**






ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురి కాకుండా గట్టి నిఘా పెట్టాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. శుక్రవారం జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణతో కలిసి మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో డివిజన్ స్థాయి ప్రత్యేక రెవెన్యూ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురి కాకుండా చూడాలని స్పష్టం చేశారు. స్థానిక పరిస్థితులను, వీఆర్వోలు, సర్వేయర్లు నిరంతరం గమనిస్తూ ఉండాలని ఆదేశించారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను విడిపించి కబ్జాదారులపై క్రిమినల్ కేసులను నమోదు చేయాలని చెప్పారు. మీ కోసం రెవెన్యూ సదస్సుల అర్జీలను సకాలంలో సహేతుకంగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. రీ సర్వే పక్రియను రైతుల సమక్షంలోనే నిర్వహించాలని, నిబంధనల ప్రకారం ముందస్తుగా నోటీసులు జారీ చేయాలని చెప్పారు. సర్వే అనంతరం రైతుల నుంచి రసీదు తీసుకోవాలని చెప్పారు. రీసర్వే పురోగతిని ప్రతి రోజూ తాను సమీక్షిస్తానని కలెక్టర్ చెప్పారు. ఏమైనా అవకతవకలు ఉన్నట్లు గుర్తిస్తే బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని చెప్పారు. గ్రౌండ్ ట్రూతింగ్ సమయంలో తహశీల్దార్, సర్వేయర్, వీఆర్వో ఖచ్చితంగా క్షేత్ర స్థాయిలో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మ్యూటేషన్ పక్రియకు ఖచ్చితంగా నిబంధనలు పాటించాలని, ఆన్‌లైన్‌లో ఉన్న వ్యక్తులే ఫీల్డ్‌లోనూ ఉన్నారో లేదో సర్వేయర్లు ఖచ్చితంగా పరిశీలించాలని కలెక్టర్ చెప్పారు.ఆ వివరాలు సరిపోలేకపోతే తక్షణమే తహశీల్దారన దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. అటవీ భూముల సంరక్షణపై మరింత శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో డీఆర్వో బి.చిన్న ఓబులేషు, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, సర్వే శాఖ సహాయ సంచాలకులు గౌస్ భాష, హౌసింగ్ పీడీ శ్రీనివాసప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్లు సర్వేయర్లు, అధికారులు పాల్గొన్నారు.

# హర హర శంభో శంకర నామంతో రథోత్సవం

- రథోత్సవంలో పాల్గొన్న ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ దంపతులు

**కొత్తపట్నం, ఫిబ్రవరి 28. ప్రభాతవార్త**



మహాశివరాత్రి పురస్కరించుకుని మడనూరు గ్రామం నుండి రథోత్సవం అత్యంత వైభవంగా ఈతముక్కల కు చేరుకుంది. శుక్రవారం రాత్రి జరిగిన రథోత్సవం కార్యక్రమానికి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ దంపతులు ముఖ్య అతిథిగా పాల్గొని రథోత్సవాన్ని ప్రారంభించారు. కన్నెశ్వర స్వామి రామలింగేశ్వర స్వామి కోదండరామస్వామి జ్వాలాముఖి అమ్మవారు కు ప్రత్యేక పూజలు నిర్వహించి రథంలో ఊరేగించారు. రథోత్సవానికి ముందు ఆలయ ధర్మకర్త కొంపల్లి బుచ్చేశ్వరరావు కుమారులు చే ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథోత్సవం జరిగినంత సేపు కొబ్బరికాయలు గుమ్మడికాయ లను భక్తులు రథం వైపు విసురుతూ హర హర శంభో శంకర అంటూ నినాదాలు చేశారు. రథోత్సవానికి మండల చుట్టుపక్కల గ్రామాల నుండి అశేషంగా భక్తులు హాజరయ్యారు. విద్యుత్ శాఖ అధికారులు ముందు జాగ్రత్తగా రథోత్సవం జరిగినంత సేపు పవర్ సప్లై నిలుపుదల చేశారు. జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు ఒంగోలు డివిజన్ డిఎస్పి ఆర్ శ్రీనివాసరావు నేతత్వంలో 90 మంది పోలీసులు, స్పెషల్ పార్టీతో గట్టి బందోబస్తు నిర్వహించారు. రెండవ పట్టణ సీఐ ఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కొత్తపట్నం ఎస్సై సుధాకర్ రథోత్సవానికి ఎలాంటి లేకుండా ముందు జాగ్రత్తలు చేపట్టారు. శెంబు ప్రసాద్ రెడ్డి జాలిరెడ్డి మండల తహసిల్దార్ పి మధుసూదన్ రావు, ఈవో, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, ద్వారగోపల శ్రీనివాస్ రెడ్డి, గేనం సుబ్బారావు, రామచంద్ర గౌడ్, ఖాసిం, బలగాని వెంకటేశ్వర్లు, సింగరాయకొండ సిఐ హాజరత్తయ్య, ఆరుగురు ఎస్సైలు, 80 మంది పోలీసులు భారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆనందంగా జీవిస్తున్నారు - డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

**దర్శి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



దర్శి పట్టణంలో మహాశివుని రథోత్సవంలో శుక్రవారం దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, డాక్టర్ కడియాల లలిత్ సాగర్ దంపతులు రథాన్ని లాగి రథోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ దర్శి పట్టణంలో ఈ రథోత్సవ కార్యక్రమాల్లో నేను రథాన్ని లాగే భాగ్యం కలగడం నాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. దర్శి ప్రజల అభివృద్ధి దర్శి ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే లక్ష్యంగా నిరంతరం ప్రజల కోసం ప్రజల ఆకాంక్షల కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. దేవుడి కరుణ మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ప్రజల కోసం నిరంతరం పాడుతున్నాం. అందులో భాగంగానే దర్శి ప్రాంతంలో అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయడం సంక్షేమ పథకాలను రాజకీయాలకు అతీతంగా ప్రతి లబ్దిదారునికి అందించడం మౌలిక సదుపాయాలు కల్పించడం లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. రోడ్లు, డ్రైన్లు వంటి మౌలిక సదుపాయాలను ప్రతి గ్రామంలో దర్శి పట్టణంలో కల్పించడమే నా లక్ష్యంగా ముందుకు వెళ్తున్నానని దర్శిని అభివీద్ధి దర్శిగా తీర్చిదిద్దేందుకు విద్యా, వైద్యం, మంచినీటి వస్తువులను కల్పిస్తూ దర్శి ప్రాంతానికి ఒక సేవకురాలుగా పని చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను. డాక్టర్ లక్ష్మీతో పాటు మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, డీఎస్పీ బి.లక్ష్మీనారాయణ, సీఐ రామారావు, ఎస్సై మురళి, తహశీల్దార్ శ్రవణ్‌కుమార్, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, జనసేన నాయకులు వరికూటి నాగరాజు, మున్సిపల్ కమీషనర్ మహేష్, శివాలయం ఈవో, శివాలయం చైర్మన్ నారపుశెట్టి శివ, నియోజకవర్గంలోని అశేష ప్రజానీకం పాల్గొన్నారు.



# రీ సర్వేను పరిశీలించిన జెసి జైన్

**కొరిశపాడు , ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



మండలంలోని దైవాలరావూరు గ్రామంలో జరుగుతున్న రీ సర్వేను బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ , చీరాల ఆర్డిఒ తూమాటి చంద్రశేఖర్ నాయుడు, తహశీల్దార్ జివి సుబ్బారెడ్డితో కలిసి పరిశీలించారు. గ్రామానికి వచ్చి ఆయన రీ సర్వే జరుగుతున్న భూముల వద్దకు వచ్చి సర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు. అక్కడున్న రైతులను మీకు మీ భూములు సర్వే జరుపుతున్నామని ఎన్ని రోజుల క్రితం తెలియజేశారు. అనగా నాలుగు రోజుల క్రితమే తమకు తెలియజేసి నోటీసులు కూడ అందజేశారని రైతులు తెలిపారు. ఆ నోటీసులు మీ దగ్గర వున్నాయా అని అడిగి రైతుల నుంచి నోటీసులను తీసుకొని వాటిపై వున్న తేదిలనుపరిశీలించి, సంతృప్తి చెందారు. సర్వే బృందం మీ భూముల ఖచ్చితమైన కొలతలు తీశారా, అని ప్రశ్నించగా ఇప్పటివరకు సర్వే చేసిన భూముల కొలతలు తమకు సంతృప్తికరంగా వున్నాయని జెసికి తెలిపారు. గ్రామంలోని కొందరు రైతులు తమ గ్రామంలోని గుడి 25 సెంట్లు విస్తీర్ణంలో వుండగా అది 27ఎకరాలు విస్తీర్ణంలో తప్పుగా ఎండోమెంటు శాఖ భూములుగా నమోదుయ్యా అన్నారు. అలా కొందరి భూములను ఎండోమెంటు భూములుగా ఉండటంతో పలు ఇబ్బందులు పాలవుతున్నామని తెలిపారు. అలాగే గ్రామ చెరువు సర్వే నంబరు 30/1లో వుండగా సర్వే నంబరు 20లో మొత్తం విస్తీర్ణం బ్లాక్ లిస్టులో పెట్టారన్నారు. ఆ సర్వే నెంబర్లును రైతులు కూడ కొన్ని ఇబ్బందులు పడుతున్నారని జెసి దృష్టికి తేగా, ఈ రెండు సమస్యలపై తగు విచారణ జరిపి తనకు నివేదిక ఇవ్వలని ఆర్డిఒను, తహశీల్దార్ని ఆదేశించారు. భూములను భూములను రైతుల సమక్షంలో ఖచ్చితమైన కొలతలు తీసి, విస్తీర్ణం వారికి తెలియజేయాలని, ఎలాంటి తప్పులు జరగకుండా, విస్తీర్ణాన్ని నమోదు చేయాలని అన్నారు. సరే వ్ చేస్తున్న సిబ్బందికి జెసి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ మహేష్బాబు, డిటి రవికాంత్, విఆర్ఒలు లక్ష్మీనరసింహానారాయణ, సచివాలయ సర్వేయర్లు భాను ప్రకాష్ తదితరులు వున్నారు.

# ఉత్తమ గ్రంధపాలకునికి ఘనంగా వీడ్కోలు

**- ఉద్యోగ విరమణ సభలో పలు సంఘాల వారిచే సత్కారం**

**అద్దంకి , ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**





అద్దంకి శాఖా గ్రంధాలయ పాలకుడు సుగుణరావు ఉద్యోగ విరమణ శుక్రవారం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సుగుణ రావు ఉద్యోగ విరమణ, సందర్భంగా అద్దంకి పట్టణంలోని పలు సాహితీ సంస్కృతి సంస్థల ప్రతినిధులు, గ్రంధపాలకుని బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, అద్దంకి పట్టణ ప్రముఖులు, పౌరులు పాల్గొన్ని సుగుణరావును ఘనంగా సత్కరించారు. 31 సంవత్సరాలు గ్రంధాలయ శాఖలో గ్రంధపాలకునిగా పనిచేసి, ఉత్తమ గ్రంధపాలకునిగా ప్రభుత్వంచే అనేక సందర్భాలలలో ప్రశంసించబడిన సుగుణరావు సేవలను పలువురు వక్తలు కొనియాడారు. శాఖాపరంగా అద్దంకి గ్రంధాలయానికి ప్రత్యేక గుర్తింపు తేవడంలోను, పాఠకులకు సేవలు అందించడంలోను, ఆ శాఖనుండి వచ్చే మార్గదర్శకాలను, సూచనలను, అమలు చేయడంలో కూడ, సుగుణరావు ముందున్నారని ఆయనను కొనియాడారు. అద్దంకిలో చిన్న గదిలో వున్న గ్రంధాలయాన్ని రీడర్స్కు అనువుగా మార్చి అనేక కొత్త పుస్తకాలను, అటు దోనర్ల్ద్వారా, ప్రభుత్వ ద్వారా సమకూర్చడంలో సుగుణావు విశేష కృషి చేశారు. ఈ సందర్భంగా స్థానిక రహదారుల బంగ్లాలో ఏర్పాటు చేసిన అభినందన సభకు అధిక సంఖ్యలో ప్రజలు హజరు అయ్యారు. సుగుణరావును ఆయన సతీమణిని అద్దంకి పట్టణ ప్రముఖులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, దుశాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జయ ప్రకాష్ రెడ్డి పాల్గొనగా, గాడేపల్లి దివాకర్ దత్తు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మన్నం త్రిమూర్తులు, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, రిటైర్డు జెసి పేరయ్య, తాళ్ళూరి బాబురావు, దేవపాలన, కాసు అదిలక్ష్మి, వసుంధరా దేవి, సుబ్బారెడ్డి, సురేంద్రరెడ్డి, శేషిరెడ్డి, జోసఫ్, చిన్న సుబ్బారావు, అనిల్ కుమార్ సూరితోపాటు మోటార్ వర్కర్స్ యూనియన్ సభ్యులు, బంధుమిత్రలు పాల్గొన్నారు.

# కోట అంజమ్మ ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చింది

**- రిటైర్డు వీడ్కోలు సభలో ఘన సత్కారం**


**అద్దంకి , ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



ఎన్టిఆర్ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక ఎలిమెంటరీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా కోట అంజమ్మ అందించిన సేవలు ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చాయని పలువురు వక్తలు కొనియాడారు. శుక్రవారం పాఠశాలలో అంజమ్మ ఉద్యోగ విరమణ సందర్భంగా ప్రత్యేక సభను ఏర్పాటు చేశారు. 30 సంవత్సరాల పాటు, ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగి ఎందరో విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దడంలో ఆమె కృషి అభినందనీయమని, ఎంఇఒ సుధాకరరావు అన్నారు. ఈ సందర్భంగా కోట అంజమ్మ, దంపతులను పాఠశాల సిబ్బంది, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, పలువురు ఉపాధ్యాయులు,ఎన్టిఆర్ కాలనీ వాసులు దుశాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఫణీంద్రకుమార్, బివి కృష్ణారెడ్డి, నర్సేశ్వరరావు, కరి రామయ్య, బాబురావు, పాఠశాల ఉపాధ్యాయునిలు శైలజ, జీవనజ్యోతి, సీతాదేవి, రోజారాణి, రేణుకాదేవి, సువర్ణ, రోటరీ ప్రముఖులు ఈఊటూరి రామకోటేశ్వరరావు, పువ్వాడ రామకోటేశ్వరరావు, చిన్ని మురళి కృష్ణ, మలాది శ్రీనివాసరావు, చందూరి మురళీ కృష్ణారావు, నరసింహారావు, స్థానిక కౌన్సిలర్ గుంజి కోటేశ్వరరావు, గోవిందు,నల్లా శ్రీలక్ష్మి, శివకుమారి, భువనేశ్వరి, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి నిమ్మరాజు నాగేశ్వరరావు వ్యాఖ్యతగా వ్యవహరించారు.

## ప్రతి రైతు గుర్తింపు కార్డు పొందాలి - జిల్లా వ్యవసాయాధికారి

**జె.పంగులూరు , ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



ప్రతి రైతు ప్రత్యేక గుర్తింపు కార్డు పొందేందుకు రిజిస్ట్రేషన్ తప్పని సరిగా చేయించు కోవాలని జిల్లా వ్యవసాయాధికారి రామకృష్ణ సూచించారు.శుక్రవారంమండలంలోని ముప్పవరం గ్రామ రైతు సేవా కేంద్రంలో రైతుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను జిల్లా వ్యవసాయాధికారి పరిశీలించారు . కేంద్ర ప్రభుత్వ పథకాలు రైతులు పొందాలంటే రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని ఆధార్ కార్డు తమ ఫోన్ లింకు చేసుకోవాలని, మార్చి 3వ తేదీలోపు రైతు సేవా కే ంద్రాలలో ఈ రిజిస్ట్రేషన్ పక్రియను రైతులు పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు. ఆయన వెంట ఏవో శ్రీనివాసరావు, ఎ.ఇ. డి.సుబ్బారెడ్డి, దిల్లా, తదితరుల వున్నారు.

# నేటి విద్యార్థులు సివి రామన్ను ఆదర్శంగా తీసుకోవాలి

**మార్కాపురం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



నేటి విద్యార్థులు భౌతిక శాస్త్రవేత్త సివి రామన్ను ఆదర్శంగా తీసుకోవాలని ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ మీర్జా షంషేర్ అలీబేగ్ అన్నారు. శుక్రవారం నోబెల్ బహుమతి గ్రహీతభౌతిక శాస్త్రవేత్త సివి రామన్ ఎఫెక్ట్ డే పురస్కరించుకొని సైన్స్ డేలో కళాశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ షంషేర్ అలీబేగ్ మాట్లాడుతూ భౌతిక శాస్త్రంలో ఆయన చేసిన పరిశోధనలు, విజయాలు చిరకాలం చిరస్మాయిగా నిలిచిపోయాయని అన్నారు. ప్రస్తుత సాంకేతిక యుగంలో విద్యార్థులు ఎన్నో పరిశోధనలు నిర్వహించి సివి రామన్ బాటలో నడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మసూద్ బేగ్, ప్రిన్సిపాల్ శ్రీధర్రెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# రీ సర్వే మరింత వేగవంతం కావాలి

**బల్లికురవ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



మండలంలోని గుంటుపల్లి రెవెన్యూ పరిధిలో జరుగుతున్న భూముల రీ సర్వే మరింత వేగవంతం కావాలని తహశీల్దార్ రవి నాయక్ అన్నారు. శుక్రవారం ఆయన భూముల రీ సర్వేను పరిశీలించారు. అనంతరం స్థానిక పంచాయతీ కార్యాలయంలో రీ సర్వే చేసే సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ప్రవర్ష, సర్వేయర్ చంద్ర, నారాయణరెడ్డి, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

# జగన్రెడ్డి దోపిడితో డిస్కంలపై రూ.50 వేల కోట్ల అప్పు

**- విద్యాశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**బల్లికురవ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్లో గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించడం ద్వారా డిస్కంలపై అప్పుల భారాన్ని తగ్గిస్తున్నట్లు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. డిస్కంలను బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై కేంద్ర ఇంధన శాఖ మహారాష్ట్రలోని ముంబై వేదికగా నిర్వహించి కీలక సమావేశంలో శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం వర్చువల్గా పాల్గొన్నారు. కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద ఎస్సో నాయక్, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్లతో పాటు మరో నాలుగు రాష్ట్రాల విద్యుత్ శాఖ మంత్రులు ఈ సమావేశానికి హాజరై ఆయా రాష్ట్రాల్లో డిస్కంల ఆర్థిక పరిస్థితులపై చర్చించారు. బకాయిల కారనంగా అప్పుల ఊబిలో కూరుకుపోయిన డిస్కంలను ఏ విధంగా లాభాల బాట పట్టించి ముందుకెళ్లాలనే అంశాలపై మంత్రులు సమాలోచనలు జరిపారు. అదనపు నష్టాలు, ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు డిస్కంల నుంచి రావాల్సిన, ఇతర మొండి బకాయిల వసూళ్లపై కూడా ముఖ్యంగా దృష్టి సారించాలని మంత్రులు తీర్మానించారు. ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో డిస్కంలు ఆర్థికంగా బలపడుతున్నట్లు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. కేంద్ర ప్రాయోజిత పథకాలైన పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ లాంటి పథకాలను ఏపీ సమర్థవంతంగా వినియోగించుకొంటుందని స్పష్టం చేశారు. ఈ కారణంగా రాష్ట్రంలో డిస్కంలపై భారం తగ్గుతుందని మంత్రి గొట్టిపాటి కేంద్రానికి వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచనలతో రాష్ట్రంలో పెద్ద ఎత్తున గ్రీన్ ఎనర్జీ ప్రోత్సహిసూత్తున్నట్లు స్పష్టం చేశారు. దీంతో విద్యుత్ కొనుగోళ్లుగతంలో పోల్చితే గణనీయంగా తగ్గినట్లు చెప్పారు. అంతే కాకుండా గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించి రైతులకు, విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ను అందిస్తామని తెలిపారు. అలాగే బ్యాటరీ స్టోరేజ్ కెపాసిటీని గతంలో అడిగినట్లుగా వెయ్యి నుంచి రెండు వేల మెగావాట్లకు పెంచాలని కోరారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్కు కేంద్రం ఇసూత్తున్న గ్రాంట్ను పెంచాలని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు కేవలం లక్ష పెంపు సెట్లను మంజూరు చేసిన విషయాన్ని కేంద్ర సహాయ మంత్రి దృష్టికి తీసుకెళ్లిన మంత్రి గొట్టిపాటి. వీటి సంఖ్యను నాలుగున్నర లక్షలకు పెంచాలని కోరారు. కొత్తగా ఏర్పడి, జగన్రెడ్డి చేతిలో దోపిడికి గురైన ఈ రాష్ట్రానికి ఖచ్చితంగా కేంద్ర మద్దతు అవసరమని చెప్పారు. గడిచిన ఐదేళ్లల దోపిడి తప్ప విద్యుత్ వ్యవస్థపై కానీ సంస్కరణలపై కాని జగన్ అండ్ కో దృష్టి పెట్టలేదని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కేంద్రానికి తెలిపారు. టీడీపీ ప్రభుత్వం దిగిపోయే నాటికి రూ.17వేల కోట్లు అప్పు ఉంటే.. గడిచిన ఐదేళ్లలో డిస్కంల అప్పుల మరో రూ.50వేల కోట్లు పెరిగి మొత్తంగా రూ.67 వేల కోట్లకు చేరినట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. దీంతో డిస్కంలు ఆర్థికంగా సర్వనాశనం అయినట్లు కేంద్రానికి వివరించారు. జగన్ ప్రభుత్వంలో డిస్కంలకు రావాల్సిన సబ్సిడీలను సకాలంలో చెల్లించలేదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత డిస్కంలు రూ.11,352 కోట్లు చెల్లించి పునర్జీవం పోసినట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఒక్క అవకాశాన్ని కూడా వినియోగించుకోలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలకు సర్వం సిద్ధం

**బల్లికురవ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



నేటి నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు స్థానిక జూనియర్ కళాశాల చీఫ్ రవీంద్ర తెలియజేశారు. శుక్రవారం కళాశాల సిబ్బందితో ఆయన ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. తొలిసారిగా ప్రభుత్వ కళాశాలకు పరీక్ష కేంద్రం మంజూరు కావడంతో పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు సిబ్బందితో కలిసి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. మొత్తం 135 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, ఇందు కోసం ఐదు రూములను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు.

# ఆలోచనలు అవిష్కృతం కావాలి

**- విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలి**

**మార్కాపురం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలుగు చూసేలా ఆలోచనలు అవిష్కృతం కావాలని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మునగాల చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వేదికగా శుక్రవారం జరిగిన జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమం లో ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. మొట్టమొదటి భారతీయ నోబెల్ బహుమతి గ్రహీత సర్ సివి రామన్ రామన్ ఎఫెక్ట్ కనుగొనిన దినోత్సవం సైన్స్డే గా నిర్వహించుకోవడం విశేషం అని అన్నారు. ప్రతి ఒక్కరిలో వారికి తెలియని ఏదో ఒక ప్రతిభ ఉంటుందని ఆ ప్రతిభను గుర్తించి వెలికి తీసినప్పుడు ఆ వ్యక్తిలోనే ప్రతిభ ఆవిష్కృతమవుతుందని అన్నారు. సైన్స్ఎక్స్పో కార్యక్రమంలో విద్యార్థులు వారి మేధాశక్తికి పదులు పెట్టి ప్రదర్శించిన ప్రాజెక్టులు ఆలోచింపచేసేలా ఉన్నాయని, గుర్తించి ప్రోత్సాహం అందిస్తే భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదుగుతారని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పిల్లలను ప్రోత్సహించి వెన్ను తట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్స్పో కార్యక్రమంలో విద్యార్థులను పరిశీలించిన పలు ప్రాజెక్టులను సహా విద్యార్థులు ఎంతో ఆసక్తిగా తిలకించారు. ఆలోచింపచేసిన ప్రాజెక్టులకు న్యాయ నిర్ణేతలు బహుమతులనుఅందజేశారు. ఈ కార్యక్రమంలోసైన్స్ విభాగపు ఉపాధ్యాయులు ఎస్. భాస్కర్రెడ్డి ,ఎం. మల్లిఖార్జున, ఏ. శివకృష్ణ, డి. ఎలిజిబెత్రాణి, టి. రామకీష్ణ, పి. వెంకటేశ్వర్లు, డి. రామారావు, పి. అల్లూరయ్య, ప్రభాకర్రెడ్డి, ఎన్. వెంకటేశ్వర్లు, బి. రత్నరాజు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టీ నేతలతో సమావేశమైన పానెం

**అద్దంకి , ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి పానెం చిన్న హనిమిరెడ్డి శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ నేతలతో సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు నేతలు కలిసారు. వారిలో జ్యోతి హనుమంతరావు, కాకాని రాధకృష్ణమూర్తి, వడ్డవల్లి ఆంజనేయులు, ఈదా శ్రీనివాసరెడ్డి, రఘురామగుప్తా, కౌన్సిలర్ బాలు, రాజ్కుమార్, ఉడత్తు సురేష్, సాంబిరెడ్డి, తదితరులు వున్నారు.

# మహిళలకు క్యాన్సర్పై అవగాహన

**సింగరాయకొండ, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త**



మహిళలకు వచ్చే రొమ్ము, గర్భశయం, జననేంద్రియా లపై వచ్చే క్యాన్సర్లపై అవగాహన పెంచుకోవడం ద్వారా ఆరోగ్యం కాపాడుకోవచ్చునని డీపీఎం జిల్లా ప్రోగ్రాం మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ టీ.వాణిశ్రీ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్ గర్భాశయ క్యాన్సర్ మీద ప్రజలకు అవగాహన కలిగించి పరీక్షలు చేయవలెనని అన్నారు. ఆకస్మికంగా బరువు తగ్గటం చంకలలో వాపు లేదా గడ్డలు ఉండటంఅసాధారణ రక్తస్రావము వంటి సమస్యలు ఉంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించవలెనని కోరారు. రక్తపోటు మధుమేహం ఉన్న వారి సమాచారం కూడా సేకరించాలని సూచించినారు ధూమపానంచేయటం పొగాకు ఉత్పత్తులు నమలటం వంటివిచేయుట ద్వారా భవిష్యత్తు లో క్యాన్సర్ బారిన పడే ప్రమాదం ఉందని సూచించినారు. ఈ కార్యక్రమలో డాక్టర్ ధీరేంద్ర కుమార్, హెల్త్ ఆఫీసర్ మోహన్రావు, ఆరోగ్యపర్యవేక్షకులు సయ్యద్మసూద్ అలీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెలుగొండ ప్రాజక్టుపై మాట్లాడే అర్హత వైసిపికి లేదు

**- గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి**

**గిద్దలూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



వెలుగొండ ప్రాజెక్టుపై మాట్లాడే అర్హత వైసిపి నాయకులకు లేదని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్రెడ్డి వైసిపి నేతల తీరును ఖండించారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఏపి ప్రజల్లో కాంతులను నింపితే, వైసిపి నాయకులు ఓర్వలేక విషం చిమ్ముతున్నా రన్నారు. వెలుగొండ ప్రాజెక్టు అభివృద్ధికి పునాదులు వేసింది తెలుగుదేశం ప్రభుత్వమే అని అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయకుండానే, ఒక బిందె నీళ్ళు తేకుండానే జాతికి అంకితం చేసిన ఘనత వైసిపి పాలకులదే అన్నారు. ఎన్నికల కంటే ముందే వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తామని ప్రజలకు అబద్ధపు హామీలిచ్చిన జగన్రెడ్డి ఎందుకు పూర్తి చేయలేకపోయారో సమాధానం చెప్పాలన్నారు. తమది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి వెలుగొండ జలాలను రైతాంగానికి అందించేందుకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

# ప్రసన్నాంజనేయస్వామికి లక్ష తమలపాకుల పూజ

**అద్దంకి , ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



బాపట్ల జిల్లా అద్దంకి మండలం సింగరకొండ క్షేత్రములో కొలువైవున్న శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారికి శుక్రవారం లక్ష తమలపాకుల పూజ అత్యంత వైభవోపేతంగా జరిగింది. ప్రాతఃకాల సుప్రభాతం గోపూజ బిందెతీర్థం అనంతరం స్వామి వారికి అభిషేక కార్యక్రమం అలంకరణ తదుపరి వేదపండితులు అర్చకులు, ఉభయదాతలు వేదస్వస్తి మంగళవాయిద్యములతో ఆలయ ప్రదక్షిణ వినాయక స్వామి వారికి సుబ్రమణ్య స్వామి వారికి జీవధ్వజ ఉష్ణవాహనానికి, నారికేళఫల సమర్పణ తదుపరి గణపతి పూజ ఋత్విక్వరుణ తదనంతరం 11 ఆవృత్తములుగా దేవస్థానం వేదపండితులు అర్చకులు, లక్షతమలపాకుల పూజా కార్యక్రమము నిర్వహించారు. తదనంతరం స్వామివారికి మహానివేదన, పంచహారతులు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయదాతలుగా గుంటూరు వాస్తవ్యులు న్యూమార్నింగ్ స్టార్ ట్రావెల్స్ అధినేత పొనకాల శ్రీనివాసరావు యశోద దంపతులు వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు. పూజ అనంతరం దేవస్థానం వేదపండితులు, అర్చకులు, ఉభయదాతులు, భక్తులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మార్గశిర పౌర్ణమి కావడంతో భక్తులు, అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు.

## పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్రెడ్డి దంపతులకు ఘన సత్కారం

**సంతనూతలపాడు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన పదవీ విరమణ అభినందన సభలో మండలంలోని గురవారెడ్డిపాలెం పంచాయతీ కార్యదర్శి జెట్టి శ్రీనివాస్రెడ్డి, అడ్వకేట్ అనురాధ దంపతులను సంతనూతలపాడు ఎంపీడీఓ డి.సురేష్బాబు, మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, ఎంపీపీ బుడంగుంట విజయ, జడ్పీటీసీ దుంపా రమణమ్మ, మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు ఎన్.ప్రతాప్ కుమార్ తదితరులు సత్కరించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ డి.సురేష్బాబు అధ్యక్షత వహించారు. 35సంవత్సరాల పాటు శ్రీనివాస్రెడ్డి కార్యదర్శిగా పని చేశారు. సంతనూతలపాడు మండలంలో పి-4 సర్వేను కార్యదర్శిశ్రీనివాస్రెడ్డి నూరు శాతం మేరకు పూర్తి చేశారని ఈ సందర్భంగా ఎంపీడీఓ సురేష్బాబు తన ప్రసంగంలో అభినందించారు. కార్యదర్శి శ్రీనివాస్రెడ్డి సేవలను ఎంపీపీ విజయ, జడ్పీటీసీ రమణమ్మ, టీడీపీ మండల అధ్యక్షులు హరిబాబు, ఈవోఆర్డీ ఎం.రమణమ్మ, పంచాయతీ కార్యదర్శులు తమతమ ప్రసంగాల్లో అభినందించారు. మొదట గురవారెడ్డిపాలెం పంచాయతీ కార్యాలయంలో జరిగిన అభినందన కార్యక్రమంలో సర్పంచ్ మారెడ్డి విజయలక్ష్మి, పవన్ కుమార్రెడ్డి, పంచాయతీ సిబ్బంది పదవీ విరమణ అవుతున్న కార్యదర్శి శ్రీనివాస్రెడ్డిని ఘనంగా సత్కరించారు. సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన అభినందన కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో ఈదర విజయలోక్మ, టీడీపీ నాయకులు బొడ్డపాటి చంద్రశేఖర్, మండల అభివృద్ధి నాయకులు బుడంగుంట నాగేశ్వరరావు, మండలంలోని గ్రామాల సచివాలయాల కార్యదర్శులు, మండల పరిషత్, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని మండల సచివాలయాల కార్యదర్శుల సంఘం అధ్యక్షులు ఎన్.ప్రతాప్ కుమార్, కార్యదర్శులు పర్యవేక్షించారు.

# హెచ్ఎం రామాంజనేయులుకు ఘన సన్మానం

**సంతనూతలపాడు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



సంతనూతలపాడు అంబేద్కర్ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం జరిగిన పదవీ విరమణ అభినందన కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం చుంచు రామాంజనేయులను ప్రముఖ పారిశ్రామికవేత్త, జిల్లా కాకతీయ(కమ్మ) సేవా సమితి అధ్యక్షులు, జిల్లా సూర్య దివ్యాంగుల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మండవ మురళీకృష్ణ, సంతనూతలపాడు సర్పంచ్ దర్శి నాగమణి, మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు తదితరులు సత్కరించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయురాలు టి.విద్యాశ్రీ అధ్యక్షత వహించారు. 37 సంవత్సరాలు పాటు రామాంజనేయులు ఉపాధ్యాయ రంగంలో సేవలందించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిప్యూటీ డీఈఓ ఏ.చంద్రమౌళేశ్వర్, ఎంఈఓ డి.వెంకారెడ్డి, సంతనూతలపాడు హైస్కూల్ హెచ్ఎం ఎం.ప్రమోద, ట్రస్టు అడ్వైజర్ మండవ సుబ్బారావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామికవేత్త శిద్దా, అంతర్జాతీయ అధ్యక్షులు

**రామకృష్ణలను సత్కరించిన వాసవి క్లబ్ ప్రతినిధులు**

**సంతనూతలపాడు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



వేటపాలెంలో శుక్రవారం జరిగిన వాసవి క్లబ్-205ఏ జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన వాసవి క్లబ్స్ అంతర్జాతీయ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ ఉపాధ్యక్షులు శిద్దా సూర్య ప్రకాష్రావులను సంతనూతలపాడు వాసవి క్లబ్ అధ్యక్షులు వేమూరి నాగేంద్ర ప్రసాదరావు, వాసవి మహిళా క్లబ్ అధ్యక్షురాలు చలువాది చంద్రావతి తదితరులు సత్కరించారు. వారిని మర్యాదపూర్వకంగా కలిసి వీరు సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సెక్రటరీ వేమూరి ఆంజనేయులు, కోశాదికారి పామిడి సుధాకర్, వాసవి మహిళా క్లబ్ సెక్రటరీ శిఘాకొల్లి విజయలక్ష్మి, కోశాధికారి జి.శ్రీలక్ష్మి, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు జి.బద్రీ నారాయణ, వాసవి మహిళా క్లబ్ మాజీ అధ్యక్షురాలు జి.పద్మజ, జి.సులోచన, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి

**- ప్లాస్టిక్ వినియోగంపై వచ్చే అనర్థాలపై అవగాహన**

**- ఒంగోలు డిఎస్పి ఆర్ శ్రీనివాసరావు**

**సింగరాయకొండ,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త**



ప్రతిఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగ స్వాములై, ప్లాస్టిక్ వినియోగంపై వచ్చే అనర్థాలపై అవగాహన కల్పించాలని ఒంగోలు డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. శుక్రవారం నేషనల్ సైన్స్ డే సందర్భంగా స్థానిక స్మార్ట్ జెన్ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలుపై అవగాహన కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలుడీఎస్పీ R.శ్రీనివాసరావు మాట్లాడుతూ, పరిసరాల పరిశుభ్రతను కాపాడుకోవడానికి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం చాలా అవసరమని సూచించారు. ప్లాస్టిక్ బ్యాగులను నిషేధించడంతో పాటు, పర్యావరణ హితమైన జ్యూట్ బ్యాగులను ప్రోత్సహిస్తున్న స్మార్ట్ జెన్ గ్లోబల్ స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. అలాగే, విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ప్లాస్టిక్ వినియోగం తగ్గించేందుకు అవగాహన కల్పించాలని, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయవద్దని, సైబర్ క్రైమ్ ముప్పుపై కుటుంబ సభ్యులకు తెలియజేయాలని సూచించారు.. స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ గీతారాణి మాట్లాడుతూ, స్మార్ట్ జెన్ గ్లోబల్ స్కూల్ను ప్లాస్టిక్ రహిత జోన్గా మార్చడంతో పాటు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు జ్యూట్ బ్యాగులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ బ్యాగులను స్థానిక బ్యాంకులు, ప్రైవేట్, ప్రభుత్వ కార్యాలయాలలోని సిబ్బందికి పంపిణీచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్.ఐ బి.మహేంద్ర, సీఐ.సి.హెచ్ హాజరత్తయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## ప్రపంచ వైజ్ఞానిక రంగంలో భారత కీర్తి కిరీటి సివి రామన్

**- మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్**

**మార్కాపురం రూరల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**




పట్టణంలోని జార్జ్ ఇంజనీరింగ్ కళాశాలల్లో శుక్రవారం జాతీయ విజ్ఞాన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కళాశాల సాంకేతిక సలహాదారులు, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్ను కనిపెట్టిన చంద్రశేఖర వెంకట రామన్ 2028 ఫిబ్రవరి 28న తన పరిశోధన ఫలితాన్ని ధృవీకరించిన సందర్భంగా ఫిబ్రవరి 28న జాతీయ విజ్ఞాన దినోత్సవం జరుపుకుంటామని గుర్తు చేశారు. రామన్ ఎఫెక్ట్ అనే అంశంపై నేచర్ పత్రికలో సివి రామన్ ప్రచురించిన వ్యాసాలను చూసి ప్రపంచం ఆశ్చర్యపడింది అన్నారు. యువత సైన్ స్పై దృష్టిసారించి పట్టు సాధించాలని, వివిధ రంగాలలో యువత రాణించాలని తెలిపారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ క్విజ్ నందు విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిన్ ఆఫ్ అకాడమిక్ డాక్టర్ మస్తానయ్య, ఎన్ఎస్ఎస్ పిడి కె సురేష్ కుమార్, ఫిజిక్స్ విభాగాధిపతి కె డేనియల్, ప్రొఫెసర్స్ పి సాదునాయక్,, వైవి సత్యనారాయణ, రమాదేవీ, కె విజయబాబు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లకు సంబంధించి ప్రభుత్వం కీలక మార్పులు

**దొనకొండ,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త**

ఏపీలో వృద్ధులకు, దివ్యాంగులకు, ఇతర వర్గాలకు పంపిణీ చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లకు సంబంధించి ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. మార్చి నెలకు గాను ఇచ్చే పెన్షన్లలో ఈ మార్పులు వర్తింపచేయనున్నారు.పెన్షనర్ల సౌలభ్యం కోసం ప్రభుత్వం ఈ మార్పులు చేస్తున్నట్లు సెర్ప్ సీఈవో వాకాటి కరుణ తెలిపారు. ఇందులో టైమింగ్స్ మార్పు సహ పలు అంశాలున్నాయి.పెన్షన్ల పంపిణీలో నాణ్యత, పెన్షన్ దారుల సంతృప్తి మెరుగుపర్చేందుకు పెన్షన్ల పంపిణీ యాప్ లో పలు మార్పులు చేస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఇందులో భాగంగా చిత్తూరు, కర్నూలు జిల్లాల్లో పెన్షన్ పంపణీ యాప్ లో 20 సెకన్ల ఆడియో పెట్టినట్లు తెలిపింది. పెన్షన్ ఇచ్చే ముందు లబ్దిదారులకు సీఎం చంద్రబాబు సందేశంతో కూడిన ఈ ఆడియో వినిపించాలని ఆదేశించింది. అలాగే వృద్ధ పెన్షన్ దారులకు పెన్షన్ ఇచ్చేందుకు వెళ్లినప్పుడు నమస్కారాలు తెలియజేయాలని తెలిపింది.అలాగే పెన్షన్ దారుల ఇంటికి 300 దూరంలో పెన్షన్ పంపిణీ జరిగితే దానికి గల కారణాన్ని మొబైల్ యాప్‌లోనే నోట్ చేసేలా ఆదేశాలు ఇచ్చారు. అలాగే పెన్షన్ దారుల సౌలభ్యం కోసం ఉదయం 6 గంటలకు బదులుగా 7 గంటలకు పెన్షన్లు పంపిణీ చేయాలని అధికారుల్ని ఆదేశించారు. అధికారులు ఈ ఆదేశాలను కచ్చితంగా పాటించడం ద్వారా పెన్షన్ దారులకు సంతృప్తికరంగా వాటిని పంపిణీ చేయాలని సెర్ప్ సీఈవో కరుణ ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, అన్ని సచివాలయాలు, ఇతర అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు.రాష్ట్రంలో పెన్షన్ల వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్న ప్రభుత్వం ఎప్పటికప్పుడు మార్పులు చేర్పులు చేస్తోంది. ఇప్పటికే అనర్హులపై దృష్టిపెట్టిన ప్రభుత్వం అర్హత లేదని తెలియగానే వారిని జాబితా నుంచి తొలగిస్తోంది. ఇప్పుడు తాజా మార్పులతో అర్హులకు సంతృప్తి కరంగా పెన్షన్ తీసుకునేలా ఏర్పాట్లు చేస్తోంది.

## ఘనంగా స్వచ్ఛ భారత్ అవగాహన కార్యక్రమం

### - పర్యావరణ పరిరక్షణయే ప్రస్తుత ప్రభుత్వాల ప్రధాన లక్ష్యం



**ఒంగోలు,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త**

ప్రజల సుఖ సంతోషాలను దృష్టిలో ఉంచుకుని పర్యావరణ పరిరక్షణయే ప్రధాన ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పని చేస్తున్నాయని,ఇందు కోసం యువతీ యువకుల శక్తి వంచన లేకుండా పని చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఎన్.ఎస్.ఎస్.కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ అన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా యువజన సర్వీసులు క్రీడా విభాగం మంత్రిత్వ శాఖల ఆధ్వర్యంలో శుక్రవారం ఒంగోలు నగరంలోని పలు ప్రాంతాలలో పారిశుధ్య పనుల నిర్వహణపై జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మొక్కల పెంపకాన్ని, పారిశుధ్య పనుల నిర్వహణను ప్రధాన లక్ష్యంగా చేసుకుని ముందుకు వెళ్లాలని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలను మనం నాటినట్లయితే అవి మన ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన ప్రాణ వాయువును అందించడమే కాకుండా మానవాళి మనుగడకు ఎంతగానో ఉపయోగ పడతాయని ఆయన అన్నారు. అంతే కాకుండా పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో మొక్కలు ప్రధాన భూమిక పోషిస్తాయని,అదే సమయంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రధాన రహదారుల ప్రక్కన ఉన్న పరిసరాలు సైతం పరిశుభ్రంగా ఉండేవిధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రతి ఒక్కరూ చిన్నా, పెద్దా అనే తారతమ్యం లేకుండా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక బృహత్తర కార్యక్రమం చేపట్టి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ప్రజలు ఆరోగ్యవంతంగా జీవించేందుకు అవకాశం కలుగుతుందని ఆంధ్రకేసరి యూనివర్శిటీ ఎన్.ఎస్.ఎస్. ఆర్డీ విభాగం ప్రతినిధి సంజయ్ కుమార్అన్నారు. యువకులైన విద్యార్థులు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు సమన్వయంతో పారిశుధ్య పనుల నిర్వహణ కార్యక్రమాలను చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. ఏ.కే.యూ ఎన్.ఎస్.ఎస్.విభాగం ఆధ్వర్యంలో ఒంగోలు ఆర్.టి.సి. డిపో, మార్కెట్ ప్రాంతాలలో ఎస్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొని 120 కిలోలకుపైగా చెత్తా చెదారాన్ని,ప్లాస్టిక్ వస్తువులను,ఇతర వ్యర్థ పదార్థాలను సేకరించి ఇతర ప్రాంతాలకు తరలించారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. విభాగం హైదరాబాదు కేంద్ర కార్యాలయం పర్యవేక్షకులు ఎన్. శ్వేదా నాయక్ ఒంగోలు నగరంలోని పలు కళాశాలలకు చెందిన ఎస్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్లు టి.రాజేంద్రబాబు, కే.రవి తేజ,పి.నీలిమ, కే.రాజ్‌కుమార్‌లతో బాటు వందలాది మంది ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు,యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవాలు



**మద్దిపాడు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**


మండల పరిధిలో పలు పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం మద్దిపాడులో నాగార్జున రెసిడెన్షియల్ స్కూల్ నారాయణ ఉన్నత పాఠశాల నందు గుండ్లపల్లిలోని భరత్ స్కూల్ నందు నిర్వహించారు. ఈ వేడుకల్లో స్థానిక ఎస్సై బి.శివరామయ్య పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీయడానికి ఇటువంటి సైన్స్ దినోత్సవాలు ఉపయోగపడతాయని అన్నారు. మండల విద్యాశాఖాధికారి ఎంఈఆర్ ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభా పాటవాలు ఈ సందర్భంలో వెల్లడవుతాయని అటువంటి వారిని గుర్తించి వారికి తగిన ప్రోత్సాహం అందిస్తే జీవితంలో వారు ఉన్నత స్థానాలను అధిరోహిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్లు సుబ్బారావు, సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్

**మద్దిపాడు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

మండల పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను శుక్రవారం సీజ్ చేశారు. మండల పరిధిలోని గుండ్లపల్లి పారిశ్రామిక వాడలో ఇసుకను ఎటువంటి బిల్లులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను శుక్రవారం ఉదయం పోలీసు శాఖ అదుపులోనికి తీసుకొని సీజ్ చేశారు. తదుపరి చర్యల నిమిత్తం ఈ ట్రాక్టర్ల డ్రైవర్లను తహశీల్దార్ సుజన్ కుమార్ ముందు హాజరు పరిచారు.

## ఘనంగా దర్జీల దినోత్సవం



**కొనకనమిట్ల, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

కొనకనమిట్ల గుజ్జుల యలమందారెడ్డి స్మారక భవనంలో శుక్రవారం దర్జీల దినోత్సవం దర్జీల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కుట్టు మిషన్ సృష్టి కర్త విలయం హోవే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మునగపాటి వెంకట చెన్నారావు మాట్లాడుతూ దర్జీల సంఘం అభివృద్ధికి అందరూ సహకరించాలని, అర్హులైన దర్జీలకు ప్రభుత్వం రాయితీపై రుణాలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఏడాది మన సంఘ రిజిస్ట్రేషన్ చేసేందుకు కొత్త కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎం.వెంకట చెన్నారావు, ఉపాధ్యక్షులు చేగిరెడ్డి కొండారెడ్డి, కార్యదర్శి ఇమ్మడిశెట్టి రమణయ్య, జాయింట్ సెక్రటరీగా దోలా రమణయ్య, కోశాధికారిగా పోలూరి యలమంద, గౌరవ అధ్యక్షులు ఎం.రాఘవయ్య, పిల్లి చిన్న, వీరయ్య, కాశీం, ఏ.శ్రీనులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఉపాధ్యాయుడు రామారావుకు రాష్ట్ర స్థాయి విద్యాభూషణ్ అవార్డు

**కొనకనమిట్ల, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

మండలంలోని చిన్నారికట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పని చేస్తున్న తాళ్లూరి రామారావుకు 2025 సంవత్సరానికి సంబంధించి విద్యా భూషణ్ రాష్ట్ర స్థాయి అవార్డుకు విశాఖపట్నంకు చెందిన అబ్దుల్ కలాం మెమోరియల్ ఆర్గనైజేషన్ వారు ఎంపిక చేయడం జరిగిందని, వారిని స్వీకరించినట్లు రామారావు తెలిపారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా 2022 సంవత్సరంలో ప్రకాశం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా తాళ్లూరు రామారావు అవార్డును పొందారు. అప్పట్లో ప్రకాశం జిల్లా కలెక్టర్ అణుదార్య చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అవార్డును అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటిరెడ్డి, ఉపాధ్యాయులు, ఏపీటీఎఫ్ నాయకులు మంచికల కోటేశ్వరరావు అభినందనలు తెలిపారు.

## నేటి నుంచి కొత్త మోటారు వాహన చట్టం అమలు - ఎస్సై మాధవరావు



**హనుమంతునిపాడు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

నేటి నుంచి కొత్తమోటారు వాహన చట్టం అమల్లోకి వచ్చిందని, మండల ప్రజలంతా ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని, జిల్లాఎస్పీ ఏఆర్‌దామోదర్ ఉత్తర్వులు మేరకు హనుమంతునిపాడు ఎస్సై మాధవరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ మోటారు వెహికల్ చట్టం నేడు అనగా శనివారం నుంచి అమలవుతుందని చెప్పారు. హెల్మెట్ ధరించని వాహనదారులకు జరిమాన రూ.135 ఉండగా, కొత్త చట్ట ప్రకారం రూ.1000లు విధించనున్నట్లు వెల్లడించారు. ప్రజలు విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు.

## విద్యార్థులు ప్రతి పోటీని సవాల్‌గా తీసుకోవాలి

### - ప్రధానోపాధ్యాయుడు గౌస్ బాషా



**రాచర్ల, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

విద్యార్థులు ప్రతి పోటీని సవాల్‌గా తీసుకోవాలని ప్రధానోపాధ్యాయుడు షేక్ గౌస్ బాషా అన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కంభం మండలం చిన్నకంభం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించడం కోసం యూత్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత గురువారం నిర్వహించిన క్విజ్ కాంపిటేషన్ పోటీలో తమ పాఠశాల (రాచర్ల మండలం ఎడవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల) విద్యార్థులు విజేతలుగా నిలవడంతో శుక్రవారం ఆయన స్థానిక పాఠశాలలో వారికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు జీవితానికి భవిష్యత్తుకు మేలు చేస్తాయి అనుకున్న ఏ పోటీలోనైనా పాల్గొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. పోటీల్లో పాల్గొనడం వలన అనుభవం పొందవచ్చని అన్నారు. క్విజ్ పోటీల్లో రెండు విభాగాల్లో పాల్గొన్న తమ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి విజేతలుగా నిలిచి బహుమతులు స్వంతం చేసుకున్నారని మొదటి విభాగంలో పాల్గొన్న 5మంది విద్యార్థులు ఆ పోటీలో విజయం సాధించి రూ.7వేల ప్రథమ బహుమతిని గెలుచుకున్నారని, రెండవ విభాగంలో పాల్గొన్న విద్యార్థులు ఆ పోటీలో విజయం సాధించి రెండవ స్థానంలో నిలిచి రూ.5వేలను గెలుచుకున్నారని ఆయన అన్నారు. ఈ విజయాలు తమ పాఠశాలకు గర్వకారణమని అన్నారు. విజేతలుగా నిలిచిన విద్యార్థుల్లో మొదటి స్థానం జట్టులో పి సంజయ్ కుమార్, ఈ బ్రహ్మ, కావ్య, బి భార్గవి, వై గగన్ ప్రకాష్, పి వంశీలు, రెండవ స్థానం జట్టులో జి జగదీష్, బి వర్ష, పి రాజు, ఎన్ కార్తికేయ, బి హర్షితలు ఉన్నారన్నారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి జట్టుకు రూ.1000ల వంతున ప్రోత్సాహక బహుమతులు అందించడం శుభపరిణామం అని ఈ సందర్భంగా నిర్వాహకులకు అభినందనలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## స్పందన విద్యాసంస్థలో సైన్స్‌డే సంబరాలు



**రాచర్ల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

రాచర్లలోని స్పందన విద్యాసంస్థలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సైన్స్ ఫేర్ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో అటల్ టింకరింగ్ ల్యాబ్ ద్వారా తయారు చేసిన 35కుపైగా ప్రాజెక్టులు ప్రదర్శనకు ఉంచి విద్యార్థులచే వివరించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పాఠాలు చెప్పించే పోటీలలో 650మందికి పైగా విద్యార్థులు వారి వారి తల్లిదండ్రులతోపాటు పాల్గొన్నారు. ప్రతి విద్యార్థి భయం, బెరుకులేకుండా అద్భుత బోధన చేసి వారి తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల మెప్పు పొందారు. అత్యుత్తమంగా పాఠాలు చెప్పిన 250 మందికి పైగా విదార్థినీ విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం మెమెంటోలు ఇచ్చి అభినందించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇంత చిన్న వయస్సులో తమ పిల్లలు పాఠాలు చెప్పడం ఒక మరచిపోలేని అనుభూతిని కలిగించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పందన విద్యాసంస్థల విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, సిబ్బంది మరియు యాజమాన్యం పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణలో తమవంతు పాత్ర పోషించి కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు సహకరించిన ఉపాధ్యాయులకు తమ మేధాసంపత్తితో ఉత్తమ ప్రతిభ కనబరచి కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించిన విద్యార్థులకు పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ పేర్ల సుధీర్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపల్ పేర్ల సుస్మిత రెడ్డి అభినందనలు తెలిపారు.

## టైలర్స్ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి

### - టైలర్స్‌డే కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు కృష్ణకిశోర్ రెడ్డి

**రాచర్ల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

టైలర్స్ యొక్క సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సోదరుడు ముత్తుముల కృష్ణకిశోర్‌రెడ్డి అన్నారు. టైలర్స్‌డే సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని షాదీఖానా ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన టైలర్స్‌డే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముత్తుముల కృష్ణకిశోర్ రెడ్డి మాట్లాడుతూ మనిషి శరీర ఆకృతికి తగట్లు అందంగా బట్టలు కుట్టి సమాజంలో గౌరవాన్ని, హూందాతనాన్ని పెంచేది కేవలం టైలర్స్ మాత్రమే అని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో శిక్షణా టైలర్స్‌కు శిక్షణ తరగతులను ఏర్పాటు చేసి మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్ నేర్పించి వారికి ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేయడం జరిగిందని గుర్తుచేశారు. భవిష్యత్తులో కూడా టైలర్స్‌ను మహిళలకు ప్రోత్సాహం అందించే విధంగా ట్రైనింగ్ సెంటర్‌లు ఏర్పాటు చేసి కుట్టుమిషన్లు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు పందిళ్ళపల్లి శ్రీనివాసులు, పట్టణ కౌన్సిలర్లు బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్, లొక్కు రమేష్, బిల్లా రమేష్, టిడిపి నాయకులు మండ్ల శ్రీనివాసులు, బోయిల్లపల్లి కిశోర్, స్వామి గుండమయ్య, రఫీ, షాదిక్ బాష, రమణ, మల్లిఖార్జున, రంగస్వామి, హుస్సేన్ పీరా, రాము టైలర్, రాజా టైలర్, తిమ్మారెడ్డి, గుడిసెబాష, హబీబ్, మహిళా టైలర్స్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల శ్రేయస్సుకై నిరంతరం పాటుపడిన వ్యక్తి మురళీకృష్ణ



**కంభం రూరల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

నిరంతరం విద్యార్థుల శ్రేయస్సుకై పాటుపడిన వ్యక్తి కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మునగాల వెంకట మురళీకృష్ణ అని సిఎల్ఆర్ జూనియర్ కళాశాల డైరెక్టర్ శిరిగిరి బ్రహ్మం అన్నారు. కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం పదవీ విరమణ సందర్భంగా ఆ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మునగాల వెంకట మురళీకృష్ణను సిఎల్ఆర్ విద్యాసంస్థల అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిఎల్ఆర్ జూనియర్ కళాశాల డైరెక్టర్ శిరిగిరి బ్రహ్మం మాట్లాడుతూ మునగాల వెంకట మురళీకృష్ణ విద్యార్థులు క్రమశిక్షణ, మంచి నడవడికలో మెలిగేలా కృషిచేశారని అన్నారు. విశ్రాంత ఉపాధ్యాయులు కన్నయ్యలు ఆయనను ఉద్దేశించి గానం ఆలపించారు. ఈ కార్యక్రమంలో సిఎల్ఆర్ జూనియర్ కళాశాల డైరెక్టర్ శిరిగిరి బ్రహ్మం, సిఎల్ఆర్ కళాశాల అధ్యాపక బృందం భూపని వెంకట నారాయణ, గుండాల ముక్తేశ్వరరావు, ఏనుగుల రవికుమార్, ముతకపల్లి శ్రీనివాసరెడ్డి, పి ఆంజనేయులు, జన విజ్ఞాన వేదిక నాయకులు నారపురెడ్డి రమణారెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జార్జ్ ఫార్మసీ కళాశాలలో జాతీయ సైన్స్‌డే వేడుకలు

### - దేశ ప్రగతిలో శాస్త్రవేత్తల పాత్ర అనిర్వచనీయం : దేసు సుధాకర్




**మార్కాపురం రూరల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

పట్టణంలోని శామ్యూల్ జార్జ్ ఫార్మసీ కళాశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా కమలా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డి సుధాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో సైన్స్ యొక్క ప్రాముఖ్యతను మనం ప్రతిరోజు చేసే పనులయందు సైన్స్ యొక్క ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. సమాజంలో కొత్తగా ఆవిష్కరిస్తున్న సైంటిఫిక్ పద్ధతుల గురించి విద్యార్థులకు తెలిపారు. అలాగే కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ భారతదేశానికి సంబంధించి ముఖ్యమైన సమస్యల పరిష్కారంలో మిగతా దేశాలకు ధీటుగా మన దేశాన్ని నిలబెట్టడంలో శాస్త్ర సాంకేతిక రంగాల పాత్ర, శాస్త్రజ్ఞుల పాత్రని విలువ కట్టలేమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నిర్వహించిన పోస్టర్స్ ప్రజెంటేషన్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఫార్మా ఆర్ట్స్ ప్రదర్శనలో విద్యార్థులు వారి యొక్క కళా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. అలాగే పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ముఖ్య అతిధి కమలా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దేసు సుధాకర్‌ను సన్మానించఆరు. ఈ కార్యక్రమంలో జార్జ్ ఇంజనీరింగ్ కళాశాల డీన్ అకాడమిక్స్ పి మస్తానయ్య, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై రాజా జయరామ్, డాక్టర్ వై సునీత, డాక్టర్ పి శ్రీకాంత్, కళాశాల నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గనివానిపాడు మాజీ సర్పంచ్ రోశయ్య మృతి

### - పలువురు నాయకులు నివాళులు



**కొనకనమిట్ల, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

మండలంలోని గనివానిపాడు మాజీ సర్పంచ్ ముప్పా రోశయ్య(83) అనారోగ్యానికి గురై ఒంగోలు రిమ్స్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. ఆయనకు కుమారుడు, ముగ్గురు కూతుళ్లు కలిగి ఉన్నారు. సర్పంచ్‌గా ఐదేళ్లకు పైగా పని చేశారు. భౌతిక కాయాన్ని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ మంచికల చిన్న కోటేశ్వరరావు, టీడీపీ మండల కన్వీనర్ మోరబోయిన బాబురావు, మాజీ మండల కన్వీనర్లు తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కనకం నరసింహారావు, చిన్నారికట్ల మాజీ సర్పంచ్ దేవిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఉన్న గురవాయపాలెం పశువైద్యాధికారి మంచికల మణిశేఖర్, ఏపీటీఎఫ్ నాయకులు మంచికల కోటేశ్వరరావు, నాయకులు సాదం పోలయ్య తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

## సైన్స్‌లో అద్భుతాలు సృష్టించాలి - ప్రిన్సిపాల్ ఎస్.సావిత్రి




**పెద్దదోర్నాల, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

శాస్త్రవేత్తల జీవితాలను ఆదర్శంగా తీసుకొని వారు చేసిన ప్రయోగాలతో విద్యార్థులు కూడా సైన్స్‌లోఅద్భుతాలు సృష్టించాలని పెద్దదోర్నాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.సావిత్రి సూచించారు. పెద్దదోర్నాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జాతీయ సైన్స్‌డే సంబరాలు ఘనంగా నిర్వహించారు. సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా భౌతిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ కే.విజయబాబు మాట్లాడుతూ డాక్టర్ సివి రామన్ జీవిత చరిత్రను ఆయన ప్రపంచానికి చేసిన సేవలను గుర్తు చేశారు. 1929 సంవత్సరంలో బ్రిటీష్ ప్రభుత్వంచే అరుదైన నైట్ హుడ్ బిరుదును, 1930లో రామన్ ఎఫెక్ట్‌కు గాను నోబెల్ బహుమతి, 1954లో భారతదేశపు అత్యున్నత పురస్కారమైన భారతరత్న బిరుదుతో గౌరవించబడ్డారని గుర్తు చేశారు. విద్యార్థులు కూడా సైన్స్‌తో అద్భుతాలు సృష్టించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐక్యు ఏసీ కోఆర్డినేటర్ ఎస్.శ్రీనివాసాచార్యులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేలు అన్నా, ఉడుముల సన్మానం

### - వైసీపీ జిల్లా కార్యదర్శి ప్రసాద్‌చే సన్మానం



**కొనకనమిట్ల, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

మార్కాపురం నియోజకవర్గం వైఎస్సార్ సీపీ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, కంభం మాజీ శాసనసభ్యులు ఉడుముల శ్రీనివాసరెడ్డిని నూతనంగా ఎన్నికైన వైఎస్సార్‌సీపీ కార్యదర్శి నాగం ప్రసాద్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. జిల్లా వైసీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ సన్మానం నిర్వహించడం జరిగిందని నాగం ప్రసాద్ అన్నారు. మాజీ ఎమ్మెల్యేల సహకారంతో ఈ పదవి లభించడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, ఎంపీపీ మురళికృష్ణ, మండల కన్వీనర్ మోర శంకర్‌రెడ్డి, జిల్లా ఆర్గనైజేషన్ కార్యదర్శి చిరుగూరి కోటేశ్వరరావు, మాజీ వెలుగొండ దేవస్థానం చైర్మన్ సానికొమ్ము తిరుపతిరెడ్డి, నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షులు ఏలూరి సంజీవరెడ్డి, ఎంపీటీసీ కొండ్రు వెంకటేశ్వర్లు సర్పంచ్ వడ్లమూడి మురళి మోహన్, ఉప సర్పంచ్ గాడి కోనేటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వేతో భూ సమస్యల పరిష్కారం - ఒంగోలు ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న



**మద్దిపాడు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న భూ సర్వేతో గ్రామాల్లో ఎన్నో దశాబ్దాల నుంచి ఉన్న భూ సమస్యలుపరిష్కారం అవుతున్నాయని రైతులు దగ్గరుండి తమ భూములు సర్వే చేయించుకోవాలని ఒంగోలు ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న అన్నారు. శుక్రవారం మద్దిపాడు తహశీల్దార్ కార్యాలయంలో కొలచన కోట గ్రామంలో భూ సర్వేపై అన్ని అంశాలు తహశీల్దార్ సృజన కుమార్‌తో ఒంగోలు ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న చర్చించారు. ఈ సందర్భంగా ఒంగోలు ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ రెవెన్యూలో పలు సమస్యలు అధికంగా ఉన్నాయని వాటి పరిష్కారానికి భూ సర్వే ఉపయోగపడుతుందన్నారు. రైతులందరూ సర్వే టీమ్ కొలతలు వేసేటప్పుడు పొలాలకు వెళ్లి తమ వద్ద ఉన్న పట్టాదారు పాస్ పుస్తకం, ఇతర ధృవ పత్రాలు, లింక్ డాక్యుమెంట్స్ రిజిస్ట్రేషన్ స్టాంపులు అధికారులకు చూపించాలన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి భూ సర్వే లేక రైతులకు సంబంధించిన భూములు రికార్డులో నమోదు కాకపోవడంతో రైతులు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. వీరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరితగతిన సర్వే పూర్తి చేస్తామన్నారు. సర్వే అధికారులు రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రైతులు ఫిర్యాదులు చేస్తే అట్టి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. క్షేత్ర స్థాయి అధికారులు జాగ్రత్తగా నిర్లక్ష్యం వీడి పారదర్శకంగా పని చేయాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులతో మర్యాదగా మెలగాలని తెలిపారు. అధికారులు సమన్వయంతో పని చేసినప్పుడే మంచి గుర్తింపు వస్తుందన్నారు. సర్వే టీం జవాబు దారితనంగా బాధ్యతగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సృజన కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలి



**సింగరాయకొండ, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త**

దళితులు పౌర హక్కులపై అవగాహన తప్పనిసరిగా కలిగి ఉండాలని తాసిల్దార్ టి.రవి అన్నారు.శుక్రవారం మండలంలోని శానంపూడి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు పౌర హక్కుల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల తాసిల్దార్ టి.రవి ముఖ్య అతిధి గా పాల్గొని మాట్లాడుతూ జస్టిస్ పున్నయ్య కమిషన్ సూచనల మేరకు ప్రతినెల చివరి రోజు మండల పరిధిలో ఉన్న గ్రామాలలోని ఎస్సీ ఎస్టీ కాలనీలలో పౌర హక్కుల దినోత్సవ సమావేశం నిర్వహిస్తామని తెలియజేశారు.గ్రామంలో ఈమధ్య ఏమన్నా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు అయ్యాయా,భూ వివాదాలు,గుడిలోకి ఎస్సీలను రానివ్వడం లేదా ,మహిళలపై ఏమన్నా దాడులు జరుగుతున్నాయా, అనే ప్రశ్నలను సభలో పాల్గొన్న ప్రజలను ఉద్దేశించి అడిగారు.ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం 1989 వ సంవత్సరంలో నుండి అమలులో ఉన్నదని , ఈ కేసు ద్వారా ఎఫ్ ఐ ఆర్ నమోదు దగ్గర నుండి ముద్దాయి కు శిక్ష పడే వరకు బాధితులకు ప్రభుత్వం అందించు ఆర్థిక సహాయం గురించి, అదేవిధంగా ముద్దాయికి విధించే శిక్షలను గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయమణి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు చైతన్య కృష్ణ, హైకోర్టు న్యాయవాది పంతగాని వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి సాంబశివరావు, వీఆర్వో తిరుమల, సచివాలయం ఏఈ దత్తు మరియు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి యువకుడు మృతి



**సింగరాయకొండ, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త**

ప్రమాదవశాత్తు బావి దగ్గర కూర్చొని బావిలో పడి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం మధ్యాహ్నం బింగిన పల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు నెల్లూరు జిల్లా కావలి పాత మాలపల్లి కి చెందిన కుందుర్తి సుధీర్ తన తల్లి ఆరోగ్యం సరిగా లేక స్థానిక ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స చేయిస్తున్నాడు. ఈ క్రమంలో బింగినపల్లి గ్రామంలోని బంధువులు ఇంటి వద్దకు వెళ్లి మధ్యాహ్నం సమయంలో బహిర్భూమికి వెళ్లి వస్తానని చెప్పి బావి వద్ద కూర్చొన్న కుందుర్తి సుధీర్ 29 సంవత్సరాలు యువకుడు ప్రమాదవశాత్తు బావిలో పడి చనిపోయినట్టు ఎస్సై బి మహేంద్ర తెలిపారు. ఈ విషయంపై మృతుని సోదరుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ,బి. మహేంద్ర తెలిపారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## నేడు ఎమ్మెల్యే పర్యటన వివరాలు



**హనుమంతునిపాడు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

మండల పరిధిలోని నందనవనం గ్రామంలో నేడు అనగా శనివారం ఉదయం 8గంటలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీ చేయడం జరుగుతుందని తదుపరి పెద్ద గొల్లపల్లి గ్రామంలో మహమ్మదాపురం టీడీపీ నాయకులు కూరకు వెంకట్ తండ్రి అంత్యక్రియల్లో పాల్గొంటారని టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## గిరిజనులను అడ్డుకున్న అటవీ శాఖాధికారులు



**యర్రగొండపాలెం రూరల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

యర్రగొండపాలెం మండలం నల్లమల అటవీ ప్రాంతంలో ఉన్న పాలుట్ల గిరిజన గూడెంకు చెందిన గిరిజన భక్తులను నెక్కంటి అటవీ ప్రాంతంలో అటవీ శాఖాధికారులు అడ్డుకోగా ఆగ్రహించిన గిరిజనులు దోర్నాల - శ్రీశైలం రహదారిపై కమాండర్ వాహనాలను అడ్డుపెట్టి నిరసనకు దిగిన ఘటన యర్రగొండపాలెం మండలం నెక్కంటి వద్ద శుక్రవారం జరిగింది. మహాశివరాత్రి పండుగ సందర్భంగా పాలుట్లకు చెందిన గిరిజనులు శ్రీశైలం మల్లన్నస్వామిని దర్శనం చేసుకుని స్వంత గ్రామం పాలుట్లకు తిరిగి పయనమై పోతుండగా అటవీ ప్రాంతంలోని నెక్కంటి ఫారెస్ట్ చెక్‌పోస్ట్ వద్ద అటవీ శాఖ అధికారులు అడ్డుకోవడంతో అటవీ శాఖ అధికారులకు, గిరిజనులకు తీవ్ర వాగ్వివాదం జరిగి స్వల్ప ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది.

## శివరాత్రి బ్రహ్మోత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

### - సీఐ బీమా నాయక్



**పామూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

పవిత్ర పుణ్యక్షేత్రమైన భైరవకోన త్రిముఖ దుర్గా మల్లేశ్వర ఆలయంతో పాటు మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం, అనుమనగిరి శైవక్షేత్రంలో గత రెండు రోజులుగా జరిగిన శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అతి తక్కువ మంది పోలీసు సిబ్బందితో తన పర్యవేక్షణలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించినందుకు అటు ప్రజలకు, నాయకులకు సీఐ భీమా నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. 250 మంది సిబ్బందిని కోరగా శైవ క్షేత్రాల్లో ఉన్న రద్దీ దృష్ట్యా కేవలం 60 మందిని కేటాయించారని, అయినా ప్రతి ఒక్కరిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా పర్యవేక్షించి, తాను బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారి జరిగిన శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సహకరించిన భక్తులకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. భైరవకోన క్షేత్రం నందు భక్త మహిళలు తీసుకువచ్చే దూపదీప నైవేద్యాలకు ఎటువంటి ఆటంకం లేకుండా చూశామన్నారు. ఆకతాయిలను అరికట్టామన్నారు. ఆకతాయిలు, జేబుదొంగలు పట్ల అప్రమత్తంగా వ్యవహరించి అపశృతి చోటుచేసుకోకుండా కేటాయించిన కొద్ది మంది సిబ్బందితో తిరునాళ్ల సజావుగా జరిగేందుకు కృషి చేశామన్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు తిరునాళ్ల సజావుగా జరిగేందుకు సహకరించారని అన్నారు. ముఖ్యంగా పవిత్ర పుణ్యక్షేత్రమైన భైరవకోనను సందర్శించుకునే సమయంలో తాకిడి ఎక్కువైన తమ సిబ్బంది వ్యవహరించిన తీరు పట్ల ప్రశంసించారు. నారాయణ స్వామి దేవస్థానం నందు ఈవో నరసింహబాబు సహకారంతో వీఐపీలు, మామూలు భక్తులకు అన్ని వసతులు కల్పించడం శుభపరిణామమని అన్నారు. భైరవకోన, నారాయణస్వామి, అనుమనగిరి క్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన సాంస్కృతి కార్యక్రమాల్లో ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలీసు వారికి సహకరించడం గొప్ప శుభపరిణామమని అన్నారు. తనకు సహకరించిన ఎస్సై కిషోర్, సుమన్, పలువురు సిబ్బందిని ఆయన అభినందించారు.

## దంతుల శంకర్‌కు ఆర్థిక సాయం అందజేత



**పామూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు దంతుల శంకర్ అనారోగ్యం భారిన పడ్డారు. ఈ సందర్భంగా వైద్య ఖర్చుల నిమిత్తం పామూరు తెలుగుదేశం పార్టీ నాయకులు, పట్టణ ఎంపీటీసీ సభ్యులు ఆకుపాటి వెంకటేష్, మండల టీడీపీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా రూ.5,116 డి.శంకర్ కి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా టీడీపీ నాయకులు ఎస్‌డీ అమీర్ బాబు, టీడీపీ మండల మండల క్లష్టర్ నాయకులు గుంటుపల్లి శ్రీనివాసులు, టీడీపీ నాయకులు నీరుకట్టు రసూల్, ఉప్పల రామ్మూర్తి తదితరులు ఉన్నారు.

## శాస్త్రవేత్తల పరిశోధనలు స్మరించుకోవాలి



**కొత్తపట్నం, ఫిబ్రవరి 28. ప్రభాతవార్త**

శాస్త్రవేత్తలు కనుగొన్న పరిశోధనలను విద్యార్థులు ఎప్పుడు గుర్తించుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీదేవి అన్నారు. శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ వైజ్ఞానిక దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎం శ్రీదేవి మాట్లాడుతూ సర్ సివి రామన్ 1828 ఫిబ్రవరి 28 వ తేదీ రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరించడం జరిగిందని కాంతిపై సర్ సి వి రామన్ చేసిన ప్రయోగానికి నోబెల్ పరిష్కారం లభించిందని ఆయన గౌరవార్థం దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 28వ తేదీ జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నామని ఆమె తెలిపారు. ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించాలని శాస్త్రవేత్తలుగా ఎదగాలని విద్యార్థి దశ నుండే ప్రయోగాలు చేయడం, ప్రకృతి పరిశీలన చేయడం అలవాటుగా మార్చుకోవాలని దేశానికి శాస్త్రవేత్తలు చేసిన సేవలను గుర్తించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాఠశాలలో క్విజ్ కార్యక్రమం, సైన్స్ ప్రాజెక్ట్ ల రూపకల్పన, సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ హరిబాబు, పాఠశాల ఫస్ట్ అసిస్టెంట్ సాయి కిషోర్, సైన్సు ఉపాధ్యాయులు యు శ్రీనివాసన్, టి సంధ్యారాణి, కెవి శేషారావు, పర్రె వెంకట్రావు, కే పద్మశ్రీ, దేవ సహాయం, ఎన్ నాగేశ్వరరావు, జి.సుబ్బారెడ్డి, నిర్మల తదితరులు పాల్గొన్నారు. పాఠశాలలోని 1200 మంది విద్యార్థులకు సైన్స్ ఉపాధ్యాయులు స్నాక్స్ పంపిణీ చేశారు. విద్యార్థులు శాస్త్రవేత్తల గురించి ఉపన్యాసాలు ఇవ్వడం జరిగింది.

## నిధులు దుర్వినియోగంపై విచారణ



**కొత్తపట్నం ఫిబ్రవరి 28. ప్రభాతవార్త**

కొత్తపట్నం గ్రామపంచాయతీ నిధులు 24 లక్షలు దుర్వినియోగంపై ఈనెల 10వ తేదీన స్థానిక ఎంపీటీసీ రామలింగం వెంకటరావు పంచాయతీ కార్యదర్శి సంపత్ కుమార్ పై కలెక్టర్ ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ డి పి ఓ ను విచారణకు ఆదేశాలు జారీ చేశారు. అందులో భాగంగానే శుక్రవారం కొత్తపట్నం గ్రామ సచివాలయం లో విచారణ చేయడం జరిగింది. విచారణలో 24 లక్షలకు సంబంధించిన ఓచర్లు ,బిల్ బుక్కులు, ఎం బుక్కులు సక్రమముగా ఉన్నాయని పై నివేదికను డిపిఓ కు పంపించడం జరుగుతుందని ఈఓఆర్డీ మూర్తి తెలియజేశారు.ఈ విచారణలో సర్పంచ్ మకాని స్రావణి, ఎంపీటీసీ వెంకట్రావు, పంచాయతీ కార్యదర్శి సంపత్ కుమార్ తదితరులు ఉన్నారు.

## టైలర్స్ దినోత్సవ ర్యాలీ



**చీమకుర్తి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

చీమకుర్తిలో అంతర్జాతీయ టైలర్స్ దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చీమకుర్తి లోని దర్జీ లు అసోసియేషన్ ప్రెసిడెంట్ పఠాన్ అక్బర్ ఆధ్వర్యంలో చీమకుర్తి పట్టణ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. తదుపరి స్థానిక బస్టాండ్ సెంటర్ నందు టైలర్స్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కుట్టు మిషన్ సృష్టికర్త ఎలియాస్ హోవే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ గోపవరపు శ్రీనివాసరావు, తాటికొండ బాలు, గుండా శివ, పెద్దబాబు, నూకల శ్రీనివాసరావు, శ్రీరాములు చీమకుర్తి పట్టణ టైలర్స్ పాల్గొన్నారు.


## ఆకట్టుకున్న సైన్స్ డే ప్రదర్శన...



**చీమకుర్తి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

చీమకుర్తి పట్టణంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు సైన్స్ డే ప్రదర్శన సందర్భంగా విద్యార్థులచే విజ్ఞాన ప్రదర్శన ప్రాజెక్టులను తయారుచేసి ప్రదర్శించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల ప్రిన్సిపాల్ వై. రామకృష్ణ విచ్చేసి ప్రదర్శనను చూసి పిల్లల్లో సృజనాత్మకమైనటువంటి నైపుణ్యత కలిగిన సైన్స్ వరంగా మరెన్నో ప్రయోగాలను ప్రదర్శించాలని కోరారు. భవిష్యత్తులో సాంకేతికమైనటువంటి ప్రయోగాలు మరెన్నో చేయాలని మనస్ఫూర్తిగా తమ సందేశాన్ని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తోపాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పందిళ్ళపల్లి హైస్కూల్లో నేషనల్ సైన్స్‌డే



**వేటపాలెం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

మండలంలోని పందిళ్ళపల్లి హైస్కూల్లో ప్రపంచం గర్వించదగ్గ శాస్త్రవేత్త సీవీ రామన్ చే రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరించబడిన సందర్భంగా నేషనల్ సైన్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా 9వ తరగతి విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, డ్రాయింగ్, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ తయారీ పోటీలు నిర్వహించారు. ది రోల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్ ప్రజెంట్ వరల్డ్ అనే అంశంపై వ్యాసరచన, ద గ్రేట్ నెస్ ఆఫ్ ఎనీ సైంటిస్ట్ అనే అంశంపై వక్తృత్వం, జీవవైవిధ్యం అనే అంశంపై డ్రాయింగ్ పోటీలు, సైన్స్‌కు సంబంధించిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్, ప్రాజెక్టు తయారీకి సంబంధించిన పోటీలు, సైన్స్‌కు సంబంధించిన ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు ఎం.శేఖరరావు అధ్యక్షతన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు ప్రసంగించారు. ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మొదటి మూడు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ బుద్ది మోహన్‌రావు, ఉమ్మిటి వేణుగోపాలరావు, వై.రత్నం, పీవీఎల్ నరసింహం, ప్రసన్నాంజనేయులు పాల్గొన్నారు. స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్లు చెరుకూరి రాంబాబు, బండ్ల భారతి, స్కూల్ ఓల్డ్ స్టూడెంట్స్ సొసైటీ అధ్యక్షులు ఊటుకూరి శ్రీమన్నారాయణ, సెక్రటరీ దశరథ రామిరెడ్డి, జాయింట్ సెక్రటరీ కడెం రాముడు, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

## సృజనాత్మకతను పదునుపెట్టే వైజ్ఞానిక ఆవిష్కరణలు

**కనిగిరి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



శ్రీచైతన్య విద్యా సంస్థలు కనిగిరి కేవన్ బ్రాంచ్‌లో సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థినీ, విద్యార్థులు వైజ్ఞానిక ఆవిష్కరణలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల రెవెన్యూ అధికారి కే.రవి శంకర్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం అంజయ్య, ఆర్ఐ అనిల్, కోఆర్డినేటర్ కే.వీరాంజనేయులు, ప్రధానోపాధ్యాయులు టి.శ్రీనివాసరావు, డీన్ కే.శ్రీనివాస్, ఏవో మునీర్, ఇన్‌ఛార్జ్ సౌమ్య, ఉజ్వల, తదితర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## సూపర్‌సిక్స్ హామీలకు చిల్లు

### - రాష్ట్ర బడ్జెట్‌పై కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జ్ దద్దాల నారాయణ యాదవ్

**కనిగిరి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



రాష్ట్ర అసెంబ్లీలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన 2025-26 వార్షిక బడ్జెట్ అంతా అంకెల గారడి అని కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జ్ దద్దాల నారాయణయాదవ్ అన్నారు. మరో సారి చంద్రబాబు తన మోసపూరిత నైజాన్ని చాటుకుంటూ సూపర్ సిక్స్ హామీలకు చిల్లు పెట్టారని తెలిపారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేస్తామని చెబుతూనే బడ్జెట్‌లో కేటాయింపులు మాత్రం అరకొరగా చేశారన్నారు. ఈ రెండు పథకాల్లోనూ భారీగా లబ్దిదారులను కోత పెట్టడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్ల నుంచి 50 ఏళ్ల లోపు మహిళలకు ప్రతి నెల రూ.1500 ఇస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. బడ్జెట్‌లో నిధులు ఎందుకు కేటాయించలేదన్నారు. ప్రజలు ప్రశ్నిస్తారేమోనన్న భయంతో కంటితుడుపుగా బడ్జెట్‌లో కేటాయింపులు చేసినట్లు స్పష్టమవుతోందన్నారు. ఆర్థిక మంత్రి పయ్యావుల ప్రసంగం అంతా ఆత్మస్తుతి, పరనిందలా సాగిందని అన్నారు. చంద్రబాబు, లోకేష్‌ను పొగడానికి ఆయన పరిమితం అయ్యారన్నారు. అధికారం కోసం ఎన్నికల ముందు ఓట్లు వేయించుకున్న చంద్రబాబు, ఏరుదాటాక తెప్ప తగలేసిన చందాన వ్యవహరిస్తున్నారని దద్దాల నారాయణ యాదవ్ మండిపడ్డారు. ఏటా జాబ్ క్యాలెండర్ ప్రస్తావన చేయలేదని, బడ్జెట్‌లో నిరుద్యోగ బృతి ఊసే మరచిపోయారని మండిపడ్డారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే యోగం ఈ ఏడాది కూడా లేనట్లేనని ఎద్దేవ చేశారు. డ్వాక్రా మహిళలకు రూ.10 లక్షల వరకు వడ్డీలేని రుణం ఇస్తామని ప్రగల్భాలు పలికిన నారా చంద్రబాబు నాయుడు బడ్జెట్లో దానికి రూపాయి కూడా కేటాయించలేదు. దీంతో లక్షలాది మంది మహిళలను బాబు ఎప్పట్లానే మోసం చేశారన్నారు. రైతులు, మహిళలు, యువత ఉద్యోగస్తులకు బడ్జెట్‌లో తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. గత ఎన్నికల సమయంలో జగన్ కన్నా ఎక్కువ సంక్షేమం అందిస్తామని నమ్మించి ఓట్లేయించుకున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు చివరకు మేనిఫెస్టోలో పెట్టిన హామీలనే అమలు చేయలేని పరిస్థితికి వచ్చారని బాబు షూరిటీ మోసం గ్యారంటీ అని ఈ బడ్జెట్‌తో మరోమారు రుజువైందని, ఇది పేదల వ్యతిరేక బడ్జెట్ అని ఇన్‌ఛార్జ్ దద్దాల నారాయణ యాదవ్ పేర్కొన్నారు.

## పశువైద్య విద్యార్థులకు స్టైఫండ్ పెంచాలి

### - ఏఐఎస్‌ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు ఆర్డీఓకు వినతిపత్రం అందజేత

**కనిగిరి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



శ్రీ వెంకటేశ్వరస్వామి యూనివర్సిటీ పశు వైద్య విద్యార్థులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం క్లాసులు బహిష్కరించి చేస్తున్న సమ్మెను విరమింప చేసేందుకు ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టాలని ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం కనిగిరి ఆర్డీఓ డిఎస్వో బాలాజీకి అర్జీ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.ప్రభాకర్ మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర పశువైద్య విద్యాలయ అనుబంధ కాలేజీలైన తిరుపతి, పొద్దులూరు, గన్నవరం, గరివిడి విద్యార్థులు ఫిబ్రవరి 3వ తేదీ నుండి క్లాసులను బహిష్కరించి సమ్మెను నిర్వహిస్తూ రిలే దీక్షలు చేపట్టడం జరిగింది. వారి సమస్యలను తిరుపతిలోని రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి అచ్చె న్నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, తిరుపతిలోని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌లను స్వయంగా కలిసి విన్నవించడం జరిగింది. ప్రభుత్వం ఇంత వరకు వారి సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేయలేదు. పశువైద్య విద్యార్థులకు ఇంటర్న్ షిప్ చేసే సమయంలో వారికి ఇచ్చే స్టై ఫండ్ 2013 నుంచి రూ.7 వేల నుంచి రూ.12 వేల వరకు అందిస్తున్నారని, అదే జనరల్ వైద్య విద్యార్థులకు స్టైఫండ్ రూ.25 వేల నుంచి రూ.65 వేలు అందిస్తుందని తెలిపారు. పశు వైద్య విద్యార్థులకు కూడా జనరల్ వైద్య విద్యార్థులతో సమానంగా స్టైఫండ్ అందించాలని కోరారు. పశు వైద్య విద్యార్థుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడనాడాలని, సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పుట్టా సుబ్బారావు, జిల్లా కౌన్సిల్ మెంబర్ మాచపల్లి పూర్ణచంద్రరాజు, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు సీహెచ్ పవన్ కుమార్, పట్టణ కార్యదర్శి గూడూరి సురేష్, ఏఐటీయుసీ నాయకులు కాశీం పీరా పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీడీఓ హనుమంతరావు జన్మదిన వేడుక

**కనిగిరి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



కనిగిరి మండల ఎంపీడీఓ హనుమంతరావు జన్మదిన వేడుక వారి కార్యాలయంలో ఏపీ ఎన్జీవో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సింగంపల్లి రాంప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ కనిగిరి మండలం పరిధిలో విధి నిర్వహనలో నిబద్ధత చూపుతో సాటి ఉద్యోగులందరికి ఆదర్శప్రాయంగా నిలిచిన వ్యక్తి హనుమంతరావు అని ఆయన అన్నారు. నేటి తరం ఉద్యోగులకు ఆదర్శంగా ఎంపీడీఓ హనుమంతరావు ఉన్నారని ఆయన అన్నారు. వారి విధి నిర్వహణ నేటితరం ఉద్యోగులు అలవర్చుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఈవోపీఆర్డీ ఎం.రామ్‌మోహన్‌రెడ్డి, ప్రజా హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు దూళిపాళ్ళ మల్లిఖార్జునరావు, రాష్ట్ర బ్రాహ్మణ సంఘం రాష్ట్ర సెక్రటరీ సంగరాజు సాయి మనోజ్, పంచాయతీ సెక్రటరీ హరినారాయణ, కే.అంకం రాజు, వేల్పుల రవి, జిలాని, లాయర్ రామచంద్రుని కిషోర్ హనుమంతరావుని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎంపీడీఓ హనుమంతరావు జన్మదినోత్సవ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారికి ధన్యవాదాలు తెలిపారు.

## డాక్టరేట్ పొందిన దద్దాల శ్రీలేఖ

### - వైసీపీ ఇన్‌ఛార్జ్ దద్దాల నారాయణ యాదవ్ చెల్లెలు దద్దాల శ్రీలేఖ

**కనిగిరి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ చెల్లెలు దద్దాల శ్రీలేఖ డాటర్ ఆఫ్ శ్రీనివాసులు శైలజా నేడు విజయవాడలోని సిద్దార్థ మెడికల్ కాలేజీ మెడిసిన్ పూర్తి చేసి నేడు హాన్రబుల్ చీఫ్ గెస్ట్ సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి ఎన్వి రమణ చేతుల మీదుగాశుక్రవారం డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా వారి అన్న వైసీపీఇన్‌ఛార్జ్ దద్దాల నారాయణయాదవ్ అభినందనలు తెలిపారు. అలానే పలువురు ప్రముఖులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## టాలెంట్ టెస్టులో ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందనలు

**చీరాల, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

గత డిసెంబర్‌లో ప్రపంచం గర్వించదగ్గ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవం సందర్భంగా వేటపాలెం, చిన్నగంజాం, చీరాల, కారంచేడు మండలాలకు సంబంధించి చిన్నగంజాం మ్యాథమెటిక్స్ కాంప్లెక్స్‌లోకాంప్లెక్స్ స్థాయిలో గణిత టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. టాలెంట్ టెస్ట్‌లో 450 మంది స్టూడెంట్స్ పాల్గొనడం జరిగింది. ఈ టాలెంట్ టెస్టులో మండలంలో ప్రథమ స్థానాన్ని కాకుండా, చిన్నగంజాం కాంప్లెక్స్‌స్థాయిలో నాలుగు మండలాలలో ప్రథమ స్థానాన్ని పందిళ్ల పల్లి హైస్కూల్ విద్యార్థి పృదివి ధనుష్ 50 కి 50 మార్కులు సాధించి రూ.4వేల రూపాయలు నగదు బహుమతి, రెండు మెమోంటోలు, రెండు సర్టిఫికేట్లు సాధించడం జరిగింది. జిల్లా పరిషత్ హైస్కూల్‌కు సంబంధించి మరొక విద్యార్థి గుత్తి మోహిత్ విజయ్ కుమార్ 50కి 49 మార్కులు సాధించి, మండల స్థాయిలో ద్వితీయ, చిన్నగంజాం కాంప్లెక్స్ స్థాయిలో ద్వితీయ స్థానాన్ని పొంది రూ.2800 నగదు బహుమతి, రెండు మెమోంటోలు, రెండు సర్టిఫికేట్లు సాధించడం జరిగింది. పందిళ్ళపల్లి హైస్కూల్‌కు చెందిన మరొక విద్యార్థిని సజ్జా దివ్యశ్రీ వేటపాలెం మండల స్థాయిలో తృతీయ స్థానాన్ని సాధించి 600 రూపాయలు క్యాష్ ప్రైజ్, మెమోంట్, సర్టిఫికేట్ సాధించడం జరిగింది. విజేతలు అందరూ చిన్నగంజాంలో కాంప్లెక్స్ చైర్మన్ డి.రత్నకుమారి, మండల విద్యాశాఖాధికారులు అజయ్‌బాబు, వెంకటేశ్వర్లు చేతుల మీదుగా బహుమతులు స్వీకరించడం జరిగింది. పందిళ్ళపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం.శేఖరరావు మాట్లాడుతూ ఇంతటి విజయం సాధించడానికి కారణమైనటువంటి గణిత శాస్త్ర ఉపాధ్యాయులు గుంటూరు శివశంకర్, కటకం నారాయణను అభినందించారు. స్కూల్ మేనేజర్‌మెంట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లు చెరుకూరి రాంబాబు, బండ్ల భారతి, స్కూల్ ఓల్డ్ స్టూడెంట్స్ సొసైటీ అధ్యక్షులు ఊటుకూరి శ్రీమన్నారాయణ, సెక్రటరీ దశరథరామిరెడ్డి, జాయింట్ సెక్రటరీ కడెం రాముడు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## రాష్ట్ర బడ్జెట్‌లో ప్రస్తావన లేని దొనకొండ పారిశ్రామిక కారిడార్

### - దర్శి డ్రైవింగ్ స్కూల్‌కి నిధులు ఏవి..?
### - సీపీఎం జిల్లా నాయకులు తాండవ రంగారావు ప్రభుత్వానికి సూటిప్రశ్న

**దర్శి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



రాష్ట్ర శాసనసభలో 3,22,369 కోట్లుతో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో దొనకొండ పారిశ్రామిక కేంద్రం, దర్శి జాతీయ డ్రైవింగ్ స్కూల్ అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు నిధుల గురించి ప్రస్తావించకపోవడం సవతితల్లిపై ప్రేమలాగా ఉందని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు తాండవ రంగారావు అన్నారు. శుక్రవారం దర్శి సుందరయ్య భవనంలో పత్రికా విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర పునర్విభజన జరిగిన తరువాత 2014లో జరిగిన మొదటి అసెంబ్లీ సమావేశాలలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అత్యంత వెనుకబడ్డ జిల్లా ప్రకాశం జిల్లా అని, నిత్యం వలసలు, కరువు కాటకాటలతో ఇబ్బందులు ఉన్న జిల్లాగా రాష్ట్రంలోనే వెనుకబడి ఉందని ప్రకాశం జిల్లా అభివృద్ధి కోసం దొనకొండని పారిశ్రామిక కేంద్రంగా ప్రకటిస్తున్నామని, నిధులు కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని స్వదేశీ, విదేశీ పరిశ్రమలు స్థాపించడం ద్వారా ప్రజలకు ఉపాధి అవకాశాలు వస్తాయని, యువతకి నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుందని చెప్పి 10 సంవత్సరాలు అయినా ఒక్క అడుగుముందుకు కదలలేదని, ఈ ప్రాంత ప్రజలంతా 2025-26 ఈ బడ్జెట్లో అయినా నిధులు కేటాయించి పరిశ్రమల స్థాపనకు చర్యలు తీసుకుంటారని ఎదురు చూసిన ప్రజలకు ఈ బడ్జెట్‌నిరాశే పరిచిందని తెలిపారు. దర్శిలో జాతీయ డ్రైవింగ్ స్కూల్ నిర్మాణం మధ్యలోనే ఆగిపోయిందని ఆరు సంవత్సరాల నుంచి రాజకీయ పార్టీలు పట్టించుకున్న పాపాన పోలేదని, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి నిధులు ఇస్తున్నామని పనులు పూర్తి చేస్తామని ప్రకటనలకే పరిమితం అయిందని విమర్శించారు. దర్శి నియోజకవర్గంపై రాష్ట్ర ప్రభుత్వానికి సవతి తల్లి ప్రేమ లాగా ఉందని, దర్శి ప్రాంతాన్ని పారిశ్రామికంగాఅభివృద్ధి చేయడానికి పోరాటాలే శరణ్యం అని రాజకీయాలకు అతీతంగా ప్రజలంతా కలిసి ఉద్యమించాలని కోరారు.

## ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్‌ను సందర్శించిన ఎంపీడీఓ జనార్ధన్

**ముండ్లమూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



ముండ్లమూరు మండలంలోని పూరిమెట్ల గ్రామ పంచాయతీలో గల ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్‌ను సందర్శించడం జరిగింది. గ్రామ పంచాయతీలో రోడ్లకు ఇరువైపులా చెత్తను వేయరాదని తడి చెత్త, పొడి చెత్తను వేరువేసి ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్ వద్దకు తరలించి వర్మీ తయారు చేయాలని తెలియజేశారు. అనంతరం గ్రామ పంచాయతీని సందర్శించి రికార్డులను తనిఖీ చేయడం జరిగింది. సదరు కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, విస్తరణ అధికారి ఆర్.జనార్ధన్, పూరిమెట్ల సర్పంచ్ ఓ.రామాంజి, పూరిమెట్ల పంచాయతీ కార్యదర్శి వేణు పాల్గొన్నారు.

## నగర పంచాయతీ కౌన్సిల్ అత్యవసర సమావేశం

**దర్శి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



దర్శి నగర పంచాయతీ కౌన్సిల్ అత్యవసర సమావేశం చైర్‌పర్సన్ నారపుశెట్టి పిచ్చయ్య అధ్యక్షతన నగర పంచాయతీ కార్యాలయం నందు శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం నందు దర్శి నగర పంచాయతీ యొక్క 2024-25 సంవత్సరం సవరించిన బడ్జెట్, 2025-26 ఆదాయం క్రింద రూ.7,38,77,500లు, వ్యయముల కింద రూ.5,11,30,000లకు బడ్జెట్ గురించి చర్చించి ఆమోదించడమైంది. సదరు సమావేశం నందు వైస్ చైర్మన్‌లు గర్నిపూడి స్టీవెన్, తలారి కోటయ్య, కమీషనర్ వై.మహేశ్వరరావు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్‌ఎంఎస్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

### - ప్రారంభించిన టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ, జనసేన నాయకులు వరికూటి నాగరాజు

**దర్శి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



దర్శి పట్టణంలోని అద్దంకి రోడ్డులో గల పోలేరమ్మ వారి దేవస్థానం ఎదురుగా ఎస్‌ఎంఎస్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో జనసేన నాయకులు కి.శే షేక్ ఇర్షాద్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ. వారితో పాటు జనసేన నాయకులు వరికూటి నాగరాజు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌ని తనిఖీ చేసిన డీఈఓ

**ముండ్లమూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



స్థానికంగా ఉన్న ముండ్లమూరు మోడల్ స్కూల్‌లో జరుగుతున్న సైన్స్ దినోత్సవ కార్యక్రమాన్ని చూసి విద్యార్థులు తాము తయారు చేసిన సైన్స్ పరికరాలు చూసి తగు సూచనలు విద్యార్థులకు ఇచ్చి వారిని డీఈఓ కిరణ్ కుమార్ అభినందించారు. ఈసందర్భంగా డీఈఓ మాట్లాడుతూ సైన్స్ అనేది విద్యార్థులకు ఉపయోగపడేటట్లు ఉపాధ్యాయులు తమ బోధనను అర్థమయ్యేటట్లు చూడాలని కోరారు. అదే విధంగా ఈ రోజు సీవీ రామన్ యొక్క జీవిత విశేషాల గురించి క్లుప్తంగా విద్యార్థులకు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు చాంద్ భాషా, జానకి రామయ్య, ఎంజెలినాగ్రేస్, అనురాధ, ఇతర ఉపాధ్యాయులు సుబ్బారావు, మల్లేశ్వరచారి, సాదు వెంకటేఫశ్వరరెడ్డి, హరిబాబు, కళాశాల ప్రిన్సిపాల్ కల్లూరి పూర్ణచంద్రరరావు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయంలో జాతీయ విజ్ఞాన దినోత్సవం

**దర్శి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



జాతీయ విజ్ఞాన దినోత్సవం(నేషనల్ సైన్స్‌డే)ను స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఐఆర్‌సీఎస్(ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ) ఎగ్జిక్యూటివ్ మెంబరు, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ దర్శి ఏరియా కన్వీనర్ కపురం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా తహశీల్దార్ శ్రావణ్ కుమార్, కపురం శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి సంవత్సరం సైన్స్‌డేను ఫిబ్రవరి 28న జరుపుకుంటామని, రామన్ ఎఫెక్ట్‌ను కనిపెట్టిన చంద్రశేఖర్ వెంకట రామన్ భౌతిక శాస్త్రంలో తన పరిశోధన ఫలితాన్ని ధృవపరుచుకున్నాడని, ఆయన పరిశోధన ఫలితాన్ని ధృవపరిచిన రోజును నేషనల్ సైన్స్‌డేగా జరుపుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా కపురం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సర్ సీవీ రామన్‌కు 1930 డిసెంబర్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన నోబెల్ బహుమతి వచ్చిందని గుర్తు చేశారు. ఈనాటి యువతీ, యువకులకు సర్‌సీవీ రామన్ మంచి మార్గదర్శకులని కపురం శ్రీనివాసరెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పరిటాల శ్రీనివాసులు, వీఆర్వోలు మురళి, సాయి, కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

తూర్పువీరాయపాలెంలో: మండలంలోని తూర్పువీరాయపాలెం ఫ్రీ హైస్కూల్ నందు జాతీయ సైన్స్ దినోత్సవ సభ సీనియర్ ఉపాధ్యాయులు అట్లూరి రామారావు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ముందు సైన్స్ ప్రయోగాలు వాని వివిధ పద్ధతుల వివరణలు గల చార్టులు ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శనలో మానవుని గుండె పనితీరు, రాకెట్స్ ఆవిష్కరణ, గాలిపీడనం శబ్ద తరంగాలు, ప్యాన్ తిరుగుట తదితర ప్రయోగాలు విద్యార్థులు ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, సీహెచ్‌వీ ఆంజనేయులు, ఎం.శ్రీనివాసరావు, నాగార్జున, విక్రం పాల్గొన్నారు.

## కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**చీరాల, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



కిమ్స్ హాస్పిటల్ ఒంగోలు వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం మండలంలోని పెద్దగంజాం గ్రామంలో తూర్పు రచ్చబండ దగ్గర శుక్రవారం నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో 270 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కంటికి సంబంధించిన పరీక్షలు నిర్వహించి ఈసీజీ, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి గుండె, కిడ్నీ, విష జ్వరాలు లాంటి వ్యాధులకు వైద్యులు, పేషెంట్లకు తగు జాగ్రత్తలు చెప్పారు. రోగ నిర్ధారణ 60 మంది పేషెంట్లకు ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ నందు ఆరోగ్యశ్రీ, ఈఎస్ఐ, ఈహెచ్‌ఎస్, ఈసీహెచ్‌ఎస్ కార్డుల ద్వారా ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామని ప్రతి ఒక్కరికి కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందిస్తామని, కిమ్స్ హాస్పిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ షేక్ రఫీ తెలిపారు. ఈ క్యాంపు నందు డాక్టర్ రామాంజనేయులు, అర్థమెటిక్ స్వాతి, గ్రామ పెద్దలు, కిమ్స్ హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

1-3Pg5.qxd:1-3Pg5.qxd 01/01/01 8:04 AM Page 1



# భారత్, ఇయు మధ్య స్వేచ్ఛా వాణిజ్యం

## యేడాది చివరి నుంచి అమలుకు ఒప్పందం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** ఐరోపా కూటమి భారత్‌ల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బల పడిందని స్వేఛ్ఛావాణిజ్య ఒప్పందం ఈ ఏడాది చివరినాటికి అమలులోకి వచ్చే అవకాశం ఉందని ప్రధానిమోడీ అన్నారు. యూరోపియన్ యూనియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాండర్‌లేయోన్‌తో హైదరాబాద్ హౌస్‌లో జరిగిన సమావేశం అనంతరం ప్రధాని మోడీ, ఉర్సులా ఇరువురు సంయుక్త ప్రకటన చేసారు. ఇరు వైపులా ఫలవంతమైన అర్థవంతమైన చర్చలు జరిగాయని విభిన్న అంశాలపై కీలక సమగ్ర చర్చలు కొనసాగినట్లు తెలిపారు. పరస్పర ప్రయోజనాలు ఒనగూరే విధంగా స్వేఛ్ఛా వాణిజ్య ఒప్పందం ఈ ఏడాది చివరినుంచి అమలు కావాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఐరోపా కూటమి, భారత్‌ల మధ్య జరిగిన చర్చల్లో అనేక నిర్ణయాలు తీసుకున్నామన్నారు. యూరోపియన్ యూనియన్ కమిషన్‌ప్రెసిడెంట్ కాలేజ్ ఆఫ్ కమిషనర్స్ పర్యటన అనుకోని విధంగా జరిగింది. అయితే ఇదేమీ మొదటిసారి పర్యటనకాదు. ఈసారి పర్యటనల్లో ఉర్సులా ప్రధాన మోడీ మధ్య సమగ్ర చర్చలు జరిగాయని ఇరు దేశాలు ప్రతిపాదించాయి. యూరోపియన్ యూనియన్ కమిషన్ మోడీ మూడోసారి పాలనలో మొదటిసారి పర్యటించింది. అందులోనూ భారత్ ఆహ్వానం మేరకు రావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. రెండుదశాబ్దాల వ్యూహాత్మక భాగస్వామ్యం ఇరువైపులా సహజసిద్ధమైన బంధంతో ముడిపడిందని ఇరువురు నేతలు ప్రకటించారు. నమ్మకం, ప్రజాస్వామ్య విలువలు రెండుదేశాల వ్యూహాత్మక బంధం పునాదుల్లోనే ఉందని, ప్రగతి, అభ్యున్నతికి రెండుదేశాలు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. మంత్రుల స్థాయిలోనే 20 కీలక అంశాలపై చర్చలు జరిపారు. ప్రాంతీ, అంతర్జాతీయ అంశాలకు సంబంధించినవే ఎక్కువ ఉన్నాయి. కొన్ని నిర్ణయాలు రెండువైపులా భాగస్వామ్యాన్ని మరింత పటిష్టంచేస్తాయని అటు ఉర్సులా వాండర్లేయన్, ఇటు ప్రధాని మోడీలు వెల్లడించారు. వాణిజ్యం, శాస్త్ర సాంకేతిక విజ్ఞానం, పెట్టుబడులు, సృజనాత్మక ఒరవడి, హరిత వృద్ధి, రక్షణ, నైపుణ్యాభివృద్ధి, మొబిలిటీ విభాగాలకు సంబంధించి బ్లూప్రింట్ రూపొందించామన్నారు. భారత్ యూరోపియన్ యూనియన్‌లు సంయుక్తగా హరిత హైడ్రోజెన్ ఫోరమ్ ఏర్పాటుతోపాటు ఆఫ్‌షోర్ పవన విద్యుత్ వాణిజ్య సదస్సును కూడా నిర్వహించాలని నిర్ణయించాయి. పెట్టుబడులను పెంచుకునేందుకు జిఐ ఒప్పందం కూడా జరిగింది. టెక్నాలజీ, ఇన్నోవేషన్‌పరంగా వాల్యూచైన్‌ను మరింత వృద్ధి చేస్తున్నట్లు ప్రకటించారు. భారత్ మధ్యప్రాచ్య యూరోపియన్ ఎకనమిక్ కారిడార్(ఐఎంఇసి)ని వృద్ధిచేసేందుకు సంయుక్తకృషి జరపాలని అంగీకారం కుదిరింది. ప్రపంచ వాణిజ్యంలో ఈ కారిడార్ ఏర్పాటువల్ల సుస్థిర వృద్ధి సాధించగలమని అన్నారు. ప్రధానిమోడీ ఉర్సులా వాండర్‌లేయెన్ ప్రతినిధిబృందం స్థాయిలోను, ద్వైపాక్షిక చర్చలు కూడా పూర్తిచేసారు. రెండురోజుల పర్యటన కోసం ఉర్సులా ముందురోజే ఢిల్లీకి చేరుకున్న సంగతి తెలిసిందే.





# అసెంబ్లీలోకి రాకుండా అతిశీ కారు అడ్డగింత

## తీవ్ర నిరసనతో స్పీకర్‌కు లేఖ రాసిన ఢిల్లీ మాజీ సిఎం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మరోసారి ఢిల్లీలో ప్రతిపక్ష నాయకురాలు మాజీ సీఎం అతిశి మొర్లేనా ఆధ్వర్యంలో ఆప్ నేతలు నిరసనలు హోరెత్తించారు. అతిశి కారును అసెంబ్లీ ఆవరణలోనిక రానీయకుండా సమీపంలో నిలుపుదలచేయడంతో ఆమె తీవ్ర ఆగ్రహా వేశాలు వ్యక్తంచేసారు. మంగళవారం అసెంబ్లీలో సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగిస్తున్నారన్న ఆరోపణలపై 21 మంది ఆప్ ఎమ్మెల్యేలను సస్పెండ్‌చేసారు. అంబేద్కర్, భగత్‌సింగ్ చిత్రపటాలను తొలగించారంటూ తీవ్ర నిరసన వ్యక్తంచేసిన ఆప్ ఎమ్మెల్యేలను సభనుంచి బయటకు పంపించేసారు. మేం జైభీం నినాదాలుచేస్తే మార్షల్స్ చేత మమ్మల్ని బయటికి గెంటించారని అతిశి ఆరోపించారు. బిజెపికి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కంటే ప్రధానిమోడీయే ఎక్కువ అని భావిస్తోందని ఆమె ఆరోపించారు. ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ విజేందర్‌గుప్తాకు పరుషపదజాలంతో లేఖను రాసారు. ప్రతిపక్షానికి స్పీకర్ తీరని అన్యాయంచేసారని ప్రజాస్వామ్య విలువలు పరిరక్షించాలంటూ ఆమె లేఖలో పేర్కొన్నారు. వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ క్రమశిక్షణ చర్యలు అమలవుతున్నాయని, కేవలం ప్రతిపక్ష ఎమ్మెల్యేలే టార్గెట్‌గా పనిచేస్తున్నారరని, అదే అధికారపక్ష నేతలను వెనకేసుకువస్తున్నారని ఆరోపించారు. లెఫ్టినెంట్ గవర్నర్ వికెసక్సేనా ప్రసంగం సమయంలో బిజెపి ఎమ్మెల్యేలు మోడీ మోడీ అంటూ నినాదాలుచేసారని అప్పుడే విపక్ష ఎమ్మెల్యేలు జైభీం నినాదాలుచేసారని విపక్ష ఎమ్మెల్యేలను సస్పెండ్‌చేసి, తమ పార్టీ ఎమ్మెల్యేలకు వత్తాసుపలికారని ఆరోపించారు. అధికారపక్షాన్ని వెనకేసుకువస్తూ 21 మంది మా ఎమ్మెల్యేలనుమాత్రంమూడురోజులపాటుసస్పెండ్‌చేయడం బిజెపి విదానాలు, పోకడలను రుజువుచేస్తోందన్నారు. ఆప్ సస్పెండ్ అయిన ఎమ్మెల్యేలు మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శనకు దిగడంతో ఈ వివాదం మరింత ముదిరింది. గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపేందుకు వెళుతుంటే 200 మీటర్ల దూరంలోనే నిలిపివేసారని, ప్రజలిచ్చిన తీర్పునకు, ప్రజాస్వామ్య విలువలను అవమానించే విధంగా స్పీకర్, ఢిల్లీప్రభుత్వ చర్యలున్నాయన్నారు. స్పీకర్ అంటే అసెంబ్లీకి గార్డియన్ వంటి వారని ఎమ్మెల్యేలందరికీ సమాన న్యాయంచేయాల్సిన అవసరం ఉందన్నారు. దీనిపై స్పీకర్‌కూడా స్పందించి అతిశికి జవాబిచ్చారు. మీ ఎమ్మెల్యేలు నిర్మాణాత్మక చర్చల్లో పాల్గొనేటట్లు మీరు కృషిచేయాలనిసూచించారు. విధ్వంసక చర్యలకు పాల్పడకుండా సభా కార్యకలాపాలకు అంతరాయం కలుగకుండా నిర్మాణాత్మక చర్చలకు ముందుకురావాలని ఆదిశగా మీ ఎమ్మెల్యేలను చైతన్యపరచాలంటూ స్పీకర్ మాజీ సీఎంకు జవాబిచ్చారు.

# ఆర్థిక రికవరీ కోసం దేవాలయాల ట్రస్టు బోర్డుల నుంచి నిధుల సాయం

## హిమాచల్‌లోని సుఖు ప్రభుత్వం నోటిఫికేషన్

**సిమ్లా, ఫిబ్రవరి 28:** హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంనుంచి బయటపడేందుకు కొత్త దారులు అన్వేషిస్తోంది. వరుసవెంబడి కొండ చరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు వచ్చి రాష్ట్రాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేసాయి. దీనితో ఆర్థిక సమస్యలనుంచి బయటపడేందుకు కూడా దేవాలయాలు కొంత ఆర్థికనిధులు అందచేయాలని, కొన్ని కీలక ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు హిందూ దేవాలయాలు నిధులు అందించాలని కోరింది. ఈ చర్యలపై మాజీ సీఎం జైరామ్ ఠాకూర్ తీవ్ర నిరసన వ్యక్తం చేసారు. గతంలో ఏ ఒక్క ప్రభుత్వం కూడా ఇలాంటి చర్యలకు పాల్పడలేదని, దేవాలయ ట్రస్టుల నిధులను బడ్జెట్‌లో ఉన్న పథకాలకు వినియోగించడం ఆమోదనీయం కాదని, రెగ్యులర్‌గా ప్రభుత్వ ఖర్చులకు దేవాలయ నిధులు వాడటం అనేది హిందూ దేవాదాయ ధర్మాదాయ చట్టాన్ని అనుకూలంగా మలుచుకోవడమేనని ఆయన ఆరోపించారు. గతనెల 29వ తేదీ రాష్ట్ర సామాజిక సాధికారత విభాగం కొన్ని వితరణ కార్యకలాపాలు, సంక్షేమ పథకాలకుగాను దేవాలయాలు తమ ట్రస్టు బోర్డులనుంచి నిధులు అందించాలని కోరుతూ నోటిఫికేషన్ జారీచేసింది. ముఖ్యమంత్రి సుఖ్ ఆశ్రయ్, ముఖ్యమంత్రి సుఖ్ శిక్షా యోజన పథకాలను ట్రస్టుబోర్డులునిధులు అందించాలని కోరింది. హిమాచల్‌ప్రదేశ్ హిందూ ప్రభుత్వ ఆధ్మాతిక సంస్థల ఛారిటబుల్ ఎండోమెంట్ చట్టం పరిధిలోనే ఉందని అందువల్ల నిధులు అందించాలని నోటిఫికేషన్ జారీచేసారు. ఈ విరాళాలను ముందు దేవాలయ ట్రస్టుబోర్డులు ఆమోదం తెలపాలి. ట్రస్టులు అనుసరించే చట్టాలకు లోబడే ఈ నిధులు అందచేత ఉంటుందని ప్రభుత్వం ప్రకటించింది. కొవిడ్ వంటి విపత్తుల సమయంలో ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాలు అందించడం అంటే అది ఆమోదనీయమేనని ఇలా సంక్షేమపథకాలకు నిధులు అందించాలనికోరడం సనాతన ధర్మానికి విరుద్ధమని ఆ సిద్ధాంతాలను అవమానిం చడమేనని మాజీసీఎం అన్నారు. హిమా చల్‌ప్రదేశ్ రాష్ట్ర చీఫ్ ప్రతిభాసింగ్ తీవ్రస్థాయిలో జైరామ్‌ఠాకూర్ వ్యాఖ్యలను తిప్పికొట్టారు. ఒకమంచి ఉద్దేశ్యంతో మా ప్రభుత్వం పథకాలు చేపట్టిందని ప్రజలనుంచి కూడా అవసరమైతే విరాళాలు తీసుకుంటామని కేవలం దేవాలయాలకే పరిమితం కాదని ఆమె చెప్పారు. ఆర్థికవనరులులేని చిన్నారులకు మద్దతుగా వారికి విద్యాబుద్ధులు నేర్పించేందుకే ఈ చర్యలు చేపట్టామని చిన్నారుల సంక్షేమానికి ఎవ్వరైనా నిధులు అందించవచ్చన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని రెవెన్యూ మంత్రి జగత్‌సింగ్ నేగి సమర్థించారు. ఇదేమీ చెడు సాంప్రదాయం కాదని ఆయన మాజీ సీఎం వ్యాఖ్యలను కొట్టిపారేసారు. ప్రకృతి వైపరీత్యాల్లో కాలిబారి మందిర్ 25 లక్షల రూపాయల విరాళం2020లోనే అందించిందని గుర్తుచేసారు. ఆర్థిక సంక్షోభంలో ఉన్న హిమాచల్‌ప్రదేశ్‌లో ముఖ్యమంత్రి సుకు నిర్వహించిన కేబినెట్ సమావేశంలో జీతాలు, టిఎడిఎలు రెండు నెలలపాటు తీసుకోకూడదని నిర్ణయించారు. ఇది కేవలం చిన్న మొత్తమే అయినా ఇదే స్ఫూర్తిగా మరిన్ని రావచ్చుని ఎమ్మెల్యేలు కూడా ఇలాగే నిర్ణయం తీసుకోవాలని సీఎం సుకు కోరారు.



# యుఎస్‌ను కుదిపేసిన సెక్స్ కుంభకోణంలో..మరో లిస్ట్!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 28:** అమెరికాను కుదిపేసిన సెక్స్ కుంభకోణాన్ని ట్రంప్ సర్కారు మరోసారి తెరపైకి తెచ్చింది. ప్రముఖ పెట్టుబడిదారుడు జెఫ్రీ ఎప్‌స్టీన్ పాల్పడిన ఈ దారుణానికి సంబంధించిన కీలక పత్రాలను ఆ దేశ జస్టిస్ డిపార్ట్‌మెంట్ విడుదల చేసింది. దీనికి 'ది ఎప్‌స్టీన్ ఫైల్స్ : ఫేజ్ 1' అని పేరు పెట్టింది. ఇప్పటికే పలు విడతలుగా ఈ కుంభకోణంలోని ఫైల్స్ బహిర్గతం అయ్యాయి. తాజాగా వెల్లడైన వాటిలో కొన్ని కొత్త అంశాలున్నాయి. కాంటాక్ట్ లిస్ట్ జాబితా, ఫ్లైట్ లాగ్ సమాచారం, అతడికి వ్యతిరేకంగా సేకరించిన ఆధారాలు ఉన్నాయి. తాజా జాబితాల్లో ఇంగ్లిష్ రాక్‌బ్యాండ్ రోలింగ్ స్టోన్ సభ్యుడు మైక్ జాగర్, ప్రముఖ పాప్ గాయకుడు మైఖేల్ జాక్సన్, యాక్టర్ అలెక్ బాల్డ్‌విన్, అమెరికా ఆరోగ్య శాఖ మంత్రి ఆర్‌ఎఫ్ కెన్నడీ జూనియర్ తల్లి ఎథెల్ కెన్నడీ, న్యూయార్క్ మాజీ గవర్నర్ ఆండ్రూ క్యూమో, సూపర్ మోడల్ నవోమీ క్యాంప్‌బెల్ వంటి ప్రముఖుల పేర్లు ఉన్నాయి. ఇక కెన్నడీ కుటుంబానికి చెందిన కెర్రీ టెడ్, డొనాల్డ్ ట్రంప్ మాజీ భార్య ఇవాన ట్రంప్, కుమార్తె ఇవాంక ట్రంప్ పేర్లు కూడా ఉన్నాయి. వీరంతా ఎప్‌స్టీన్ కస్టమర్లు కాదని కాంటాక్ట్ లిస్ట్‌లోని పేర్ల జాబితాగా అధికారులు చెబుతున్నారు. దీంతోపాటు ఎప్‌స్టీన్ వినియోగించే ప్రైవేట్ జెట్ 'లోలితా ఎక్స్‌ప్రెస్' ఫ్లైట్ లాగ్ జాబితాను బహిర్గతం చేసింది. వీటిల్లో అన్ని పేర్లు గతంలో లీకైన వాటిల్లో ఉన్నాయి.



**కుంభకోణం ఇదీ:** ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణం అగ్రరాజ్యాన్ని కుదిపేసిన విషయం తెలిసిందే. పేద, మధ్యతరగతి బాలికలు, యువతులకు భారీ మొత్తం ఆశ చూపించి ఫ్లోరిడా, న్యూయార్క్, వర్జిన్ ఐలాండ్స్, మెక్సికోల్లోని నివాసాలకు పిలిపించి అఘాయిత్యాలకు పాల్పడేవాడనేది ప్రధాన ఆరోపణ. బాధితురాలికి కొంత డబ్బు ఇచ్చి, మరో యువతిని ఆ బంగ్లాకు తెస్తే ఇంకొంత కమీషన్ ఇస్తానని ఆశ చూపేవాడిన అప్పట్లో బయటపడింది. దాదాపు రెండు దశాబ్దాల పాటు సాగిన ఈ చీకటి వ్యవహారం 2005లో బట్టబయలైంది. నిందితుడిని అప్పుడు అరెస్టు చేసి కొన్ని నెలలు జైల్లో ఉంచారు. 2019లో 'మీ టూ' ఉద్యమం సమయంలో మరోసారి ఎప్‌స్టీన్‌పై ఆరోపణలు రావడంతో అతడిని అరెస్టు చేశారు. అదే యేడాది ఆగస్టులో అతడు జైల్లోనే అనుమానాస్పద స్థితిలో మరణించాడు. అది ఆత్మహత్యగా పోలీసులు తేల్చారు. ఎప్‌స్టీన్ మాజీ స్నేహితురాలు మాక్స్‌వెల్ ఈ దారుణాలకు సహకరించడంతో ఆమె ఇదివరకే 20 యేళ్ల జైలు శిక్షపడింది.



# సిద్ధరామయ్యకూ 'శీష్‌మహల్'!

## ప్రజాధనం దుర్వినియోగమంటూ బిజెపి ఆరోపణలు!

**బెంగళూరు, ఫిబ్రవరి 28:** ఇప్పటికే ముడా స్కాంలో ఆరోపణలు ఎదుర్కొంటున కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మరో వివాదంలో ఇరుక్కున్నారు. ఆయన అధికారిక నివాసాన్ని 'శీష్ మహల్' తరహాలో పునరుద్ధరించడానికి ప్రజా పనుల విభాగం దాదాపు రూ.2.6 కోట్లు ఖర్చు చేసినట్లు ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఒకవైపు ప్రభుత్వం వద్ద నిధులు లేవని పేర్కొంటూ మరో వైపు అధికారులు అనవసర ఖర్చులు చేస్తున్నారని బిజెపి ఎమ్మెల్యే ఉదయ్ గరుడాచార్ విమర్శించారు. రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన మిగతా పనులు పూర్తిచేసిన తర్వాత ముఖ్యమంత్రి తన సొంత పనులు చేసుకోవడంపై దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ నిధులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం వాటిని ఇతర ప్రయోజనాలకు మరలిస్తుందని అన్నారు. ప్రభుత్వం ఇదేవిధంగా వ్యవహరిస్తే రాష్ట్ర అభివృద్ధి కుంటుపడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎం అధికారిక భవనం పునరుద్ధరణలో భాగంగా రూ.1.7కోట్లను హెల్పర్ రూమ్‌లు, ఇతర నిర్మాణాలకు కేటాయించగా, రూ.89 లక్షలను ఎలక్ట్రికల్ అప్‌గ్రేడ్, ఎయిర్‌కండిషనింగ్ మొదలైన సదుపాయాల కోసం వినియోగించినట్లు ఆర్థిక శాఖ నుంచి నివేదికలు వెలువడడంతో ప్రతిపక్ష నేతలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ భూముల వ్యవహారంలో అక్రమాలకు పాల్పడినట్లు కర్ణాటక సిఎం సిద్ధరామయ్య ఇప్పటికే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ముఖ్యమంత్రి, ఆయన సతీమణి పార్వతి, బావమరిది మల్లికార్జునపై కేసులు నమోదు కావటం, లోకాయుక్త ఎస్పి టి.జె.ఉద్దేశ్ నేతృత్వంలో విచారణ ప్రారంభమైంది. అయితే తాజాగా దీనిపై విచారణ జరిపిన లోకాయుక్త పోలీసులు ఆయనకు వ్యతిరేకంగా ఆధారాల్లేవని పేర్కొన్నారు.

# ఉగ్రవాద సంస్థలు హమాస్, లష్కరే గ్రూప్‌లకు యుఎస్ ఎయిడ్!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 28:** అంతర్జాతీయ అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థికసాయం అందించే యుఎస్ ఎయిడ్ ద్వారా వృథా ఖర్చులు ఎక్కువవుతున్నాయని, అది నేరగాళ్ల సంస్థ అని ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే పలుమార్లు ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా వేలమంది యుఎస్ ఎయిడ్ ఉద్యోగులపై ట్రంప్ వేటు వేశారు. అయితే యుఎస్ ఎయిడ్ ఫెడరల్ ఉద్యోగులపై హౌస్ కమిటీ విచారణ సందర్భంగా సమర్పించిన నివేదికలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. 2023 అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి చేసినప్పటి నుంచి ఇప్పటివరకు యుఎస్‌ఎయిడ్ నుంచి ఆ ఉగ్రవాద సంస్థకు 2 బిలియన్ డాలర్ల ఆర్థికసాయం అందినట్లు నివేదికలు పేర్కొంటున్నాయి.

అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ పాలనలో ఈ నిధులు కేటాయించినట్లు వెల్లడించింది. ఈ సంస్థ నుంచి భారత్ వ్యతిరేకి, యుఎస్ ఉగ్ర సంస్థగా ముద్ర వేసిన ఫలా ఎ ఇన్సానియత్ ఫౌండేషన్‌కు (ఎఫ్ఐఎఫ్) సైతం నిధులు వెళ్లాయని.. ఇది పాకిస్థాన్‌లోని లష్కరే తోయిబా కోసం పనిచేసే ఓ విభాగమని నివేదికలు వెల్లడించాయి. 26/11 ముంబయి ఉగ్రదాడి సహా దేశవ్యాప్తంగా పలు ఉగ్రదాడులకు ఎల్‌టిఇ బాధ్యత బాధ్యత వహించిన విషయం తెలిసిందే. వీటిపై అగ్రదేశం నిషేధం విధించినప్పటికీ యుఎస్‌ఎయిడ్ ఈ సంస్థలకు నిధులు సమకూరుస్తుండడం గమనార్హం.

యుఎస్‌ఎయిడ్‌కు మిషిగాన్‌లోని ఇస్లామిస్ట్ స్వచ్ఛంద సంస్థ హెల్పింగ్ హ్యాండ్ ఫర్ రిలీఫ్ అండ్ డెవలప్‌మెంట్ (హెచ్‌హెచ్‌ఆర్‌డి)తో సంబంధాలు ఉన్నాయని దీని ద్వారా ఉగ్రవాద సంస్థ ఎఫ్ఐఎఫ్ సహా పలు జిహాదీ సంస్థలకు నిధులు మంజూరు చేసిందని మిడిల్ ఈస్ట్ నిపుణుడు అమ్జద్ తాహా వెల్లడించారు.



డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఖర్చులను తగ్గించడానికి పనిచేస్తున్న మస్క్ నేతృత్వంలోని డోజ్ అనేకమంది ఉద్యోగులను తొలగించింది. అయితే యుఎస్‌ఎయిడ్ ద్వారా అనవసర వృథా ఖర్చులు పెరుగుతున్నాయని మస్క్ ఆరోపించగా ఆయన వ్యాఖ్యలను ట్రంప్ సమర్థించారు. యుఎస్ ఎయిడ్ ద్వారా ప్రపంచ దేశాలకు అమెరికా అందిస్తున్న సాయాన్ని నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు.

# నా చావుతోనైనా మగాళ్లగురించి పట్టించుకోండి!

## కదిలించిన టిసిఎస్ టెక్కీ ఆత్మహత్యకు ముందు విడియో



**ఆగ్రా(యుపి),ఫిబ్రవరి28:** వివాహ వ్యవస్థలో దాంపత్య జీవితంలో భార్యాభర్తల్లో తప్పులన్నీ భర్తలవైపే చూపిస్తున్నారని, మగాళ్లగురించికూడా ఈ వ్యవస్థ పట్టించుకోవాలని టిసిఎస్ టెక్కీ ఆత్మహత్యచేసుకుంటూ రూపొందించిన విడియోలో వెల్లడించడం సంచలనం కలిగించింది. మానవ్ శర్మ అనే ఈ టిసిఎస్ ఉద్యోగి తన ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈనెల 24వ తేదీనే ఈ సంఘటన జరిగింది. ఆ తర్వాత శర్మ సోదరి మానవ్‌శర్మ ఫోన్‌నుంచి విడియోను గుర్తించి వాటిని పోలీసులకు పంపించి ఫిర్యాదుచేసింది. తనపై తన భార్య అమానవీయంగా వ్యవహరించిందని, తన భార్యవల్లనే చనిపోతున్నానని పేర్కొంటూ విడియో చిత్రీకరిస్తూ ఆత్మహత్యఉ పాల్పడ్డాడు. ఏడునిమిషాల విడియోలు తన బాధతలన్నింటినీ చెప్పుకున్నాడు. తన భార్య వేరొకరితో రొమాన్స్ చేస్తోందని, ఇది ఎంతమాత్రం సహించలేక పోయానని అధికారులకు ఈ విడియోలోనే వాంగ్మూలం ఇస్తున్నానని చెప్పాడు. చట్టాలు మగాళ్లను కూడా రక్షించేందుకు పూనుకోవాలని ప్రాధేయపడినట్లు కనిపిస్తోంది. సమయం అందరికీ వస్తుంది అప్పుడు ఎవ్వరూ మగాళ్లని విమర్శించలేరని ఆ విడియోలో గద్గద స్వరంతో చెపుతున్నట్లు ఉంది. నాభార్య వేరొకరితో ఉంది కానీ నేనేం చేయను. నేను చనిపోవడం తప్ప మరేం చేయాలి అంటూ వ్యాఖ్యలు చేసాడు. నేను పోతున్నా కనీసం మగాళ్లగురించి ఇప్పటినుంచయినా పట్టించుకోండి అంటూ విడియోను ఫోన్‌లో రికార్డు చేసి చనిపోయినట్లు తేలింది. రానురాను మగాళ్లందరూ ఏకాకులుగా మారిపోతున్నారని, నేను వెళ్లిన తర్వాత అయినా మగాళ్ల సంక్షేమం పట్టించుకుంటారని ఆశిస్తున్నా, అసలు నేను ఇప్పటికే ఆత్మహత్య చేసుకుని ఉండాల్సింది అంటూ బాధను వెళ్లగక్కాడు. అయితే భర్త చేసిన ఆరోపణలపై శర్మ భార్య నికిత అవన్నీ నిజం కాదని కొట్టివేసింది. తనను తాగివచ్చి తరచూ కొట్టేవాడని, హింసించేవాడని, అత్తమామలకు కూడా చెప్పానని, ఆయన సోదరికి కూడా వివరించానని అయినా పరిస్థితుల్లో మార్పులేదని వెల్లడించింది. తనను కొట్టి హింసించి మా తల్లితండ్రుల వద్ద వదిలేసి వెళ్లాడని ఆయన ఆత్మహతకు తాను కారణం కాదంటూ మరో విడియోలో పేర్కొంది. పోలీసులు మాత్రం శర్మ సోదరి అందించిన విడియో ఆధారంగా నికితపై కేసులు నమోదు చేసారు. ఇరువైపులా సమగ్ర దర్యాప్తు జరుపుతామని ప్రకటించారు.

# బంగ్లాదేశ్ పాఠ్యాంశాల్లో మార్పులు

## ఇందిరాగాంధీ ఫొటో తీసేసి.. భారత్ పాత్ర తగ్గింపు



**ఢాకా, ఫిబ్రవరి 28:** రానున్న విద్యా సంవత్సరానికి గానూ పాఠశాల విద్య పాఠ్యాంశాల్లో కీలక మార్పులు చేసింది బంగ్లాదేశ్ నేషనల్ కరికులమ్ అండ్ టెక్స్ట్‌బుక్ బోర్డు. అన్ని పాఠ్య పుస్తకాల్లో నుంచి మాజీ ప్రధాని షేక్ హసీనా అనే పేరును పూర్తిగా తొలగించింది. దీంతోపాటు బంగబంధు షేక్ ముజిబుర్ రెహమాన్, భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రాలను కూడా తొలగించడం చర్చనీయాంశమైంది. అంతేగాక, బంగ్లా స్వాతంత్ర్య ఉద్యమంలో భారత్ పాత్రను తగ్గిస్తూ కొత్త పుస్తకాల్లో మార్పులు చేయడం గమనార్హం. 1972 ఫిబ్రవరి 6న కోల్‌కతా ర్యాలీలో అప్పటి భారత ప్రధాని ఇందిరాగాంధీ, ముజిబుర్ రెహమాన్ పాల్గొని ప్రసంగించారు. ఆ తర్వాత అదే యేడాది మార్చిలో ఇందిర ఢాకాలో పర్యటించారు. ఈ రెండు సంఘటనలకు సంబంధించి ఫొటోలు ఇప్పటివరకు చరిత్ర పుస్తకాల్లో ఉండగా.. సవరించిన పాఠ్యాంశాల్లో వీటిని తొలగించారు. అయితే 1971 నాటి యుద్ధంలో భారత ఆర్మీ, ముక్తివాహిని పాల్గొన్న అంశాలు, ఆ యేడాది డిసెంబరు 16న పాక్ సైన్యం లొంగిపోయిన దృశ్యాలను కొత్త సిలబస్‌లో కొనసాగించారు.

ఇక, బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం రావడానికి భారత్ కారణమంటూ గతంలో దేశ చరిత్రలో పేర్కొన్నారు. తాజా సవరణల్లో ఈ అంశాన్ని మార్చారు. తొలుత భూటాన్ తమకు సాయం చేసినట్లు పేర్కొన్నారు. అంతకుముందు అన్ని పాఠ్యపుస్తకాల వెనక పేజీలో మాజీ ప్రధాని షేక్ హసీనా సందేశం ఉండగా.. కొత్త పుస్తకాల్లో దాన్ని తొలగించారు. ఆమె తండ్రి రెహమాన్ నాయకత్వాన్ని కీర్తిస్తూ రాసిన అంశాలను కూడా తగ్గించారు. దాని స్థానంలో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న ఇతర రాజకీయ నేతల ప్రస్తావనను చేర్చారు.

తాజా సవరణలతో ప్రైమరీ, సెకండరీ, ఉన్నత విద్యకు సంబంధించిన 441 పుస్తకాల్లో మార్పులు చేయాల్సివస్తోంది. 2025 విద్యా సంవత్సరానికి గానూ 40 కోట్లకుపైగా కొత్త పుస్తకాలను ముద్రించనున్నట్లు తాత్కాలిక ప్రభుత్వంలోని విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. దీనిపై ఎన్‌సిటిబి ఛైర్‌పర్సన్ రేజుల్ హసన్ మాట్లాడుతూ.. 2012 కరికులమ్ ఫ్రేమ్‌వర్క్‌కు అనుగుణంగా సవరణలు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని మార్పులు తీసుకురానున్నట్లు పేర్కొన్నారు.

# ఉత్తరాఖండ్‌లో విరిగిపడిన మంచు చరియలు

## 41 మందికిపైగా చిక్కుకున్న కార్మికులు

**డెహ్రాడూన్, ఫిబ్రవరి 28:** ఉత్తరాఖండ్‌లో పెను ప్రమాదం జరిగింది. కొన్నిరోజులుగా భారీగా మం చుకురుస్తుండటంతో శుక్రవారం ఉదయం మంచు చరియలు విరిగిపడ్డాయి. వాటికింద పదుల సంఖ్యలో కార్మికులు చిక్కుకుపోయారు. బద్రీనాథ్‌ధామ్‌లోని జాతీయ హైవేపై ఈ దుర్ఘటన జరిగింది. పోలీసులు, బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ సిబ్బందిఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలుచేపట్టారు. కార్మికులు అక్కడ రోడ్డునిర్మాణపనులు చేస్తుండగాప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. బద్రీనాథ్‌కు సమీపంలో ఉన్న మనా గ్రామంలోని బిఆర్ఒ క్యాంప్‌కు సమీపంలోనే ఈదుర్ఘటన జరిగింది. మొత్తం 57 మంది కార్మికులు మంచు చరియల కింద చిక్కుకుపోయినట్లు బిఆర్ఒ ఈఈ సిఆర్‌మీనా తెలిపారు. వారిలో 16 మందిని రక్షించి క్యాంప్‌కు తరలించారు. వీరిలోనలుగురిపరిస్థితి విషమంగా ఉంది. మిగిలిన 41 మంది కోసం గాలింపుచర్యలు కొనసాగుతున్నాయి. ఘటనా స్థలంలో అంబులెన్స్‌లు సిద్ధంగా ఉంచామని మంచు దట్టంగా కురుస్తుండటంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతున్నట్లు బిఆర్ఒ అధికారులు వెల్లడించారు. ఈప్రమాదంపై రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కరసింగ్ ధామి స్పందించారు.సహాయక చర్యలు వేగంగా జరుగుతున్నాయని, కార్మికులను సత్వరమే రక్షిస్తామన్నారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్‌తోపాటు



ఆర్మీకూడా రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టింది. ఘటన జరిగిన మనా గ్రామం బద్రీనాథ్‌కు కేవలం మూడు కిలోమీటర్ల దూరంలోనే ఉందని, భారత టిబెట్ సరిహద్దును ఆనుకుని సముద్రమట్టానికి 3200మీటర్ల ఎత్తులో ఉందని బిఆర్ఒ అధికారులు తెలిపారు. ఇదిలా ఉంటే శుక్రవారం అర్ధరాత్రివరకూ 20 సెంటీమీటర్లమేర భారీ వర్షం కురుస్తుందని వాతావరణశాఖ హెచ్చరించింది.

# మూడురాష్ట్రాల్లో వర్షంలా కురుస్తున్న మంచు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:**దేశంలోని మూడు రాష్ట్రాల్లో భారీగా మంచుకురుస్తోంది. జమ్ము కాశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో మంచు తీవ్రంగా కురుస్తున్నది. ఉష్ణోగ్ర తలు కనిష్ట స్థాయికి పడిపోయాయి. అక్కడ రోడ్లన్నీ శ్వేత వర్ణాన్ని తలపిస్తున్నాయి. రోడ్లపై భారీగా హిమపాతం పేరుకుపోవడంతో అధికారులు రహదారులన్నింటినీ మూసివేసారు. జమ్ముకాశ్మీర్‌లో చాలాప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడుతున్నాయి. అప్రమత్తమైన అధికారులు జమ్ముశ్రీనగర్ జాతీయ రహదారిని మూసివేసారు. ఉద్దంపూర్‌వద్ద రహ దారిపై భారీ సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. బార్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ అధి కారులు రోడ్లపై పేరుకు పోయిన మంచును తొలగిస్తున్నారు. హిమాచల్‌ప్రదేశ్‌లోని లేహ్, స్పిటి సహా పలుప్రాంతాల్లో నిరంతరం మంచువర్షంగా కురుస్తోంది. దీనితో ఇళ్లు వాహ నాలు రోడ్లు చెట్లపై దట్టంగా మంచుపేరుకపోయింది. ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్‌లో తాజాగా వర్షం కురిసింది.

# 3వ త్రైమాసికంలో తగ్గిన జిడిపి వృద్ధి

## భారత్ ఆర్థికవృద్ధి 6.2% మాత్రమే

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** భారత్ ఆర్థికవృద్ధి మూడో త్రైమాసికంలో 6.2శాతానికి తగ్గింది. 2024-25 ఆర్థికసంవత్సరంలో ఉత్పత్తి, మైనింగ్ రంగాల్లో పనితీరు మందగించడంవల్లనే మూడో త్రైమాసికంలో వృద్ధి మందగించిందని కేంద్ర అర్థగణాంకశాఖ ప్రకటించింది. అంతకుముందు ఏడాది ఇదే త్రైమాసికంలో 9.5శాతం ఆర్థిక వృద్ధిని సాధించింది. భారత ఆర్థికవృద్ధి జులై సెప్టెంబరుత్రైమాసికంలో 5.6శాతంగా ఉన్నట్లు తేలింది. అర్థగణాంకశాఖ రెండో ముందస్తు అంచనాల్లో దేశ ఆర్థికవృద్ధి 2024-25 సంవత్సరంలో 6.5శాతం ఉంటుందని అంచనా



వేసింది. అంతేకాకుండా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆర్థికవృద్ధి పరంగా తొలివిడత వేసిన ముందస్తు అంచనాలు ఈ ఏడాది జనవరిలో విడుదలచేసింది. ఎన్‌ఎస్‌ఒ సవరించిన జిడిపి వృద్ధి ఈ ఆర్థిక సంవత్సరానికిగాను 9.2 శాతంగా ఉంటుందని, అంతకుముందు 8.2 శాతంగా ఉంటుందని ప్రకటించింది.

1-03pg6exHMNWJQE.qxd:1-03pg6exHMNWJQE.qxd 01/01/01 9:50 AM Page 1



## దక్షిణాది నుంచి పశ్చిమ వెళ్లే 88 రైళ్ల వేగం పెంపు

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త** దక్షిణాది నుంచి పశ్చిమ రాష్ట్రాలకు వెళ్లే 44జతల (88రైళ్లను) రైలు సర్వీసుల వేగాన్ని గంటకు 110నుంచి 130కి పెంచుతూ రైల్వే శాఖ ఆదేశాలు జారీ చేసింది. రాయలసీమ జిల్లాల మీదుగా గల ముంబై-చెన్నై-ముంబై ప్రధాన రైలు మార్గంలో ఇప్పటికే సదరన్ రైల్వే చెన్నై డివిజన్, చెన్నై-రేణిగుంట సెక్షన్‌లో 136కి.మీలతో పాటు దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ రేణిగుంట-గుంతకల్లు-రాయచూరు-వాడి సెక్షన్‌లలోని 412కి.మీలు సెంట్రల్ రైల్వే షోలాపూర్, వాడి-షోలాపూర్-దోన్డ్ సెక్షన్‌లో తాజాగా అందు బాటులో వచ్చిన మరో 337కి.మీలు, వెరసి చెన్నై-దోన్డ్ మార్గంలో మొత్తం 1,012కి.మీలలో 88ప్రయాణికుల రైళ్లు గంటకు 130కి.మీల వేగంతో పరుగెడుతున్నాయి.

## నర్సింగ్ విద్యార్థులకు జర్మన్ భాషలో శిక్షణ

**విజయవాడ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ , ప్రైవేటు విద్యా సంస్థల్లో నర్సింగ్, జీఎన్ఎం, ఏఎన్ఏం కోర్సులు చదివే విద్యార్థులకు జర్మనీ, ఐరోపా దేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా శిక్షణ ఇచ్చేందుకు స్కిల్ బీ సంస్థతో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్ ఆధ్వర్యంలో ఇరుపక్షాలు ఎంఓయూపై సంతకాలు చేశాయి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జర్మనీ ఆసుపత్రుల్లో 3 లక్షల నర్సింగ్ ఉద్యోగుల కొరత ఉంది. అక్కడి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుంది. ఈ శిక్షణ వల్లఏటా వెయ్యిమంది నిర్సంగ్ విద్యార్థులకు జర్మనీలో అత్యుత్తమ వేతన ప్యాకేజీతో ఉద్యోగాలు లభిస్తాయి అని తెలిపారు. అనంతరం స్కిల్ బీ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ సహవ్యవస్థాపకులు వింజమూరి రవిచంద్ర గౌతమ్, సీఈఓ ఉజ్వల్ చౌహాన్ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా ఇప్పటి వరకు 10వేల మందికి పైగా విదేశీ ఉద్యోగాలు కల్పించామని చెప్పారు. జర్మనీ, పోలాండ్ హాంగేరీ, లిథువేనియా, లాట్వియా ఇతర తూర్పు ఐరోపా దేశాలకు తమ సంస్థ ద్వారా అభ్యర్థులను పంపిస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలతోపాటు ఉమ్మడి తూర్పుగోదావరి, విజయనగరం, శ్రీకాకుళం పరిసర ప్రాంతాల్లోని 4వేల మందికిపైగా నర్సింగ్ విద్యార్థులకు జర్మన్ భాషలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

## చంద్రగిరి పంచాయతీ ఇఒపై ఎసిబి కొరడా

### - ఎం.బుక్ ఎంట్రీకి రూ.50 వేలు డిమాండ్

**చంద్రగిరి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** చంద్రగిరి పంచాయతీ ఈఓ మహేశ్వరయ్యపై అవినీతి నిరోధకశాక (ఏసిబి) అధికారులు కొరఢాఝుళిపించారు. ఏసిబి అడిషనల్ ఎస్పీ విమల కుమారి అందించిన వివరాల మేరకు.. చిన్నగొట్టిగల్లుకు చెందిన కాంట్రాక్టర్ దినేష్ రెడ్డి చంద్రగిరిలో సచివాలయ భవనాన్ని నిర్మించాడు. ఇందుకు సంబంధించిన రూ.6 లక్షలు బిల్లుల మంజూరుకు ఎం.బుక్ ఎంట్రీ చేయడానికి పంచాయతీ ఈఓను సంప్రదించాడు. అయితే తనకు రూ.50 వేలు చెల్లించాలని కోరినట్లు బాధితుడు ఏసిబి అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఈ విషయమై రెండు మూడు రోజులుగా ఏసిబి అధికారులు ప్రత్యేక నిఘా పెట్టి బాధితుడికి అండగా నిలిచారు. ఆ మేరకు రూ.50 వేలు బాధితుడి ద్వారా పంచాయతీ ఈఓకు చెల్లించడానికి పంపించారు. పేరూరు వద్దగల ఓ అపార్ట్‌మెంట్ వద్ద ఈఓకు డబ్బులు అందిస్తుండగా ఏసిబి అధికారులు పట్టుకున్నారు.

అక్కడి నుండి చంద్రగిరి పంచాయతీ కార్యాలయానికి తీసుకువచ్చి విచారణ జరిపారు. అనంతరం రిమాండ్‌కు తరలించారు. చంద్రగిరి పంచాయతీ కార్యాలయంలో ఏసిబి అధికారులు దాడులు నిర్వహిస్తున్నట్లు పంచాయతీలో దావానంలా వ్యాపించింది.

# జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా నిలవాలి



### స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాల భర్తీ టిటిడి ఉద్యోగుల క్రీడాపోటీల్లో చైర్మన్ బిఆర్ నాయుడు

**తిరుమల,ఫిబ్రవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ టిటిడిలో పనిచేస్తున్న ఉద్యోగులుజాతీయ, అంతర్జాతీయ క్రీడలలో విజేతలుగా నిలిచే స్థాయికి తయారుకావాలని టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు కోరారు. టిటిడిలో స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాల భర్తీ ద్వారా యువతకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఉద్యోగుల కోసం స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఉద్యోగుల సంక్షేమం వారి మానసిక వికాసం కోసం 1977 నుండి ప్రతి సంవత్సరం ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర్వహించడం సంతోషమన్నారు. తిరుపతి టిటిడి పరిపాలన భవనం మైదానంలో శుక్రవారం ఉద్యోగుల వార్షిక క్రీడా పోటీలు ప్రారంభ మయ్యాయి. టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, టిటిడి ఉద్యోగ సంఘాల నాయకులు డాక్టర్ తలారి రవి, డిఎల్ఓ వరప్రసాద్ రావు, విజిఒ సదాలక్ష్మి, డిప్యూటీ ఇఒలు ఆనంద రాజు, దామోదరం, గోవింద రాజన్, దేవేంద్రబాబు, ఉద్యోగులతో కలిసి టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు పావురాలను, బెలూన్‌లను ఎగరవేసి క్రీడలు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు మాట్లాడుతూ ప్రతి ఏడాది ఆటలపోటీలు నిర్వహించడం వల్ల ఉద్యోగులు శారీరకంగా ధృ ఢంగా ఉంటారన్నారు. వచ్చే ఏడాదికి యువతతో పటిష్ట బృందాలను తయారు చేయాలని సూచిం చారు. టిటిడి ఇఒ శ్యామలరావు మాట్లాడుతూ లక్షలాది మంది భక్తులను విశేష సేవలందిస్తున్న ఉద్యోగులు పనిఒత్తిడి, మానసిక ఒత్తిడి నియంత్రించడానికి క్రీడలు దోహదపడతా యన్నారు. ఉద్యోగుల సమిష్టి కృషితో శ్రీవారి బ్రహ్మోత్సవాలు, పద్మావతి బ్రహ్మోత్సవాలు, వైకుంత ఏకాదశి, రథ సప్తమి విజయవంత మైందన్నారు. ప్రతిరోజు ఉద్యోగులు క్రీడలలో భాగస్వాములు కావాలని దీనిద్వారా క్రమశిక్షణ, మానసిక ఉల్లాసం, శారీరక ధృడత్వం పెరుగుతుందన్నారు. ఈ పోటీల్లో ప్రతిఒక్కరు పాల్గొనాలని, మొదటి స్థానం 2 వేలరూపాయలు, రెండవ స్థానం 1800 రరూపాయలు, మూడోస్థానం 1600 రూపాయల విలువైన బ్యాంక్ గిఫ్ట్ కార్డులు అందజేస్తామన్నారు. అదనపు ఇఒ వెంకయ్య చౌదరి మాట్లాడుతూ టిటిడి ఉద్యోగులు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ వృత్తిలో మెరుగైన సేవలు అందించాలని కోరారు. టిటిడి లో ప్రతిఒక్కరూ ఒత్తిడిని నియంత్రించుకుని క్రీడా స్పూర్తితో భక్తులకు సేవలందించాలని సూచిం చారు. అంతకుముందు క్రీడాకారులైన ఉద్యోగుల టీంను పరిచయం చేసుకుని మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు.

## శ్రీకాళహస్తీశ్వరునికి, గణనాధుని పట్టువస్త్రాల బహూకరణ



కాణిపాకం దేవస్థాన తరపున పట్టు వస్త్రసాలను ఊరేగింపుగా తీసుకెలుతున్న ఆలయ ఈఓ పెంచల దంపతులు, అర్చకులు.

**కాణిపాకం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలను పుర స్కరించుకుని కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం తరపున శుక్రవారం పట్టు వస్త్రాలను సమర్పించారు. ప్రతిఏటా బ్రహ్మోత్సవాల సందర్భంగా కాణిపాకం దేవస్థానం తరపున స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించడం ఆనవాయితీ. ఈమేరకు బ్రహ్మోత్స వాల్లో భాగంగా కాణి పాకం దేవస్థానం తరపున శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామివార్లకు పట్టు వస్త్రాలను సమరి ్పంచారు. కాణిపాకం ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ దంపతులు, ఆలయ అధికారులు, అర్చకులు శ్రీకాళహస్తి చేరుకుని స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించారు. పట్టువస్త్రాలను సమర్పించేందుకు శ్రీకాళహస్తి దేవస్థానంకు చేరుకున్న వీరికి ఆలయ ఈఓ బాపిరెడ్డి, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వీరు మంగళవాయిద్యాల నడుమ పట్టువస్త్రాలను ఊరేగింపుగా తీసుకువెళ్ళి ఆలయంలో అందజేశారు. వీటిని స్వామి, అమ్మవార్లకు అలంకరించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో శ్రీకాళహస్తి డిప్యూటి ఈఓ ఎస్ఆర్.కృష్ణారెడ్డి,ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, కాణిపాకం ఆలయ సూపరెండెంట్‌లు కోదండపాణి, వాసు,అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తీశ్వరస్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించేందుకు వెళ్ళిన కాణిపాకం ఆలయ ఈఓ పెంచల కిషోర్ దంపతులు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి శ్రీకాళహస్తి ఈఓ బాపిరెడ్డి, అర్చకులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి అనంతరం స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను, స్వామి, అమ్మవార్ల చిత్రపటాలను అందజేశారు.

## భారత్‌కు పేటెంట్లు సాధించడంలో యువత కీలకం : రిటైర్డ్ ప్రొఫెసర్ పుల్లయ్య





రిటైర్డ్ ప్రొఫెసర్ పుల్లయ్యను సన్మానిస్తున్న దృశ్యం

**అనంతపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లాలోని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో నేషనల్ సైన్స్‌డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇండియన్ బోటని అసోషియేషన్ మాజీ అధ్యక్షులు, బోటనీ రిటైర్డ్ ప్రొఫెసర్ ఆచార్య పుల్లయ్య ముఖ్య వక్తగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆచార్య పుల్లయ్య మాట్లాడుతూ.. ప్రతి ఒక్క విద్యార్థి పుస్తకాలను చదవడం, రాయడం అలవాటుగా చేసుకోవాలని తెలిపారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత్ విపరీతంగా అభివృద్ధి చెందుతుందని ఈ అభివృద్ధికి యువత ముఖ్యంగా భాగస్వామ్యం వహించడం ఆనందంగా ఉంటుందని వారు తెలిపారు. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం నుంచి అనేక మంది పరిశోధకులు దేశంలో మంచి స్థానంలో ఉన్నారని తెలిపారు. పేటెంట్లను సాధించడంలోనూ, భారతదేశాన్ని అగ్రగామిగా నిలపడంలోనూ యువత యొక్క ప్రాముఖ్యత ఎక్కువగా ఉందని వారు అభిప్రాయ పడ్డారు. రిజిస్ట్రార్ రమేష్‌బాబు మాట్లాడుతూ.. పుల్లయ్య చేసిన సేవలను కొనియాడారు. 150 పుస్తకాలను ప్రచురించడం చాలా గొప్ప విషయమని వారు తెలిపారు. విద్యార్థులందరూ క్రమశిక్షణతో మెలగాలని శాస్త్ర డిపార్ట్‌మెంట్ సాంకేతిక రంగాలలో అగ్ర పదానికి చేరుకోవాలని వారు తెలిపారు. ప్రిన్సిపాల్ ఆచార్య నరసింహ సివి.రామన్ జీవిత చరిత్ర గురించి వివరించారు.



సచివాలయంలోనిచైర్మన్ పేషీలో విలేకరులతో మాట్లాడుతున్న లంకా దినకర్

## ఆర్థిక అభివృద్ధి సుస్థిరతను బడ్జెట్‌లో చూపించారు

### -20సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్

**సచివాలయం,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త :** విద్య,వైద్య,వ్యవసాయం,అభివృద్ధి మరియు సామాజిక సంక్షేమ ప్రాధాన్యతతో వికసిత భారత్‌లో స్వర్ణాంధ్రను భాగస్వామ్యం చేసే బడ్జెట్‌లా ఉందని 20సూత్రాల అమలు చైర్మన్ లంక దినకర్ తెలిపారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం విధ్వంసం ఆనవాళ్ళను చెరిపే స్వర్ణాంధ్ర సాధన పూర్తి స్థాయి తొలి బడ్జెట్ 2025-26ను ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టారు.అభివృద్ధి మరియు సంక్షేమం రెండు కళ్ళులాగా 3.22లక్షల కోట్ల రూపాయల బెడ్జెట్‌లో ప్రతిబిం బించాయి. కేంద్రప్రభుత్వ సహకారంతో అమరావతి నిర్మాణం బడ్జెట్‌తో సంబంధం లేకుండా స్వయం వనరుల కల్పన ద్వారా పూర్తి అని చెప్పగడం ద్వారా గత ప్రభుత్వం నిధులు లేవని చేసిన ప్రచారం తప్పని తేలింది.పోలవరం మొదటి దశ పూర్తి కి 6,705వేల కోట్లు అవసరమైన కేటాయింపులు బడ్జెట్‌లో చేయడం ద్వారా కేంద్రప్రభుత్వం నిధుల సద్వినియోగం స్ఫూర్తి ప్రతిబింభిస్తుంది.పోలవరం బనకచర్ల ద్వారా 2,800టిఎంసిల నీరు తరలిపు ప్రణాళికల ద్వారా రాష్ట్రంలో కరువుపోతుంది. ఎన్నికల హామీలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రతి విద్యార్థి తల్లికి 15వేలు, "తల్లికి వందనం" కోస ం 9407కోట్లు కేటాయించినట్లు తెలిపారు.

# తిరుమల సమాచారం

## శాస్త్రోక్తంగా త్రిశూల స్నానం



**తిరుమల,ఫిబ్రవరి 28ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలోని తిరుపతిలో ఉన్న ప్రముఖ శైవాలయం కపిలేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఉదయం త్రిశూల స్నానంతో ముగిసాయి. ఉదయం 6.30 గంటలకు నటరాజస్వామి సూర్యప్రభ వాహనంపై అన్నారావు కూడలి వరకు వెళ్ళి ఆలయానికి చేరుకున్నారు. 9గంటలకు అర్చకులు శాస్త్రోక్తంగా త్రిశూల స్నానం నిర్వహించారు. సాయంత్రంధ్వజావరోహణంతో ఉత్సవాలు ముగింపునకు చేరుకున్నాయి. ఈ కార్యక్రమాల్లో టిటిడి అధికారులు, ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, ఎఇఒ సుబ్బరాజు, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## సీమ మీదుగా హోలీ ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త** రానున్న హోలీ పండుగను పురస్కరించుకుని ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే శాఖ రాయలసీమ జిల్లాల మీదుగా ముంబై-కన్యాకుమారిల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ముంబై వీటి నుంచి కన్యాకుమారి వెళ్లే నెంబర్ 01005 ఎక్స్‌ప్రెస్ ఈ నెల (మార్చి) 10,17వ తేదీల్లో సోమవారం తెల్లవారుజామున (ఆదివారం అర్ధరాత్రి)12-20 గంటలకు బయలు దేరి మంగళవారం మధ్యాహ్నం 12-15గంటలకు కన్యాకుమారి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కన్యాకుమారి నుండి ముంబై వెళ్లే నెంబర్ 01006ఎక్స్‌ప్రెస్ ఈ నెల (మార్చి) 11,18వ తేదీల్లో మంగళవారం మధ్యాహ్నం 2-15గంటలకు కన్యాకుమారి నుండి బయలుదేరి గురువారం తెల్లవారుజామున 4-15గంటలకు ముంబై చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో దాదర్,థానే, కళ్యాణ్,లోనవాల, పూణే, దోన్డ్, షోలాపూర్, కలబురిగి (గుల్బర్గా),వాడి, రాయచూరు, మంత్రాలయం, ఆదోని,గుంతకల్లు, గుత్తి, తాడిపత్రి, ఎర్రగుంట్ల, కడప,రాజంపేట, రేణిగుంట, తిరుత్తణి,కాట్పాడి,వేలూరు కంటోన్మెంట్, తిరువణ్ణామలై, తిరుక్కోవిలూర్, విల్లాపురం, వృద్ధాచలం, అరియలూర్, తిరుచిరాపల్లి, డిండిగల్, కొడైకెనాల్, మదురై, విరుదునగర్, సాతూర్, కోవిల్పట్టి, తిరుణవేళి, వల్లియూరు, నాగర్ కోయిల్‌స్టేషన్లలో నిలుస్తాయి.

## సజావుగా సాగిన చక్రతీర్థ స్నానాలు

### - ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి



**శ్రీకాకుళం (జలుమూరు), ఫిబ్రవరి 28 ప్రభాతవార్త** శ్రీకాకుళం జిల్లా జలుమూరు మండలం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం, దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగం శ్రీమధుకేశ్వర స్వామి వారి త్రిశాల్ చక్రతీర్ధ స్నానాల పుణ్యక్రతువు శుక్రవారం వంశధార నదిలో అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామి వారి దర్శనం, స్నానాలు ఆచరించేందుకు వస్తారని ముందస్తు అంచనా మేరకు జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి ప్రత్యేక కార్యాచరణతో ప్రణాళిక ప్రకారం పటిష్ట భద్రత, కట్టుదిట్టమైన బందోబస్తు మధ్య త్రిశాల్ చక్రతీర్ధ స్నానాల పుణ్యక్రతువు వంశధార నదిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా విజయవంతంగా నిర్వహించామని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి శుక్రవారం ప్రకటన ద్వారా తెలిపారు. అశేష భక్తులు వస్తారని ముందస్తు అంచనా మేరకు పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం సత్ఫలితాలు ఇచ్చాయని పేర్కొన్నారు. స్పెషల్ పార్టీ సివిల్ పోలీసులు, రోప్ పార్టీ పోలీసులు బందోబస్తు మధ్య స్వామి వారి తిరువీధి ఆలయం నుంచి నదికి వెళ్తున్న సమయంలో జిల్లా ఎస్పీ ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూమ్ నందు సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాల ద్వారా ఎప్పటికి అప్పుడు పరిస్థితి సమీక్షించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులకు తగు సూచనలు, సలహాలను ఇస్తు సమన్వయంతో స్వామి వారి పుణ్యస్నానాలు పూర్తయ్యేలా ఎస్పీ చర్యలు తీసుకున్నారు. స్వామి వారు స్నానాలు చేసే నదిలో నాలుగు వరుసల పటిష్ట బారికేడ్లును ఏర్పాటు చేసి భక్తులందరు పుణ్యస్నానాలు ఆచరించేలా పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. డ్రోన్ కెమెరాల పర్యవేక్షణలో చక్ర తీర్ధ స్నానాలు పుణ్యక్రతువు ప్రసారాన్ని ఆలయం వద్ద ఏర్పాటు చేసారు.

## ఉత్పాదక రంగానికి కేటాయింపులు లేవు

### వైఎస్సార్సీ ఎమ్మెల్సీ కుంభా రవిబాబు

**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై పలువు వైకాంగ్రెస్ పార్టీశాసనసభ్యులు విరుచుకుని పడ్డారు.ఎమ్మెల్సీ అంకెలే తప్ప అభివృద్ధి కనిపించని బడ్జెట్ ఇదని కుంభా రవిబాబు ఆరోపించారు. బడ్జెట్ అనేది భవిష్యత్ తరానికి సంబంధించి ఆలోచనలతో కూడుకున్నదై ఉండాలి. ఏ రంగంలోనూ స్పష్టత లేకుండా కేవలం రూ.3.26 లక్షల కోట్లు అంటూ అంకెలను ప్రకటించారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, వెనుకబడిన వర్గాలకు ఎక్కడా బడ్జెట్ కేటాయింపులు సక్రమంగా లేవు. మూలధన వ్యయం గురించి చాలా అస్పష్టంగా పొందు పరిచారు. ఉత్పాదక రంగంపై కేటాయింపులు జరిగితే దానివల్ల అభివృద్ధి సాధ్యమవుతుంది. బడ్జెట్ సమావేశాల్లో బడ్జెట్ లోని డొల్లతనంపై ఖచ్చితంగా ప్రభుత్వంను నిలదీస్తాం. సామాన్య ప్రజానీకానికి ఈ బడ్జెట్ వల్ల ఒరిగేది లేదు. మాటలతో గారడీ చేసిన బడ్జెట్ ఇది. ఏ వర్గానికి ఎటువంటి ప్రయోజనం లేదు.

**మహిళలను వంచించిన కూటమి ప్రభుత్వం - ఎమ్మెల్సీవరుదు కళ్యాణి,**

రాష్ట్ర బడ్జెట్ ప్రజలను తీవ్ర నిరాశకు గురి చేసింది. ప్రజలను నిట్టనిలువునా మోసం చేశారు. గత బడ్జెట్ లోనూ దారుణంగా ప్రజలను మోసం చేశారు. పూర్తి స్థాయిలో ఈ బడ్జెట్ లో అయినా హామీల అమలుకు కేటాయింపులు చేస్తారని ప్రజలు ఆశగా ఎదురుచూశారు. రైతులు, మహిళలు, నిరుద్యోగులను మోసం చేశారు. ఇది పేదల వ్యతిరేక బడ్జెట్. మహిళలకు సూపర్ సిక్స్ లో పెద్దపీట వేస్తున్నామని హామీలు ఇచ్చారు. నేడు బడ్జెట్ లో వాటికి సంబంధించిన కేటాయింపులు కనిపించడం లేదు. మేనిఫేస్టోలో పెట్టిన ఏ అంశాన్ని అమలు చేసే పరిస్థితి లేదు. మహాశక్తి పథకంపై ఎంతో గొప్పగా చెప్పుకున్నారు. ఈ పథకానికి తూట్లు పొడిచారు. సున్నావడ్డీ కింద పదిలక్షల రూపాయల వరకు రుణాలు ఇస్తామన్నారు. ఈ బడ్జెట్ ను చూస్తే రాష్ట్ర పాలన తిరోగమనంలోకి వెడుతోంది.

**సంక్షేమానికి కేటాయింపులు ఏవీ? : బొమ్మి ఇజ్రాయేల్, ఎమ్మెల్సీ**

ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలకు గానూ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఏ మేరకు కేటాయింపులు చేసిందో ఈ బడ్జెట్ లో స్పష్టత ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడి. ఆర్భాటంగా రూ.3.20 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టారు. గత ప్రభుత్వం అప్పులతో ముంచేసిందంటూ ఆరోపణల చేస్తున్నారు.

**ఉద్యోగులను మోసం చేసిన కూటమి ప్రభుత్వం : పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ**

గత ఏడాది ఎన్నికల సందర్భంగా ఉద్యోగులు, నిరుద్యోగులను కూటమి పార్టీలు హామీలతో ఆకట్టుకున్నారు. 2019లో జగన్ గారు ఉద్యోగులకు 29 శాతం ఐఆర్ ప్రకటించారు. 23 శాతం పీఆర్సీని ఇచ్చారు. కూటమి ప్రభుత్వం మంచి ఐఆర్ ఇస్తామని, పీఆర్సీని అమలు చేస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చారు. ఈ బడ్జెట్ లో ఐఆర్ ప్రకటిస్తారు, పీఆర్సీ కోసం కమిటీ వేస్తారని అందరూ ఆశగా ఎదురుచూశారు. యింబర్స్ మెంట్ పెండింగ్ లో పెట్టారు. పరీక్షలు పూర్తవుతున్న నేపథ్యంలో బకాయిలు ఉన్నాయంటూ విద్యాసంస్థల యాజమాన్యాలు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదు. మార్చి 3వ తేదీన వీసీల బలవంతపు రాజీనామాలపై ఆధారాలు బయటపెడతాం రాష్ట్రంలో వీసీల రాజీనామాలపై మంత్రి నారా లోకేష్ కు ఆధారాలు ఇస్తామని చెప్పాం. పంతొమ్మిది మంది వీసీలను బెదిరించి రాజీనామాలు చేయించారు. మూడో తేదీన అన్ని ఆధారాలను సమర్పించబోతున్నాం. వీసీలు ఇచ్చిన రాజీనామాల్లో ఏపీ ప్రభుత్వం నుంచి సూచనలు, ఉన్నత విద్యామండలి చైర్మన్ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు రాజీనామా చేస్తున్నట్లు రాశారు. బలవంతంగా చేయించారనేది దానిని బట్టి అర్థమవుతోంది. వీసీల వద్దకు వెళ్లి టీడీపీ గుండాలు బెదిరించి రాజీనామాలు చేయించారు. దీనికి సంబంధించిన వీడియోలను కూడా సమర్పిస్తాం. ఈ ఘటనలపై మీడియాలో వచ్చి కథనాలు, వీడియోలను కూడా అందచేస్తాం.

## రాజంపేట ఎమ్మెల్యే అమర్‌నాథ్ రెడ్డికి మరో షాక్

### అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు చేసిన అధికారులు

**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి ప్రభుత్వ భూములను ఆక్రమించి కుటుంబ సభ్యుల పేర్లతో కలిసి రిజిస్టర్ కూడ చేసుకున్న డాక్యుమెంట్లను రద్దు చేశారు. మూడు రోజుల క్రితం ప్రభుత్వ భూములను ఆక్రమించి అక్రమ పద్దతుల్లో రెవెన్యూ వెబ్ ల్యాండ్‌లో నమోదు చేశారని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ ఆదేశాలతో రెవెన్యూ వెబ్ ల్యాండ్ నుంచి తొలగించిన విశయం తెలిసిందే. తాజాగా పైన పేర్కొన్న భూములకు సంబంధించే రిజిస్ట్రేషన్ అధికారులు 2023లో 7డాక్యుమెంట్లను రిజిస్టర్ చేశారు. వాటిలో మందపల్లె గ్రామ పొలంలోని సర్వేనెంబర్ 815/ 1లో 3.79ఎకరాలు(డాక్యుమెంట్ నెంబర్ 1767/ 2023), అలాగే 814/4 సర్వే నెంబర్ 5 ఎకరాలు(డాక్యుమెంట్ నెంబర్ 1768), ఆకేపాడు గ్రామ పొలంలోని సర్వే నెంబర్ 56/8లో 5.68ఎకరాలు(డాక్యుమెంట్ 1769), సర్వే నెంబర్ 816/2లో 4.31ఎకరాలు(డాక్యుమెంట్ నెంబర్ 1770), సర్వే నెంబర్ 56/9లో 2.35ఎక రాలు(డాక్యుమెంట్ నెంబర్ 1771), మందపల్లె సర్వే నెంబర్ 814/3లో 4ఎకరాలు(డాక్యుమెంట్ నెంబర్ 1773), సర్వే నెంబర్ 815/2లో 5ఎకరాలు(డాక్యుమెంట్ నెంబర్ 1774) రిజిస్ట్రేషన్ చేశారు. ఇవన్నీ అక్రమ రిజిస్ట్రేషన్లే అని రెవెన్యూ అధికారుల విచారణలో తేలింది. ఈ మేరకు జాయింట్ కలెక్టర్ పైన పేర్కొన డాక్యుమెంట్లను రద్దు చేయాలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు రాజంపేట తహసీల్దార్ పీర్ మున్నీ రాజంపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి పైన పేర్కొన్న 7డాక్యుమెంట్లను రద్దు చేసే ప్రక్రియను పూర్తి చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు అక్రమ భూముల రిజిస్ట్రేషన్ రద్దు చేసినట్లు నివేదిక పంపారు. ప్రభుత్వ భూములను ఆక్రమించడమే కాకుండా ఆ భూములను అమర్‌నాథ్ రెడ్డి తన భార్యకు ఆయన సోదరుడు అనిల్‌కుమార్ రెడ్డి ఆయన భార్య సృజనకు అమ్మినట్లు రిజిస్ట్రేషన్ చేశారు.

కూటమి ప్రభుత్వం తొలి బడ్జెట్ సంఖ్య ఘనం కేటాయింపులు శూన్యం- పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి: కూటమి ప్రభుత్వం తొలి బడ్జెట్ సంఖ్య ఘనం కేటాయింపులు శూన్యమంటూ ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శలు గుప్పించారు. అంతా అంకెల గారడి అని అభూత కల్పనగా చెప్పుకొచ్చారు. దశ దిశ లేని.. పస లేని బడ్జెట్ ఇది అంటూ వ్యాక్ష్యలు చేశారు. రాష్ట్రం గుల్ల.. బడ్జెట్ అంతా డొల్ల అని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా, ఎన్నికల వాగ్దానాలను పూర్తిగా విస్మరించారన్నారు. సూపర్ సిక్స్ పథకాలకు పంగనామాలు పెట్టారంటూ మండిపడ్డారు. ఇతర హామీలకు ఎగనామం పెట్టారని అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కాదని.. ముంచే ప్రభుత్వం అని తొలి బడ్జెట్‌తనే నిరూపితం అయ్యిందని తెలిపారు. సూపర్ సిక్స్ సూపర్ ఫ్లాప్ అంటూ దుయ్యబట్టారు. అన్నదాత సుఖీభవ పథకానికి కేవలం రూ.6,300 కోట్లు కేటాయించడం అరకొరనే అని అన్నారు. రాష్ట్రంలో 54 లక్షల మంది రైతులు ఎదురుచూస్తుంటే రూ.11 వేల కోట్లు నిధులు కావాల్సి ఉంటే.. కేంద్రం ఇచ్చే మ్యాచింగ్ గ్రాంట్ కోసం రైతులను నిరీక్షణకు గురి చేయడం అన్యాయమన్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతుంటే ..ముష్టి రూ.300 కోట్లు ధరల స్థిరీకరణ నిధికి ఇవ్వడం ద్రోహమే అని అన్నారు.

1-03Pg7exHMNWJQE1111.qxd:1-03Pg7exHMNWJQE.qxd 01/01/01 10:56 AM Page 1



# ఒడిశాలో పోలవరం ప్రకంపనలు!

## నిర్మాణాన్ని నిలిపివేయాలని ఆందోళన, ప్రతి నిర్వాసిత కుటుంబానికి న్యాయం జరిగే వరకూ పోరాటం: ఒడిస్సా మాజీ ముఖ్య మంత్రి నవీన్ పట్నాయక్

**చింతూరు ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వలన ముంపునకు గురవుతున్న ఒడిస్సా లోని ముంపు ప్రాంతాల్లో ప్రజల ప్రతిఘటన తారా స్థాయికి చేరుకుంది. స్వాత్మ ఒడిస్సా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ తో సహా పలువురు రాజకీయ ప్రముఖులు శుక్రవారం భారీ సభను నిర్వహించారు. ఈ సమావేశంలో నవీన్ పట్నాయక్ మాట్లాడుతూ ప్రతి నిర్వాసిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వలన వందలాది గ్రామాలు జల సమాధి అవుతాయి అన్న విషయం అందరికీ తెలిసిందే. ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల తెలంగాణ, ఛత్తీస్గఢ్, ఒడిస్సాలోని వందలాది గ్రామాలు బ్యాక్ వాటర్ ముప్పునకు గురవుతాయి. అయితే ఇప్పటివరకు ఒక్క ఏపీలోని ముంపు గ్రామాలు తప్ప మిగతా రాష్ట్రాల్లోని ముంపు గ్రామాల్లో ఎక్కడ సర్వేలు చేపట్టిన దాఖలాలు లేవు. దాంతో పోలవరం ముంపు ప్రాంతాల్లోని నిర్వాసిత గ్రామాల్లో తీవ్ర ఆందోళన నెలకొన్నాయి. నిర్వాసిత ప్రజలకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించే వరకు ప్రాజెక్ట్ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ నేతృత్వంలో అఖిలపక్ష పార్టీలు శుక్రవారం ఒడిస్సా లోని మల్కనగిరి జిల్లా మోటులో పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ భారీ బహిరంగ సభను నిర్వహించారు. బహిరంగ సభ ప్రారంభానికి ముందు సభా వేదిక వద్ద ఆదివాసి వన దేవతలకు జలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. శబరి నది నుంచి కుండల్లో పవిత్ర జలాలను సేకరించి సభా వేదిక వద్ద ఉన్న వన దేవతలకు జలాభిషేకం చేసి, పూజలు నిర్వహించారు. బహిరంగ సభకు హాజరైన నాయకులు, కార్యకర్తలు, కులాల ప్రజలను ఉద్దేశించి మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ పర్యవల్లో మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఒడిస్సాలోని మల్కనగిరి జిల్లాలో నాలుగు బ్లాకుల్లో సుమారు 217 గ్రామాలు పోలవరం బ్యాక్ వాటర్ తో ముంపునకు గురవుతాయని,ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్న అక్కడి ఆదివాసి ప్రజల ఇష్ట ఇష్టాలతో సంబంధం లేకుండా చేయటానికి వీల్లేదని, భారత రాజ్యాంగంలో పొందుపరిచినట్లు గ్రామ తీర్మానం లేకుండా, పోలవరం బ్యాక్ వాటర్ తో వచ్చే గ్రామాలను ముంచే ప్రక్రియ తో ఆయన డిమాండ్ చేశారు. పోలవరం బ్యాక్ వాటర్ వల్ల మల్కనగిరి జిల్లాలో 217 గ్రామాలు ముంపునకు గురైతే సుమారు 1,50,000 వేల మంది గిరిజనులు నిర్వాసితులవుతున్నారని వారందరికీ పూర్తిస్థాయిలో న్యాయం జరిగే వరకు పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివాసీలు కోరుకున్న విధంగా భూమికి భూమి,జీవనోపాధి, నష్టపరిహారాన్ని చెల్లించిన తర్వాతే ప్రాజెక్టు నిర్మాణాన్ని కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఒడిస్సాలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఏ ఒక్క ఆదివాసి కుటుంబానికి నష్టం జరిగినా చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని, ఆదివాసీ హక్కుల కోసం కేంద్రంతో పోరాడుతామని భారత అత్యున్నత న్యాయస్థానాన్ని సంప్రదిస్తామని ఆయన అన్నారు. నిర్వాసితులయ్యే ఆదివాసీలందరికి న్యాయం జరిగే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు వ్యతిరేక బహిరంగ సభ కూ శ్రీరాం మల్లిక మాజీ ఎంపీ ప్రతాప్ మాజీ మాట్లాడుతూ అఖిలపక్ష ఆధ్వర్యంలో తాము చేపట్టిన ఆందోళన పూర్తిస్థాయిలో విజయవంతమైందని ఆయన అన్నారు. ఈ బహిరంగ సభ ద్వారా తాము ముఖ్యంగా మూడు డిమాండ్లు చేస్తున్నామని,ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో జరిగే ఆదివాసీలకు న్యాయం జరిగిన తర్వాతే పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టాలని, 5వ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసీలకు కల్పించిన హక్కులకు భంగం వాటిల్లకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



# మహిళల కోసం అనేక పథకాలకు భారీగా నిధులు కేటాయింపు

**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ నూతన ఆర్థిక ప్రణాళికలో మహిళల కోసం అనేక పథకాలకు భారీగా నిధులను కేటాయించారు. అందులో ప్రధానంగా తల్లికి వందనం పథకం, మహిళా సంక్షేమ పథకం, దీపం 2.0 వంటి పథకాలకు భారీగా కేటాయింపులు అందాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సూపర్ సిక్స్ హామీలైనే ఎక్కువ ఫోకస్ పెట్టింది. బడ్జెట్‌లోనూ ఇదే ప్రస్తావించింది. ఏపీలో విద్యార్థుల తల్లిదండ్రులు ఎదురుచూస్తున్న తల్లికి వందనం పథకంలో భారీగా నిధులను కేటాయించింది తల్లికి వందనం కింద రూ. రూ.9,407 కోటుగత ప్రభుత్వం అమ్మ ఒడి పథకం పేరుతో అమలు చేయగా ఇప్పుడు కూటమి ప్రభుత్వం మార్పులు చేర్పులు చేసి తల్లికి వందనం పేరుతో అమలు చేయనుంది. అప్పట్లో రూ. 12 వేలు ఇచ్చే వాళ్లు కాగా, ఇప్పుడు ఆ మొత్తాన్ని రూ. 15వేలకు పెంచింది గతంలో ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉన్నా ఒక్కరికే పథకం అమలు అయ్యేది. కానీ, ఇప్పుడు ఒక ఫ్యామిలీలో ఎంతమంది చదివినా అందరికీ ఈ పథకం వర్తించనుంది. ఈ పథకం కోసం బడ్జెట్‌లో ఏకంగా రూ.9,407 కోట్లను కేటాయించింది. స్కూల్‌కు వెళ్లే విద్యార్థుల కోసం ఈ పథకాన్ని అందించనున్నారు. వచ్చే మేలో తొలి విడత నిధులు మంజూరు అయ్యే అవకాశం ఉంది. చదివే ప్రతి విద్యార్థి తల్లికి ఈ పథకం కింద కేటాయించిన నిధులు అందనున్నాయి.ఈ పథకం ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లలోని 1 వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న చిన్నారులకు వర్తిస్తుంది. తల్లికి వందనం పథకం కింద కుటుంబంలో చదువుకునే ప్రతి విద్యార్థికి రూ. 15 వేలు అందనున్నాయి. విద్యార్థుల తల్లుల ఖాతాలో తల్లికి వందనం డబ్బులను ప్రభుత్వం త్వరలో జమ చేయనుంది. మహిళా శిశు సంక్షేమం కోసం రూ.4,332 కోట్లు కేటాయించారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో మహిళలు, పిల్లల సంక్షేమ అభివృద్ధి కోసం ఈ నిధులను కేటాయిస్తారు.ఈ టార్గెట్లు చేరుకునేందుకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా లబ్ధిదారులకు వివిధ సేవలను అందిస్తారు. ఇందులో గర్భిణీలు, బాలింతలకు, పుట్టిన పిల్లలకు సంబంధించి అన్ని సేవలను అందిస్తారు. దీపం 2.0 (గ్యాస్ సిలెండర్లు) పథకం కోసం రూ.2,601 కోట్లు కేటాయించింది.

# సంప్రదాయాలకు పెద్దపీట: శివయ్యకు పట్టు వస్త్రాలు

## ఇది పూర్వజన్మ సుకృతం: ఇఒ



అలంకార మండపంలో స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు అందిస్తున్న టిటిడి ఇఓ

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త** టిటిడి సంప్రదాయాలకు, సంస్కృతికి,ధార్మికతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని టిటిడి ఇఒ జె.శ్యామలరావు అన్నారు. శుక్రవారం సాయంత్రం ఆయన వేదపండితులు, తో కలసి శివయ్య పట్టు వస్త్రాలు అందించారు.శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా టిటిడి కళ్యాణోత్సవానికి సారె అందించే సంప్రదాయం ఉంది.ఈ నేపథ్యంలో సోమవారం టిటిడి ఇఒ దంపతులు సంప్రదాయ బద్ధంగా పట్టువస్త్రాలను తెచ్చారు.శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే బ్రహ్మోత్సవాలలో అత్యంత కీలకమైన ఉత్సవం కళ్యాణోత్సవం.ఈ కార్యక్రమాలకు టిటిడిచే పట్టు వస్త్రాలను అందించటం ఆనవాయితీ.ఈ నేపథ్యంలో టిటిడి వేదపండితులు, ఇఒ డి.బాపిరెడ్డి రాజగోపురం ఎదురుగా ఉన్న వాహనాల మండపం వద్ద స్వాగతం పలికారు.మేళ తాళాలు, మంగళవాయిద్యాలు తాళాలు తప్పెట్లతో స్వాగతం ఏర్పాటు చేసారు. మండుటెండలో కూడా భక్తులు ఈ ఉత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. పట్టువస్త్రాలను టిటిడి ఇఒ తట్టల్లో పట్టు వస్త్రాలను తీసుకోగా బిక్షాల గాలిగోపురం నుంచి ఊరేగింపుగా రంగుల గోపురం, పాతాళవినాయకుడు ఆలయం నుంచి కంచుగడప నుంచి అలంకార మండపం వద్దకు తీసుకొచ్చారు.అక్కడ ఆలయ అర్చకులు,అలంకార గురుకుల్స్‌కు పట్టు వస్త్రాలను అందించారు. తరువాత స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి పట్టు వస్త్రాలను అందించిన టిటిడి ఇఒ శ్యామల ఆరవు విజయస్థంభం వద్ద మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరునికి పట్టు వస్త్రాలు అందించటం పూర్వజన్మ సుకృతమన్నారు. ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని సన్నిధిలో ఉన్నంత సేపు ప్రశాంత అనుభూతి కల్గుతుందన్నారు. ఇది అనాదిగా వస్తున్న ఆచారం.దీని ప్రకారం నేడు పట్టు వస్త్రాలు అందించామన్నారు.రాష్ట్రంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని భోళాశంకరుని ప్రార్థించామన్నారు.భక్తుల సేవల్లో నిమగ్నమై సుపరిపాలన అందిస్తున్న చైర్మెన్‌కు అభినందించారు. ఇఒతో సిబ్బంది హాజరయ్యారు శ్రీకాళహస్తీశ్వరాలయ ఇఒ బాపిరెడ్డి వ్యక్తిగతంగా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఏర్పాట్లను ఎఇఒ లోకేష్‌రెడ్డి టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం పర్యవేక్షించారు.

# భోళాశంకరుని కళ్యాణానికి ముస్తాబైన దక్షిణ కైలాసం

(శ్రీకాళహస్తి, ప్రభాతవార్త) ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని కళ్యాణోత్సవం కన్నుల పండువగా అంగరంగ వైభవంగా శుక్రవారం రాత్రి ప్రారంభమైంది. అర్ధరాత్రి సమయంలో స్వామి అమ్మవార్ల కళ్యాణ వేడుకలు ప్రారంభమయ్యాయి. వేకువ జామున జరిగే వివాహానికి స్వామి అమ్మవార్లు ముస్తాబై ఆలయం నుంచి బయలు దేరారు..ముక్కోటి దేవతలు సాక్షిగా పంచభూతాల ఆశీర్వచనాలతో ఆదిదేవుడు,పార్వతీ దేవిల కళ్యాణం కమనీయంగా ప్రారంభమైంది.. స్వామి అమ్మవార్ల కళ్యాణంతో పాటు వివాహాలు జరుపుకునే కొత్త దంపతులకు ప్రత్యేకంగా దేవస్థానం ఏర్పాట్లు చేపట్టారు. హిందూ వివాహ వ్యవస్థను భావి తరాలకు తెలియజేసే విధంగా ఏర్పాట్లు జరిగాయి. శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి, ఈఓ డి.బాపిరెడ్డి సారథ్యంలో ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా సమయపాలనతో కార్యక్రమాలు రూపొందించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం వేకువ జాము 4గంటలకు నిర్వహించే స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవానికి సర్వం సిద్ధంచేశారు. ఆది దంపతుల్ని వధూవరులుగా ముస్తాబుచేశారు. రాత్రి ఆలయంలోని అలంకార మండపంలో శ్రీకాళహస్తీశ్వరుని వరునిగా, దేవేరి జ్ఞానప్రసూనాంబ అమ్మవారిని వధువుగా ముస్తాబుచేసి ఆలయంలోని నాలుగువైపులా ఉత్సవం నిర్వహించారు. యాగశాల వద్ద కవ్వం తీసి ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాథన్ చుక్కలు పెట్టి ఊరేగింపుకు పంపారు. కళ్యాణోత్సవం సందర్భంగా నాలుగుమాడావీధులు, సన్నిధివీధిలోని విద్యుత్ న ్ ు ం బ ా ల క ్ ం మామిడితోరణాలు, అరటి చెట్లతో శోభాయమానంగా తీర్చిదిద్దారు.నెహ్రూవీధిలో బారికాడ్లతో కాలుమోపలేని వాతావరణం చోటు చే న ్ ు డ ్ ు ం ది . అంబారిపై స్వామి, సింహవాహనంపై అమ్మవార్లు నాటి రాజులు అందించిన ఏడు వారాల నగల్లో చూడటానికి వేయికళ్ళు చాలవన్నట్లు ముస్తాబు చేశారు. కళ్యాణోత్సవానికి కదలిన ఆదిదంపతులకు ఏర్పాట్లను ఆలయ అధికారులు పర్యవేక్షించారు. ఆలయానికి సంబంధించి జెండా వెళుతుండగా వెనుక గొడుగులు, ఆతర్వాత నంది, సాంస్కృతిక బృందాల, కోలాటాలు, కీలు గుర్రాలు,విచిత్ర వేష ధారణలు,చెక్కభజనలు,కులుకు భజనలు బుట్టబొమ్మలు అనుసరించాయి. కేరళ వాయిద్యాల శబ్దాలు భక్తుల్ని గగుర్పాటు కల్గించాయి.ఎలుకవాహనంపై వినాయకుడు, నెమలివాహనంపై సుబ్రమణ్యస్వామి, ముందు వెనుక చండికేశ్వరుడు, భక్తకన్నప్ప వెంటరాగా శివపార్వతులు కళా ్యణోత్సవానికి బయలుదేరారు. శ్రీకాళహస్తి శుక్రవారం రాత్రి పెళ్లిపందిరిగా మారింది. బాల్య వివాహాలకు సంబంధించి వివిధ శాఖల అధికారులు చర్యలు తీసుకోగా ఈ ఏడాది చుట్టుపక్కల గ్రామాల నుంచి పెళ్ళి జంటలు కనువిందు చేసాయి.



గజవాహనంపై స్వామివారు, సింహవాహనంపై అమ్మవారు దర్శనం

సాయంత్రం నుంచి వేకువజామునపట్టన నడిబొడ్డులోని పెండ్లిమండపం వద్ద కైలాసనాథునికి అడవిరాజుపుత్రిక పార్వతీదేవికి అంగరంగవైభవంగా కళ్యాణోత్సవానికి ఏర్పాట్లుచేశారు. ఈ ఉత్సవాన్ని తిలకిచేందుకు వేలాది మంది భక్తులు కదలి వచ్చారు. ఈఏడాది శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనప్పటి నుంచి ఇఒ డి.బాపిరెడ్డి సమయపాలన గురించి కట్టడి చేయటంతో సిబ్బంది కూడా పాటించారు. దాంతో ధార్మిక కార్యక్రమాల్లో ప్రజలు కూడా భాగస్వాములై తిలకించారు. స్వామిఅమ్మవార్ల కళ్యాణోత్సవానికి దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేసింది. పట్టణంలోని నాలుగుమాడావీధులను శుభ్రంచేసి రోడ్డుపై నీళ్లుచల్లారు. పెండ్లిమండపం సమీపంలోని నగరివీధిలో మామిడితోరణాలు,సంప్రదాయ బద్ధంగా ముగ్గులు, అరటిచెట్లతో ముస్తాబుచేశారు.

# చట్టసభల్లో బిసిలకు 50శాతం రిజర్వేషన్లివ్వాలి

## బిసి సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య

**విజయవాడ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** చట్టసభల్లో బిసిలకు 50శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని, కేంద్రంలో ఓబిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని ఆర్ కృష్ణయ్య అన్నారు. ఓబిసిల డిమాండ్‌ల సాధనకు, ఆత్మగౌరవాన్ని రక్షించుకోడానికి దేశవ్యాప్తంగా ఉద్యమించాలని ఆంధ్రప్రదేశ్ బిసి సంఘం, దక్షిణాధి రాష్ట్రాల ఓబిసి సంఘం జబ్బల శ్రీనివాస్, డా ఎన్ మారేష్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం విజయవాడలో జరిగిన బిసి సంఘాల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపి ఆర్ కృష్ణయ్య ప్రసంగించారు. ఓబిసి డిమాండ్ల సాధన కోసం మార్చి 12, 13 తేదీల్లో ఛలో ఢిల్లీ, ఏపి భవన్లోని అంబేద్కర్ ఆడిటోరియంలో ఓబిసి డిమాండ్లపై మేథావుల సదస్సు నిర్వహిస్తామని డా ఎన్ మారేష్ తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రులు, ఎంపిలు హాజరవుతారన్నారు. చట్టసభల్లో బిసిలకు రాజ్యాధికారం బిసి బిల్లు ద్వారానే సాధ్యపడుతుందన్నారు. కులగణన చేయాల్సిన చారిత్రక అవసరముందని, బిజెపి ఎంపి ఆర్ కృష్ణయ్య చొరవ తీసుకుని ఓబిసి డిమాండ్ల పరిష్కారానికి కృషి చేయాలని ప్రధాని నరేంద్ర మోడీని ఒప్పించాలని దేశం మొత్తం ఎదురుచూస్తుందన్నారు. గల్లినుండి ఢిల్లీ వరకు ఓబిసిలంతా ఏకమై హక్కుల కోసం రాజీలేని పోరాటం చేయాలని జబ్బల శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లోని 16లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని, బిసి కులాల వాది లెక్కలు సేకరించాలని తదితర డిమాండ్లను ప్రస్తావించారు.

## నేటి నుంచి రంజాన్ తరావీహ్ నమాజులు ప్రారంభం!

(ప్రభాతవార్త-శ్రీకాళహస్తి)

నేటి నుంచి రంజాన్ మాసం ప్రారంభం కానుంది. నెలవంకను చూసిన వెంటనే తరావీహ్ నమాజ్‌ను ప్రారంభిస్తారు. ఈ నేపథ్యంలో శనివారం రాత్రి నమాజు నుంచి రంజాన్ మాసం ప్రారంభం కావచ్చునని భావిస్తున్నారు.ఈ మేరకు శుక్రవారం ప్రత్యేక ప్రార్థనల్లో మౌలానాలు ప్రకటించారు. వేసవి,చలి కాలంలో వచ్చిన ఈ రంజాన్ ఉపవాసదీక్షల్ని అకుంఠిత దీక్షతో అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ఆచరించే పండుగల్లో మొదటిది రంజాన్.రంజ్ అంటే దహించటమని అరబ్బీలో అర్థం. జాన్ అంటే ప్రాణమంటారు. అంటే మానవునిలోని చెడును దహింపజేయటమని అర్థం. మానవుడు నిత్యం పాపాల్ని చేస్తూ జీవితాన్ని గడుపుతుంటాడు. అయితే తాను చేసే తప్పుల్ని మన్నించి ఇక మీదట తాను దైవ మార్గాన నడుచుకుంటానని అల్లాహ్ వద్ద దీనవందనంతో,అశ్రునయనాలతో మోకరిల్లి క్షమాబిక్ష అడిగే పవిత్ర మాసం.

# 15 మంది ఆర్‌ఎంపిలపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ కేసులు

## పరిధికి మించి వైద్యం చేస్తున్నట్టుగా గుర్తించిన అధికారులు

## హైదరాబాద్‌లో 10 మంది, గజ్వేల్‌లో ఐదుగురు నకిలీ వైద్యులపై కేసులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నకిలీ వైద్యులపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్(టిఎంసి) కేసుల పర్వం కొనసాగిస్తోంది. తాజాగా రాష్ట్రంలో శుక్రవారం సైతం నకిలీ వైద్యులపైన కేసులు నమోదు చేసింది. ఇప్పటి వరకు 400 మందికి పైగా కేసులు నమోదు చేశారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఆర్‌ఎంపీ/ పీఎంపీలపై కేసులు నమోదు చేస్తున్నప్పటికీ.. వారు తమ తీరు మార్చుకోకుండా పరిధికి మించి వైద్యంచేస్తూ పేద, అమాయక ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని సొమ్ము చేసుకొని.. వారి ఆరోగ్యాలతో ఇంకా ఆడుకుంటూనే టీఎంసీ వైద్యులు చెబుతున్నారు. గత నెలలో జీడిమెట్ల, మియాపూర్, గజ్వేల్ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి ఆయా పోలీస్ స్టేషన్ ఫరిధిలో ఎన్‌ఎంసి చట్టం 34, 54 టిఎస్‌ఎంపిఆర్ చట్టం 22 ప్రకారం కేసులు నమోదు చేశామని, వారి పరిధిధాటి వైద్యం చేసే ప్రతి ఒక్కరి పైన కేసులు నమోదు చేస్తున్నామని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ వైస్‌ఛైర్మన్ డాక్టర్ జి శ్రీనివాస్ తెలిపారు.

రాష్ట్రంలో పూర్తిగా ఎన్‌ఎంసి చట్టాన్ని అమలు చేస్తామని.. దానిపై తమ వైఖరిలో ఎటువంటి మార్పు ఉండదని స్పష్టం చేశారు. చాలా వరకు ఆర్‌ఎంపిలు ఎటువంటి విద్యార్హత లేకుండా ఎంబిబిఎస్ డాక్టర్ల వలె వారి పరిధిదాటి ఆశాస్త్రీయం గా, ఎటువంటి అవసరం ఉందని గుర్తించకుండా వారి వద్దకి వచ్చే అమాయక రోగులకు ఇష్టరీతినా ఆంటిబయోటిక్స్, స్టెరోయిడ్స్, నొప్పి నివారణ ఇంజెక్షన్స్ ఇవ్వడం వలన ప్రజారోగ్యానికి పెను ముప్పు పొంచి ఉందని టీఎంసీ వైద్యులు చెబుతున్నారు.

కాబట్టి వారి పరిధిదాటి వైద్యం చేసే ఆర్‌ఎంపిలపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ కఠినంగా వ్యవహరిస్తున్నట్టు డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

ప్రజారోగ్యాన్ని పరిరక్షించే బాధ్యత మన అందరి పైన ఉందని, ఎన్‌ఎంసి చట్టం ప్రకారం ఎంబిబిఎస్ విద్య అభ్యసించకుండా అల్లోపతి వైద్యం చేయరాదని, ఆర్‌ఎంపి/పిఎంపి అని చెప్పుకునే నకిలీ వైద్యులు వారు మెడికల్ ప్రాక్టిషనర్ అని రాసుకునే అర్హతలేదని, ఎన్‌ఎంసి చట్టం, గతంలో కోర్టులు ఇచ్చిన తీర్పుల ప్రకారం ఎటువంటి విద్యార్హత లేని నకిలీలకు శిక్షణ ఇవ్వడం, వారికి గుర్తింపు ఇవ్వడం చట్ట విరుద్ధమని టీఎంసీ పబ్లిక్ రిలేషన్స్ కమిటీ చైర్మన్ డాక్టర్ నరేష్‌కుమార్ తెలిపారు.

# నేటి నుండి ఇంటర్మీడియెట్ పరీక్షలు

**పొన్నూరు, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త:** ప్రభుత్వం ఇంటర్మీడియెట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలను శనివారం నుంచి ప్రారంభించనున్నది. పొన్నూరు పట్టణంలో మూడు కళాశాలలను పరీక్షా కేంద్రాలుగా గుర్తించింది. అందులో సుజాత జూనియర్ కళశాల, శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల, పిబియన్ కళాశాలలను ఎంపిక చేశారు. సుజాత కళాశాలలో 314మంది విద్యార్థులు, శ్రీ



వెంకటేశ్వర కళాశాలలో 240 మంది విద్యార్థులు, నిడుబ్రోలు పిబివిన్ కళాశాలలో 375మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు అధికారులు తెలిపారు. ప్రతి రోజు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్ష జరుగుతుంది. ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరం టైంటేబుల్ ఒకటో తేదీన తెలుగు, ఉర్దూ, సంస్కృతం, హిందీ పరీక్షలు, 4వ తేదీన ఇంగ్లీషు పరీక్ష, 6న మ్యాథ్స్-1ఎ, బోటనీ, సివిక్స్, 8న మ్యాథ్స్1బి జువాలజీ, హిస్టరీ, 11న ఫిజిక్స్, ఎకనామిక్స్, 13న కెమిస్ట్రీ, కామర్స్, సోషియాలజీ పరీక్షలు జరుగుతాయి. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు 3వ తేదీన సంస్కృతం, తెలుగు, ఉర్దూ, హిందీ పరీక్షలు, 5న ఇంగ్లీషు పరీక్ష, 7న మ్యాథ్స్ 2ఎ,బోటనీ, సివిక్స్, 12న ఫిజిక్స్, ఎకనామిక్స్, 15న కెమిస్ట్రీ, కామర్స్, సోషియాలజీ పరీక్షలు జరుగుతాయన్నారు. ఇప్పటకే విద్యార్థినీ విద్యార్థులు ప్రాక్టికల్స్ పూర్తయి పరీక్షలు వ్రాసేందుకు సిద్దంగా ఉన్నారు. ప్రైవేట్ కళాశాలల్లో విద్యార్థుల కష్టపడి, ఇష్టపడి చదువుతున్నారు. ఈ సందర్భంగా సుజాత జూనియర్ కళాశాల డైరెక్టర్ జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులను పూర్తిస్థాయిలో తర్ఫీదు ఇచ్చామన్నారు. స్టడీ అవర్లను నిర్వహిస్తూ, చదువులో వెనుకబడి ఉన్న విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటున్నట్లు చెప్పారు.

# విద్యార్థి దశ నుంచే విజ్ఞాన శాస్త్రంపై ఆసక్తి పెంపొందించుకోవాలి

**బాపట్ల,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:** విద్యార్థులు విద్యార్థి దశ నుంచే విజ్ఞాన శాస్త్రంపై ఆసక్తి కలిగి ఉండాలనని బాపట్ల ఉప విద్యాశాఖాధికారి కె సురేష్ కుమార్ అన్నారు.శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా విద్యా శాఖ,సమగ్ర శిక్ష సంయుక్త ఆధ్వర్యం లో జిల్లా స్థాయి సైన్స్ క్విజ్ పోటీలు స్థానిక మునిసిపల్ హై స్కూల్ లో నిర్వహించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ సమాజానికి మేలు చేసే వస్తువులను, విషయాలను కనుగొనేందుకు తమ జీవితాలను ధారపోసిన శాస్త్రవేత్తలను ప్రతీ విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యార్థులు చదువుతో పాటు మారుతున్న



సాంకేతికతకు అనుగుణంగా ముందుకు సాగాలని అన్నారు. విజ్ఞాన శాస్త్ర రంగంలో పెరుగుతున్న భారతదేశం పాత్రను, అంతర్జాతీయ రంగంలో నిర్వహించవలసిన భూమికను సైన్స్ దినోత్సవ ఇతివృత్తం తెలియజేస్తుందన్నారు.రామన్ ఎఫెక్ట్‌ఖి ఆవిష్కరణ సంస్మరణార్థం ప్రతియేటా ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటారన్నారని ఫిబ్రవరి 28ని జాతీయ సైన్స్ దినోత్సవంగా భారత ప్రభుత్వం 1986లో ప్రకటించిందని రామన్ ఎఫెక్ట్ అన్న సిద్ధాంతాన్ని కనుగొన్నట్టు సర్ సి.వి. రామన్ అదే రోజున ప్రకటించారన్నారన్నారు. ఇందుకోసం ఆయనకు 1930లో ప్రతిష్టాత్మక భౌతిక శాస్త్ర నోబెల్ బహుమతిని ప్రదానం చేశారన్నారన్నారు. ప్రతి కుటుంబంలోని వారూ విజ్ఞాన శాస్త్ర ప్రయోజనాలను అనుభవిస్తున్నారని, పరికరాలను ఉపయోగిస్తున్నారని ఆయన అన్నారు. మానవజాతి శ్రేయస్సు లక్ష్యంగా, దేశంతోపాటు, విదేశాల్లోని విజ్ఞానశాస్త్ర సమాజం సైన్స్ అధ్యయనంలో ఆనందాన్ని అనుభవించడానికి, కలిసికట్టుగా పనిచేయడానికి తగిన అవకాశాలను అందించడానికి సైన్స్ కొత్త శకానికి నాంది పలికిందని అన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.కార్యక్రమం లో జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్,ఎం ఈ వో లు నిరంజన్,డి ప్రసాద రావు,గీతా యంగ్ సైంటిస్ట్ అధ్యక్షులు వలివేటి మురళీ కృష్ణ,జిల్లా సైన్స్ కో అర్డినేటర్ పవని భాను చంద్ర మూర్తి,సికిందర్ మీర్జా న్, జిల్లాలోని వివిధ పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# యన్.టి.ఆర్. భరోసా పెన్షన్‌లు ఉదయం 7గంటల నుండి పంపిణి చేయాలి

**బాపట్ల,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:** వేసవిలో నీటి సమస్యలు తలెత్తకుండా, పరిశుభ్రమైన తాగు నీరు అందించాలని ఒరాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ల తో విజయవాడ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై చర్చించి పలు సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పెన్షన్లు, వేసవి కాలంలో త్రాగునీరు ఏర్పాట్లు,ఎం ఎస్ ఎం ఈ సర్వే , ప్రతి నియోజక వర్గం లో ఏం ఎస్ ఎం ఈ పార్కు ఏర్పాటు, సోలార్ విద్యుత్ సంస్థల కొరకు భూమి కేటాయింపు మొదలగు పలు ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై సూచనలు చేశారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి హాజరయ్యారు.మంచి ప్రవర్తనతో పెన్షన్ దారులను గౌరవిస్తూ చెడ్డ పేరు రాకుండా పెన్షన్లు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 530 వరకూ చెయ్యాలని, మిగిలినవి మరుసటి రోజు చేయాలని,పెన్షన్ దారుల కు ఐ వి ఆర్ ఎస్ సందేశం వినిపించాలని ఆదేశించారు.వేసవిలో నీటి సరఫరా సమస్యలు ఉండకుండా సజావుగా చేయాలని, పరీక్షలు చేసిన క్లోరినేషన్ చేసిన మంచి త్రాగు నీరు ప్రజలకు అందించాలి అని ఆదేశించారు.కలుషిత త్రాగు నీటి వలన అనారోగ్యం పాలు కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రభుత్వము అందచేస్తున్న పథకాల పై సర్వే లో వస్తున్న ఫీడ్ బ్యాక్ ను అనుసరించి సంబంధించిన అధికారులకు సర్వేలో వస్తున్న విషయాలు తెలిపి సరిచేసుకోవాలని ఆదేశాలు ఇవ్వాలన్నారు. ఎం ఎస్ ఎం ఈ సర్వేను జాగ్రత్తగా నిర్వహించాలని మార్చి 15 కు పూర్తి చేయాలని ,సోలార్ విద్యుత్ సంస్థలకు అవసరమైన భూమి కేటాయింపు చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో సిబ్బంది అవకతవకలకు పాల్పడకూడదని ఆయన అన్నారు.పెన్షన్ లబ్ధిదారులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని, ఇంటికి వెళ్లి పింఛన్ పంపిణీ చేయాలని తెలిపారు. పింఛన్ దారుల నుండి ఐ వి ఆర్ ఎస్ ద్వారా అభిప్రాయం సేకరణ చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ ఉండాలని తెలిపారు. బాపట్ల జిల్లాలో సమ్మర్ స్టోరేజీలు వాటి పరిస్థితిపై కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ అధికారిని ఆరా తీశారు. మార్చి 15 లోపు అన్ని సమ్మర్ స్టోరేజ్ లను నీటితో నింపి నివేదిక ఇవ్వాలని అన్నారు. రాబోయే వేసవి కాలంలో ఎక్కడ కూడా నీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు. నీటి సరఫరా లో పైపుల లీకేజీలు పర్యవేక్షించి వాటిని సరిచేయాలన్నారు. ఎక్కడా కూడా నీరు కలుషితం కాకుండా చూసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు నీటి సాంద్రత, క్లోరినేషన్ పరీక్షించుకోవాలన్నారు. జిల్లాలోని నీటిని తరలించుటకు కావలసిన నీటి ట్యాంకులు ఎన్ని కావాలి, ఎంత కాలం కావాలో చూసుకోవాలని మున్సిపల్ కమిషనర్లను ఆయన ఆదేశించారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో ఎక్కడా కూడా నీటి సమస్య లేకుండా చూడాలని ఆయన అన్నారు. ఇంటి వద్ద పని విషయంలో సర్వేపై కలెక్టర్ డిఎల్డిఓ తో ఆరా తీశారు. సర్వే ను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఇసుక బుకింగ్,దీపం పథకం 11, అన్నా క్యాంటీన్, ఏపీఎస్ఆర్టీసీ బస్సు సౌకర్యం లపై ఐవిఆర్ఎస్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను సరిచూసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. జిల్లాలోని 6 నియోజకవర్గాలలో ఎం ఎస్ ఎం ఈ పార్కుల ఏర్పాటుకు కావలసిన భూసేకరణ పనులను వేగవంతం చేయాలని రెవెన్యూ డివిజన్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అద్దంకి, చీరాల, పర్చూరు నియోజకవర్గాలలో ఒక్కొక్క ఎం ఎస్ ఎం ఈ పార్క్ ఏర్పాటుకు 50 నుండి 100 ఎకరాల స్థలం ఉండాలన్నారు. డెల్టా ప్రాంతమైనటువంటి వేమూరు, రేపల్లె, బాపట్ల నియోజకవర్గాలలో సుమారు 10 నుండి 15 ఎకరాల భూసేకరణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రభుత్వ భూమి అందుబాటులో లేనప్పుడు ప్రైవేటు భూములనైన సేకరించాలని ఆయన సూచించారు. ఎం ఎస్ ఎం ఈ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలో పీఎం కుసుమ కింద సోలార్ పవర్ ప్లాంటేషన్ కొరకు సేకరించిన 28 ఎకరాలకు ఆర్డర్ ప్రతిపాదనలు తయారు చేయాలని ఏపీ సీపీడీసీఎల్ అధికారులను ఆయన ఆదేశించారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం పోస్టర్‌ను ఆవిష్కరించిన సిఎస్

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వచ్చే నెల 6, 7 తేదీల్లో దోమలగూడ లోని ప్రభుత్వ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ గ్రౌండ్‌లో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ అసోసియేషన్ (టీజీఓ) చైర్ పర్సన్ డాక్టర్ జీ దీపారెడ్డి, కన్వీనర్ జె సుజాత తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మహిళా దినోత్సవ వేడుకల వాల్‌పోస్టర్‌ను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. వేడుకలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, ముగింపు ఉత్సవాలకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖలు హాజరు కానున్నట్లు తెలిపారు. వేడుకలలో మహిళా, ఇతర అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## టెన్నిస్ ఛాలెంజర్స్ టోర్నీలో.. సెమీస్‌కు
# సాకేత్, రామ్ జోడీ



**న్యూఢిల్లీ:** బెంగుళూరు ఓపెన్ ఎటిపి-125 ఛాలెంజర్ టెన్నిస్ టోర్నీలో ఆద్యాంతం ఆధిపత్యం చెలాయించిన మైనేని సాకేత్-రామకుమార్ రామనాధన్ (భారత్) జోడీ సెమీ ఫైనల్లోకి అడుగు పెట్టింది. బెంగుళూరులో జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో సాకేత్-రామ్ జంట 6-3, 6-3తో హైనెక్ బార్టన్ (చెక్ రిపబ్లిక్)-ఎరిక్ వాన్‌షెల్‌బోయిమ్ (ఉక్రెయిన్) జోడీపై గెలిచింది. 55 నిమిషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో సాకేత్-రామ్ తమ ప్రత్యర్థి సర్వీస్‌ను మూడు సార్లు బ్రేక్ చేసింది. ఇతర క్వార్టర్ ఫైనల్స్‌లో అనిరుధ్ చంద్రశేఖర్ (భారత్)-రేహో (చైనీస్ తైపీ) 7-6 (7/5), 7-5తో ప్రజ్వల్ దేవ్-ఆర్యన్ షా (భారత్)లపైన గెలుపొందింది. అలాగే సిద్ధాంత్-సొమాని పరీక్షిత్ (భారత్) 7-5, 6-0తో బెర్నాడ్ టామిక్ (ఆస్ట్రేలియా )-నికోలస్ మెజియా (కొలంబియా)లపై, బ్లేక్ బెల్డన్-మాథ్యూ రోమియోస్ (ఆస్ట్రేలియా) 6-2, 6-4తో ఆదిల్ కల్యాణ్‌పూర్-కరణ్ సింగ్ (భారత్)లపై గెలుపొంది సెమీఫైనల్లోకి ప్రవేశించారు.

## టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో.. సెమీస్‌కు
# డబుల్స్ స్టార్ బాంబ్రీ జోడీ




**న్యూఢిల్లీ:** దుబాయ్ ఓపెన్ టెన్నిస్ చాంపియన్షిప్ ఎటిపి-500 టోర్నీలో భారత డబుల్స్ స్టార్ యూకీ బాంబ్రీ సెమీ ఫైనల్లోకి దూసుకెళ్లాడు. దుబాయ్‌లో జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో యూకీబాంబ్రీ (భారత్)-అలెక్సీ పాపిరిన్ (ఆస్ట్రేలియా) ద్వయం 5-7, 7-6 (7/5), 10-5తో సూపర్ ట్రైబ్రేక్‌లో ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 17వ, 18వ స్థానాల్లో ఉన్న లాయిడ్ గ్లాస్పూల్-జూలియన్ క్యాష్ (బ్రిటన్) జోడీపై గెలిచింది. తొలి రౌండ్‌లో ప్రపంచ నంబర్ వన్, టాప్ సీడ్ మార్సెలో అరెవాలో (ఎల్ సాల్వడోర్)-మాట్ పావిక్ (క్రొయేషియా) జంటను ఓడించిన యూకీ జోడీ క్వార్టర్ ఫైనల్లోనూ కీలకదశల్లో పైచేయి సాధించి విజయాన్ని అందుకుంది. 1 గంట 48 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో ఇండో-ఆసీస్ జోడీ నాలుగు ఏస్లు సంధించి, రెండు డబుల్ ఫాల్టులు చేసింది.







# భారత్, పాక్ మధ్య మళ్లీ హై ఓల్టేజ్ మ్యాచ్‌లు!

**న్యూఢిల్లీ:** ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో భారత్, పాకిస్తాన్ మధ్య మ్యాచ్ ముగిసింది. ఊహించినట్లుగానే, టీం ఇండియా గెలిచింది. పాకిస్తాన్ జట్టు రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోవడంతో, టోర్నీ నుంచి తప్పుకుంది. ఛాంపియన్స్ ట్రోఫీలో మరోసారి ఈ రెండు జట్లు పోటీపడతాయని ఎదురుచూసిన అభిమానులకు షాక్ తగిలింది. కానీ, ఈ సంవత్సరం రెండు దేశాల మధ్య క్రికెట్ చర్చ ఇంకా ముగియలేదు. రెండు దేశాల క్రికెట్ జట్లు రాబోయే కొన్ని నెలల్లో మళ్లీ ఢీకొనబోతున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత, ఈ ఏడాది ఆసియా కప్ కూడా నిర్వహించనున్నారు. ఇందులో భారత్, పాకిస్తాన్ మధ్య కనీసం 3 మ్యాచ్‌లు జరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం ఛాంపియన్స్ ట్రోఫీ పాకిస్తాన్‌లో జరుగుతున్న ఈ సమయంలో, ఆసియా కప్ -2025 కోసం సన్నాహకాలు జరుగుతున్నాయి. ఆసియా క్రికెట్ కౌన్సిల్ సమావేశంలో అంతర్జాతీయ టోర్నమెంట్ నిర్వహణ కోసం సెప్టెంబర్ విండో ఆమోదించినట్లు తెలుస్తోంది. 8 జట్ల ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ రెండవ వారం నుంచి నాల్గవ వారం మధ్య జరుగుతుందని నివేదికలో చర్చించినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సమయంలో, టీం ఇండియా, పాకిస్తాన్ మధ్య ఘర్షణ కూడా ఉంటుంది. 2026లో జరగనున్న టీ20 ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకుని, ఈసారి ఆసియా కప్ కూడా అదే ఫార్మాట్‌లో జరుగుతుంది. ఈటోర్నమెంట్‌లో ఒక ముఖ్యమైన అంశం ఏమిటంటే ఇది తటస్థ వేదికలో నిర్వహించనున్నారు. నిజానికి ఈసారి ఆసియా కప్ ఆతిథ్యం భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) వద్ద ఉంది. ఇటువంటి పరిస్థితిలో, ఈటోర్నమెంట్ భారతదేశంలోనే జరగాల్సి ఉంది. కానీ, భారత్, పాకిస్తాన్ మధ్య కొనసాగుతున్న వివాదం కారణంగా, తటస్థ వేదికలో ఆడటంపై ఏకాభిప్రాయం ఉంది. అయితే, హోస్టింగ్ హక్కులు భారత బోర్డుతోనే ఉంటాయి. అదేవిధంగా, తదుపరిసారి భారతదేశం లేదా పాకిస్తాన్ టోర్నమెంట్‌ను నిర్వహించే వంతు వచ్చినప్పుడు, దానిని ఏదైనా మూడవ దేశంలో నిర్వహిస్తారు. మరోసారి, దీనికి యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ లేదా శ్రీలంక ఎంపిక చేయనున్నారు. ఈ సమయంలో, అన్ని జట్లు 4 చొప్పున రెండు గ్రూపులుగా విభజించారు. ఊహించినట్లుగా, భారత్, పాకిస్తాన్ కలిసి ఉంటాయి. ఇటువంటి పరిస్థితిలో, గ్రూప్‌లో భారత్, పాకిస్తాన్ మధ్య ఖచ్చితంగా ఘర్షణ జరుగుతుంది. రెండు జట్లు తదుపరి రౌండ్‌కు అర్హత సాధిస్తే, సూపర్4 దశలో కూడా ఢీకొనవచ్చు. ఇక్కడి నుంచి మొదటి, రెండవ స్థానాల్లో నిలిచిన జట్లు ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. సూపర్4లో భారత్, పాకిస్తాన్ మొదటి రెండు స్థానాల్లో నిలిచినట్లయితే, ఫైనల్‌లో మూడోసారి ఢీకొనవచ్చు.

## మహిళల ప్రీమియర్ లీగ్‌లో..
# గుజరాత్ జెయింట్స్ కీలక విజయం
## మళ్లీ 6 వికెట్లతో ఓడిన రాయల్ చాలెంజర్స్



**న్యూఢిల్లీ:** ఉమెన్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపిఎల్) టి20 క్రికెట్ టోర్నీలో డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మరో సారి ఘోర పరాజయం ఎదుర్కొంది. బెంగుళూరు చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో జెయింట్స్ 6 వికెట్ల తేడాతో రాయల్స్ చాలెంజర్స్‌పై ఘన విజయం సాధించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కుదిగిన బెంగళూరు 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 125 పరుగులు చేసింది. కనిక అహుజా (28 బంతుల్లో 33; 1ఫోర్, 2 సిక్సులు) టాప్‌స్కోరర్గా నిలవగా, రాఘ్వీ బిస్త్ (19 బంతుల్లో 22; 1 ఫోర్, 1 సిక్స్), జార్జియా వేర్‌హామ్ (21 బంతుల్లో 20 నాటౌట్; 1 ఫోర్) ఫర్వాలేదనిపించారు. గుజరాత్ బౌలర్లలో తనూజ కన్వర్, డాటిన్ చెరో 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం గుజరాత్ 16.3 ఓవర్లలో 4 వికెట్లకు 126 పరుగులు సాధించింది. కెప్టెన్ ఆష్లీ గార్డనర్ (31 బంతుల్లో 58; 6 ఫోర్లు, 3 సిక్సులు) అర్ధ సెంచరీతో కదం తొక్కగా, ఫోబ్ లిచ్ఫీల్డ్ (21 బంతుల్లో 30 నాటౌట్; 3 ఫోర్లు, 1 సిక్స్) కీలక ఇన్నింగ్స్ఆడింది. ఇక రాయల్ ఛాలెంజర్స్ ఇన్నింగ్స్‌లో ఏ స్థాయిలోనూ ధాటి కనిపించలేదు. టాప్-3 బ్యాటర్లలో స్మృతి మంధాన (10), డానీ వ్యాట్ (4) విఫలం కాగా, ఎలైస్ పెరీ (4 బంతుల్లో 0) మహిళ ప్రీమియర్ లీగ్‌లో తొలిసారి డకౌటైంది.ఆ తర్వాత స్వల్ప లక్ష్య ఛేదనలో గుజరాత్ కూడా కాస్త తడబడింది. హేమలత (15 బంతుల్లో 11; 2 ఫోర్లు), బెత్ మూనీ (20 బంతుల్లో 17; 2 ఫోర్లు), హర్లీన్ డియోల్ (10 బంతుల్లో 5) తక్కువ వ్యవధిలో వెనుదిరిగారు. అయితే ఆస్ట్రేలియా క్రికెటర్లయిన గార్డనర్, లిచ్‌ఫీల్డ్ భాగస్వామ్యంలో జట్టు గెలుపు దిశగా సాగింది. వీరిద్దరు నాలుగో వికెట్‌కు 36 బంతుల్లో 51 పరుగులు జత చేశారు. ప్రేమ రావత్ ఓవర్లో గార్డనర్ వరుస బంతుల్లో 4,4,4,6 బాదడం ఇన్నింగ్స్‌లో హైలైట్‌గానిలిచింది. కాగా వడోదర వేదికగా తొలి రెండు మ్యాచ్‌లు ఆడి విజయాలు అందుకున్న రాయల్ చాలెంజర్స్, ఆపై సొంత మైదానానికి వచ్చిన తర్వాత ఒక్క గెలుపూ సాధించకుండానే పరాజయాల పరంపర కొనసాగుతోంది. బెంగుళూరులో జరిగిన తాజా మ్యాచ్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు జట్టు ఖాతాలో వరుసగా మూడో పరాజయం చేరింది. మరోవైపు ఈ పోరుకు ముందు ఆడిన నాలుగు మ్యాచ్‌లలో ఒకటే గెలిచి పట్టికలో చివరి స్థానంలో ఉన్న గుజరాత్ జెయింట్స్ ఖాతాలో రెండో విజయం చేరింది.



# మహిళల గ్రాండ్ ప్రి సిరీస్‌లో రన్నరప్‌గా హంపి

**న్యూఢిల్లీ:** మహిళల గ్రాండ్ ప్రి సిరీస్ మూడో టోర్నమెంట్లో భారత గ్రాండ్మాస్టర్ కోనేరు హంపి రన్నరప్‌గా నిలిచింది. మొనాకాలోని మోంటెకార్లో ముగిసిన ఈ టోర్నీలో నిర్ణీత తొమ్మిది రౌండ్ల తర్వాత హంపి, రష్యాకు చెందిన అలెగ్జాండ్రా గోర్యాక్‌చినా, మంగోలియాకు చెందిన బత్ఖుయాగ్ మున్‌గున్‌తుల్ 5.5 పాయింట్లతో సంయుక్తంగా అగ్రస్థానంలో నిలిచారు. మెరుగైన ట్రైబ్రేక్ స్కోరు ఆధారంగా ర్యాంకింగ్‌ను నిర్ధారించగా, గోర్యాక్‌చినాకు టైటిల్ ఖరారైంది. దీంతో హంపి రన్నరప్‌గా నిలిచింది. మునుగున్‌తుల్‌కు మూడోస్థానం లభించింది. చివరిదైన తొమ్మిదో రౌండ్‌లో హంపి 55 ఎత్తుల్లో కజకిస్తాన్‌కు చెందిన బీబీసారా అసాబయెవాపై గెలిచింది. ఇదే టోర్నీలో ఆడిన హైదరాబాద్ గ్రాండ్మాస్టర్ ద్రోణవల్లి హారిక నాలుగు పాయింట్లతో ఎనిమిదో స్థానానికి పరిమితమైంది.

## వాణిజ్యం
# సెన్సెక్స్, నిఫ్టీలకు బ్లాక్ ఫ్రైడే

**ముంబై, ఫిబ్రవరి 28:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు, బ్యాంకింగ్, ఐటి స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి కారణంగా సూచీలు భారీగా పతనమయ్యాయి. చివరికి సెన్సెక్స్ 1414.33 పాయింట్ల నష్టంతో 73,141.27 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 420 పాయింట్లు నష్టపోయి 22,124.70 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 33 పైసలు కోల్పోయి రూ.87.51 వద్ద ముగిసింది. ఇన్వెస్టర్ల సంపద 10 లక్షల కోట్లు ఆవిరైంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిసాయి. టెక్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్ వంటి షేర్లు భారీగా నష్టపోయాయి. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికైనప్పటి నుంచి స్టాక్ మార్కెట్లో అనిశ్చితి కొనసాగుతోంది. ఎప్పటి కప్పుడు ట్రంప్ చేస్తున్న టారిఫ్ ప్రకటనలు వాణిజ్య యుద్ధ భయాలు రేపుతున్నాయి. మెక్సికో, కెనడాపై విధించిన సుంకాలు మార్చి 4 నుంచి అమల్లోకి వస్తాయని ప్రకటించారు. తాజాగా చైనాపై అదనంగా మరో 10శాతం సుంకం విధిస్తానని ట్రంప్ ప్రకటించడం విశేషం. చైనాపై సుంకాలూ అదేరోజు నుంచి అమలవుతాయని పేర్కొన్నారు. ఈయూపైనా 25 శాతం సుంకాలు వేస్తామని ప్రకటించారు. ఈ ప్రకటనలు ఇన్వెస్టర్లలో ఆందోళనకు కారణమని నిపుణులు విశ్లేషిస్తున్నారు. దేశీయబ్యాంకుల నాలుగో త్రైమాసిక ఫలితాలు బలహీనంగా నమోదు కావొచ్చన్న అంచనాలు కూడా మార్కెట్ పతనానికి మరో కారణమని అనలిస్టులు చెబుతున్నారు. ఇప్పటికే మూడవ త్రైమాసికఫలితాలు నిరాశపరిచిన నేపథ్యంలో నాలుగవ త్రైమాసికంకు సంబంధించిన తాజా అంచనాలు మరింత ఆందోళనల్లోకి నెట్టేశాయి. ఈక్విటీ మార్కెట్‌లో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. ఇన్నాళ్లూ ఎఫ్ఐఐలు అమ్మకాలకు దిగినా, డిఐఐలు మన మార్కెట్లను నిలబెట్టాయి. అయితే ఎఫ్ఐఐల విక్రయాలు కొనసాగుతుండడంతో డిఐఐలు కూడా కొనుగోళ్ల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నారని విశ్లేషకులు చెబుతున్నారు.




# రూ.23.48 లక్షల కోట్ల యుపిఐ లావాదేవీలు

**ముంబై, ఫిబ్రవరి 28:** యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ (యుపిఐ) లావాదేవీలు జనవరి 2025లో రికార్డు స్థాయిలో 16.99 బిలియన్‌లకు చేరు కున్నాయి. వీటి మొత్తం విలువ రూ.23.48 లక్షల కోట్లు దాటింది. దేశ వ్యాప్తంగా జరిగే మొత్తం రిటైల్ చెల్లింపుల్లో యుపిఐ ద్వారా జరిగే లావా దేవీలే 80 శాతానికిపైగా ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. 641 బ్యాంకులు, 80 యుపిఐ యాప్‌లు ఈ వ్యవస్థలో భాగస్వామ్యం అయ్యాయి. నగదు రహిత ఆర్థిక వ్యవస్థ, డిజిటల్ ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ కోసం భారత ప్రభుత్వం యుపిఐను అందుబాటులోకి తీసుకొచ్చింది. సాంకేతికతలో నిరంతర మెరుగుదల, యుపిఐను వివిధ ప్లాట్ ఫామ్‌లతో అనుసంధానించడం వినియోగదారుల లావా దేవీలకు భద్రత కల్పించడంతో దీని వాడకం పెరుగుతోంది. తక్షణ చెల్లింపు సౌలభ్యం, యుపిఐ ఆధారిత యాప్‌లు విస్తృతంగా అందుబాటులో ఉండడంతో ఇటు వినియోగదారులు, అటు వ్యాపారులు దీన్ని అవకాశంగా మలుచుకున్నారు. యుపిఐ లావాదేవీలు పెరగడం భారత ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావాన్ని చూపుతోంది. ఇది అంతరాయం లేని ఆర్థిక లావాదేవీలను సులభతరం చేసింది. నగదుపై ఆధారపడటాన్ని తగ్గించింది. ఆర్థికలావాదేవీల్లో పారదర్శకతను ప్రోత్సహించింది. అదనంగా డిజిటల్ చెల్లింపుల వినియోగం ఆర్థికవ్యవస్థ క్రమబద్ధీకరణకు దోహదంచేసింది. ఇది ఆర్థిక కార్యకలాపాలను ట్రాక్ చేయడానికి, వాటిని నియంత్రించేందుకు మెరుగైన సాధనంగా ఉంది. యుపిఐ అభివృద్ధి చెందుతున్నందున దాని భవిష్యత్తు అవకాశాలు ఆశాజనకంగా కనిపిస్తున్నాయి. దీని పరిధిని విస్తరించడానికి బ్లాక్ చెయిన్, కృత్రిమ మేధ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలతో అనుసంధానించడానికి ప్రయత్నాలు సాగుతున్నాయి. ప్రభుత్వం, ఆర్థిక సంస్థలు, టెక్నాలజీ ప్రొవైడర్ల నిరంతర మద్దతుతో భారత డిజిటల్ చెల్లింపు వ్యవస్థకు యుపిఐ దన్నుగా నిలుస్తోంది.




# సెబి కొత్త ఛైర్మన్ తుహిన్ కాంత్ పాండే

**ముంబై, ఫిబ్రవరి 28:** భారత ఆర్థిక మార్కెట్ రేగులేటరీ వ్యవస్థలో ఒక పెద్ద మార్పులో, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత కేంద్ర ఆర్థిక అండ్ రెవెన్యూ కార్యదర్శి తుహిన్ కాంత్ పాండేను భారత స్టాక్ మార్కెట్ రెగ్యూలేటరీ సంస్థ సెబి కొత్త ఛైర్మన్‌గా నియమించింది. తుహిన్ కాంత్ పాండే రానున్న మూడేళ్ల పాటు ఈ బాధ్యతలు నిర్వహిస్తారు. ఆయన ప్రస్తుత చీఫ్ మాధబీ పూరి బుచ్ స్థానంలో నియమితులయ్యారు. మాధబీ పదవీకాలం ఫిబ్రవరి 28తో ముగుస్తుంది. ఆర్థిక మంత్రిత్వ శాఖలో సీనియర్ అధికారిగా పాండేకు ఎంతో అనుభవం ఉంది. అయితే షేర్ మార్కెట్లో అనేక మార్పులు, సవాళ్లుఉన్న సమయంలో పాండే నియామకం జరిగింది. ఈ మేరకు క్యాబినెట్ నియామక కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. "సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ఛైర్మన్‌గా ఆర్థిక కార్యదర్శి అలాగే రెవెన్యూ శాఖ కార్యదర్శి అయిన తుహిన్ కాంత్ పాండే, ఐఎఎస్ (ఒఆర్:1987) నియామకాన్ని కేబినెట్ నియామకాల కమిటీ ఆమోదించింది, ఆయన ఈ పదవికి బాధ్యతలు స్వీకరించిన తేదీ నుండి మూడు సంవత్సరాల పాటు లేదా వచ్చే ఉత్తర్వులు జారీ చేసే వరకు, ఏది ముందు అయితే అది" అని అది పేర్కొంది. సెబి చీఫ్ పదవి చాలా ముఖ్యమైనది. కారణం అతను స్టాక్ మార్కెట్‌ను పర్యవేక్షిస్తాడు.




# 17th DEATH ANNIVERSARY

"He Whose Mind is Not Shaken By Adversity, Who Does Not Hanker After Pleasures, Who is free from Attachment, fear and Anger, He is The Saga of Steady Wisdom".
Bhagvad Gita



D.O.B: 03-07-1921

D.O.D: 01-03-2008

SHRI RAM SHARANJI SANGHI
Founder Chairman Sanghi Group of Industries

IN LOVING MEMORY

ANJANA ANAND SANGHI
SUDHIR - USHA SANGHI
RAVI - ANITA SANGHI
GIREESH - ALKA SANGHI
SHOBHA - RAMESH JAIN
JAISHREE - SHASHI MITTAL
ALL GRAND CHILDREN & GREAT GRAND CHILDREN AND ENTIRE FAMILY

His Guiding Spirit has been and will always be the Source of Inspiration for all of us.


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps